# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*





Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE

**Address Correction Requested**



**JULY 1994**

# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

***************************

సంపుటి:11 జూలై 1994 సంచిక:7

***************************

## తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. Vaikunta M. Gulivindala
(718) 956-5973

*Special Programs*

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Ms. Lakshmi Rao
(718) 886-4647

*Editor, Telugu Jyothi*
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221



అట్టమీదిబొమ్మ:

రాసవిహారి

చిత్రకారిణి:

టి.వి.యస్. లక్ష్మీమోహన్

Stillwater, OK


## మామాట

జూన్ 18వ తేదీన 1994తెలుగుకథల పోటీలలో గెలుపొందినవారికి ప్రత్యక్షంగా తె.క.స., రాజాలక్ష్మీ ఫౌండేషన్‌లు బహుమతులను పంచి పెట్టారు. వివరాలు 4,5 పేజీలలో.

ప్రతిసారీ మాతృదేశం వెళ్ళినప్పుడల్లా అక్కడ జరుగుతున్న మార్పులు కొట్టొచ్చినట్లు కనపడుతూంటాయి. దేశంలో పెట్టుబడులు, పరిశ్రమాభివృద్ధులు బాగా కనపడుతున్నాయి. డబ్బు ఉన్న కొద్దిమంది చాలా చాలా ఎత్తులకు ఎదుగుతున్నారు. మధ్యతరగతి, 'దిగువ' మధ్యతరగతివాళ్ళు కూడా స్టాక్‌మార్కెట్‌లో డబ్బుపెట్టడంలాంటివి చేస్తున్నారు. వడ్డీలు, డివిడెండ్లు వస్తూనే ఉన్నాయిగానీ, అసలుకు ముప్పొస్తుందేమోనన్న అనుమానం వస్తూంటుంది. రూపాయ-డాలర్ల మార్పిడులలో బ్యాంక్ వాళ్ళు ధారాళంగా ఉంటున్నారు. బ్యాంకునుండి అప్పులు దొరుకుతున్నాయి గానీ కొన్ని యిబ్బందులు అందులోనూ ఉన్నాయి. అయితే 'సాధారణ' వ్యక్తి జీవనవిధానంలో అంత మార్పు జరగడంలేదు. రాజకీయ వాతావరణం కలుషితమైపోతున్నది. పదవిలో ఉన్నంతవరకూ అన్ని చేతులా ఆర్జించాలన్న సూత్రం బాగా పనిచేస్తున్నది. ఆమ్యామ్యా లేకుండా పనులు సాగడంలేదు. తప్పు చేస్తుంటే ఇహలోకంలో కాకపోతే పరలోకంలో చిత్రగుప్త-యమధర్మారాజుల దండన ఉంటుందనే భయం కొంత ఉండేది. స్టార్ టీవీ, సాంటా బార్బారాల పుణ్యమా అని పాపపుచింతన పూర్తిగా నశిస్తోంది. ఏది చేసినా పరవాలేదనుకుంటున్నారు. పురాణాలు, యితిహాసాలు హాస్యాస్పదంగా కనిపిస్తున్నాయి. ఒక్క తిరుపతి వెంకన్నను మాత్రం అందరూ తలచుకుంటున్నారు. భక్తులిచ్చే కానుకలతోనే వ్యవహారాలు జరిపిస్తున్నప్పుడు, తిరుపతి లడ్డూల ధరలెందుకు ఎక్కువ చేయాలో ఎంత బుర్ర చించుకున్నా అర్థం కావడం లేదు. ఇలా ఆలోచిస్తున్న వాళ్ళందరూ అనాగరీకులూను, 'ముందుకు' నడవలేనివాళ్ళూనూ. నేను యిక్కడివాళ్ళతో ఎంతో గర్వంగా చెప్పుకుంటూండే వాణ్ణి — డబ్బుకు మా సంస్కృతిలో ప్రమేయంలేదని — మానవత్వం, సహజీవనం, పరోపకారం ముఖ్యమైన భాగాలని. అయితే రానురానూ వీటి నిర్వచనాలను మార్చుకోవలసివస్తున్నాయనిపిస్తోంది. మరి మీరేమంటారు? వచ్చేనెల మరికొన్ని ఆలోచనలు....

ఇట్లు,.... మీ నేస్తం...కి.ర.

## విషయ సూచిక


1. మామాట .............................. 2
2. From the President .............................. 3
3. ఉత్తరాలు .............................. 3
4. కథలపోటీల ఫలితాలు .............................. 4,5
5. 20 qns. of the month....KVR .............................. 9
6. ఆత్మశాంతి....బహుమతి కథ..కోరుకొండ సత్యానంద్ ..... 10,11
7. డెలవేర్ నాటిక పోటీ ఫలితాలు..పిల్లలమర్రి రామకృష్ణ ....... 13
8. నాదానందము...వ్యాసం...శొంఠి శారదాపూర్ణ ......... 16–19
9. దడిగాడువానసిరా...గేయం...ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ...... 14
10. దొంగబుద్ధి...కథ...శాస్త్రి .............................. 15
11. ఇంటర్వ్యూ...కథ....వేణుగోపాల్ కుమార్ ............ 16,17
12. ఓం శాయిరాం....భజనపాట...లీల .............................. 17
13. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్ .............. 19
14. అనాదిగా స్త్రీ...బ.కథ...ఆకుమళ్ళ పద్మరాజ్యలక్ష్మి ..... 22,23
15. పరోక్ష పరోపకారి...కథ....బి. మాణిక్యరావు .......... 25–27
16. చేదునిజం...గేయం...వకుళాభరణం లలిత .............. 28
17. మనలోమాట....గేయం...ప్రసాద్ తూములూరి ............ 29
18. Tranquility....Sonnet...Prashant Tumuluri .......... 29
19. Application Form .............................. 30
20. మెఱుపులు...వేమూరి వేంకట రామనాధము ............... 31
21. వందేమాతరం....గేయం....దూసి ధర్మారావు ............... 31
22. మసూ్స్నరీ....గేయం....పి. రామనారాయణ్ ............... 32
23. విశాఖ వీచిక...వ్యాసం...దూసి ధర్మారావు ............... 33
24. సీతాకోకచిలుకతో ఇంటర్వ్యూ...వంశీప్రియ ............... 33
25. పాఠం...బహుమతి కథ...ఉపద్రష్ట సాయి ............. 34,35
26. Matrimonials .............................. 36
27. మురళీలోల...గేయం....నాగలక్ష్మి కొంకపాక .............. 36
28. సిపాయి చిన్నారావు...గేయం...కనకప్రసాద్ ............... 37
29. సాధన...గేయం....లక్ష్మీమోహన్ .............................. 37
30. Lord Randal....Anonymous .............................. 37
31. Answers to 20 Questions .............................. 39



Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.



*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*


***********************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.


###############################################

**FROM THE PRESIDENT.... July 1994**

**Dear Members/Guests:**

After a three week trip my wife and I just returned from India. We travelled to several cities and met a number of people. On June 18 we attended the special awards ceremony in Vijayawada organized by the management of Andhra Jyothi and the Raja Lakshmi Foundation to award prizes to the winners of the Telugu Short Story Competition. This is the first time the awards were given to the winners in person. My sincere thanks to Dr. Jyothi Rao, Dr. Kidambi Raghunath, our Youth Activities trustee, Ms.Lakshmi Rao and our Life Member Mr. Somayajula Chalapathi Rao for taking time out of their vacation to attend the function at Vijayawada. I would also like to express my thanks on behalf of the Telugu Fine arts Society to Mr. Ramanaiah Raja garu, his son Krishna Rao of Raja Lakshmi Foundation and Mr. Thotakura Raghu, Editor of Andhra Jyothi Weekly for conducting the competition and organizing the awards function at Vijayawada. Our thanks also to Mr. Banerjee and his family for their hospitality and making our short stay enjoyable.

Preparations are under way for the 10th Anniversary Celebrations. Due to the difficult in finding a suitable hall for the function in the last week of August, we may be postponing the date to the second week of September. When the final plans are completed invitations will be sent to all members and guests. An advisory committee of past trustees is being set up to assure successful program. As I mentioned in a previous issue, we need both monetary as well as volunteer help from all of our members. Letters are being sent to all members and advertisers for generous contributions. These contributions are tax-deductible and you are benefitting a good cause. We are also publishing a special Tenth Anniversary edition of Telugu Jyothi which requires double the normal amount of money for printing and mailing costs. We, therefore, need your generous support and cooperation. The success of this program depends on each and every one fo you.

During our visits to various places in India, we had the opportunity of meeting with many organizations and dignitaries. We are grateful to all of them for their valuable suggestions and comments for the Telugu Fine Arts Society and its magazine, Telugu Jyothi.

Finally, I would like to thank Dr. Srinivas K. Rao, our Secretary for writing this column for the June issue in my absence.

**Satyam Srikonda, President-TEAS**

***Sponsor a Page in Telugu Jyothi***

*$100/year in the honor of a person or to promote a business or profession. the page will have a brief acknowledgement at the bottom of the page. Please consult any one of the trustees for further information.*

## ఉత్తరాలు

డా. రఘునాథ్‌గారూ, తెలుగు కళా సమితి ట్రస్టీలకు

వందనాలు. తెలుగుజ్యోతి మాసపత్రికలో వస్తున్న సంపాదకీయాలు ఎంతో ఆసక్తిగా, సమాచారాన్ని అందించేవిధంగా వున్నాయి. 'మామాట' మకుటంతో వస్తున్న సంపాదకీయాలు అమెరికాలో నెలకొనివున్న చేదు నిజాలను తెలియజేస్తున్నాయి. వాటిద్వారా తెలిసింది లాస్ ఏంజిలీస్‌లో భూకంపంలో నష్టపోయిన మన మిత్రులగురించి. వారికి తెలుగుజ్యోతి ద్వారా మా సానుభూతిని తెలియచేస్తున్నాను.

మే సంచికలో మీరు వ్యక్తపరచిన కులాల గురించిన అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. విషపుకోరల్లో చిక్కుకోబోతున్నామని మీరు ఎంతో చక్కగా చెప్పారు. 'కానీ, అక్కడివారు మన డబ్బుకోసం చూస్తున్నారే తప్ప మన మీద అభిమానంతో కాదు' – ఎంతో గొప్పగా అన్నారు. సంస్కృతీ, సాంప్రదాయం, మానవత్వం వున్న వాళ్ళెవరికైనా మీ 'మామాట' కనువిప్పు. మా సంపాదకీయాలన్నీ పుస్తకరూపంలో ప్రచురించి 'తానా' సభలలో ('కళ్ళు తెరవండి' అనే టైటిల్‌తో) విరివిగా, వీలైతే ఇంగ్లీషులోను కూడ ప్రచురించి పంచుతే యువజనులకు కూడా తెలుస్తుంది.

ప్రస్తుతం జరుగుతున్న విషయాలు, రాబోయే ఉపద్రవాలు మన కంటే 'యూత్' దృష్టికి తీసుకెళ్ళాలి. మనం ఎలాగూ మారం. కనీసం 'యూత్' అన్నా వారి తలిదండ్రులను, సమాజాన్నీ మార్చగలరేమో. ఎప్పటికైనా భారతీయ సంస్కృతికి భాష్యం చెప్పగలశక్తి ' అమెరికన్ ఇండియన్ యూత్' కే వుందన్న అభిప్రాయం నాది. త్వరలో పుస్తకం తెస్తారు కదూ.

— శిరోమణి వంశీ రామరాజు
*Hyderabad, AP*

నమస్కారములు. మీరు చూపిన ప్రోత్సాహాదరణలనాసరాగా తీసుకొని మరో రెండు రచనలను మీ పరిశీలన, ప్రచురణలకోసం పంపుతున్నాను. ... ఇకనుంచి మీకభ్యంతరం తోచని పక్షంలో ప్రతినెలా తెలుగుజ్యోతిలో ప్రచురణార్థం ఒకటి, రెండు రచనలను పంపుతాను..... మీ ఆదరణకు కృతజ్ఞతలను తెలుపుకొంటూ,

మీ మిత్రుడు, శ్రేయోభిలాషి,

ప్రసాద్ తూములూరి
*Columbus, OH*

నేను మీ యావజ్జీవసభ్యులు రాపర్ల తేజస్వి తండ్రిని. మచిలీపట్నం స్వగ్రామం. వృత్తి రిటైర్డ్ ప్రిన్సిపాల్. నేను, మా శ్రీమతి విజిటర్స్‌గా వచ్చాము. నాలుగునెలలుంటాము. మా అబ్బాయి యిచ్చిన తెలుగు జ్యోతిని చదివి చాలా సంతోషించినాను. కొన్ని వ్యాసాలు, రచనలు పంపుతాను.....

— రాపర్ల జనార్ధనరావు
*Woodbridge, VA*

శ్రీ రమణయ్యరాజాగారు మీకు పంపిన నా గేయాలను తెలుగు జ్యోతిలో నెలనెలా ప్రచురిస్తున్నందుకు, మీకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

మీరు శ్రీ సలాది కనకారావుగారి ద్వారా పంపిన ప్రోత్సాహం నాకు మహదానందం కలిగించింది. నా రచనా వ్యాసంగానికి మీ మాట కొత్త ఊపిరులనందిస్తున్నది. కృతజ్ఞుడిని.

— దూసి ధర్మారావు
*Sringavaraputkota, AP*



శనివారం 'ఆంధ్రజ్యోతి' కార్యాలయంలో జరిగిన న్యూజెర్సీ – తెలుగు కళాసమితి, రాజాలక్ష్మీ ఫౌండేషన్ సహకారంతో 'ఆంధ్రజ్యోతి' సచిత్రవారపత్రిక నిర్వహించిన కథల పోటీ బహుమతి ప్రదానోత్సవ సభలో న్యూజెర్సీ – 'తెలుగుజ్యోతి' సంపాదకులు డాక్టర్ కిడాంబి రఘునాథ్ ప్రసంగిస్తున్న దృశ్యం

# అంతర్జాతీయ సాహిత్య వేదికపై తెలుగు కథలు

## న్యూజెర్సీ–రాజాలక్ష్మీ ఫౌండేషన్ బహుమతుల సభలో డాక్టర్ రఘునాథ్

విజయవాడ, జూన్ 19–స్టాఫ్ న్యూస్)– తెలుగు కళా సమితి, న్యూజెర్సీ–రాజాలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్త సహకారంతో 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక నిర్వహించిన కథలూ, కార్టూన్ల పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ శనివారం విజయవాడ 'ఆంధ్రజ్యోతి' కార్యాలయంలో వైభవంగా జరిగింది.

న్యూజెర్సీ – తెలుగు కళాసమితి ప్రచురిస్తున్న 'తెలుగుజ్యోతి' సంపాదకులు డాక్టర్ రఘునాథ్ ప్రసంగిస్తూ, తెలుగులో మంచి కథలను ఎంపికచేసి అంతర్జాతీయ సాహిత్యవేదికకు పరిచయం చేసేందుకు తెలుగు కళాసమితి తరపున కృషి చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ కథల పోటీలకు కూడా వాటిని పంపే దిశగా కృషి చేస్తున్నామన్నారు. 1984లో తమ సంస్థ తెలుగు కళాసమితిని స్థాపించామని చెప్పారు. తాము ప్రారంభించిన 'తెలుగుజ్యోతి' తెలుగు సాహిత్య పత్రిక ద్వారా న్యూజెర్సీలో సాహిత్యాభిలాషను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొన్ని తెలుగు కథలను పరిశీలించినప్పుడు రచయితలు సమాజానికి దూరంగా ఉండి రాస్తున్నారేమోనన్న సంశయం కలుగుతోందన్నారు. 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన న్యూజెర్సీ – తెలుగు కళాసమితి, రాజాలక్ష్మీ ఫౌండేషన్ కథలను గ్రంథస్థం చేసే కృషిని 'ఆంధ్రజ్యోతి' చేపడితే, ఆర్థిక సహాయాన్ని అందించగలమని డాకర్ రఘునాథ్ చెప్పారు. ప్రముఖ జర్నలిస్టు, సాహిత్య విమర్శకులు శ్రీ బి.ఎస్.ఆర్.కృష్ణ ప్రసంగిస్తూ, ఇతర భాషా రచనలతో పోల్చినప్పుడ తెలుగు రచయితలెవరికీ తీసిపోరన్నారు.

అయితే, తెలుగు కథ ఇతర భాషల వారికి అందడం లేదన్నారు. అందుకే ఇతర భాషల్లో కథలకు లభిస్తున్న జాతీయ పురస్కారాలను మనం పొందలేకపోతున్నామని ఆయన అభిప్రాయపడ్డారు. రాజాలక్ష్మీ ఫౌండేషన్, న్యూజెర్సీ – తెలుగు కళాసమితి, 'ఆంధ్రజ్యోతి' సంయుక్త ఆధ్వర్యంలో ఈ కథల పోటీ జరగడం అంతర్జాతీయ సమ్మేళనమని శ్రీ కృష్ణ అభివర్ణించారు. తెలుగు కళాసమితి న్యూజెర్సీలో సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రాజాలక్ష్మీ ఫౌండేషన్ సంస్థ సంగీత, సాహిత్య చిత్రకళా రంగాల్లో ఎందరో ఉద్దండులకు పురస్కారాలను అందజేసిందన్నారు. తెలుగు సాహిత్యానికి 'ఆంధ్రజ్యోతి' కృషి చేస్తుందన్నారు. తెలుగు కథ ఉన్నతికి సముచితమైన కృషి జరగాలని శ్రీ కృష్ణ అన్నారు.

ప్రముఖ రచయిత శ్రీ భమిడిపాటి జగన్నాథరావు ప్రసంగిస్తూ, తెలుగు కథల ప్రచురణలకు మంచి గిరాకీ వున్నదన్నారు. ఎటొచ్చి, కథల పుస్తకాలను అమ్మే ప్రయత్నమే కొరవడిందన్నారు. ఆంగ్లానువాదాల్లో కూడా తెలుగు కథల భాగస్వామ్యం పెరిగిందన్నారు. తెలుగు కథను ఇతర భాషల వారికి అందించేందుకు అనువాదాలు పెరగాలని, సాహితీప్రియులు అందుకు కృషి చేయాలని శ్రీ జగన్నాథరావు కోరారు.

సభకు అధ్యక్షత వహించిన 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు శ్రీ పురాణం రామమోహనరావు ప్రసంగిస్తూ ఉత్తమ సాహిత్యాన్ని వెలువరించే సంప్రదాయం 'ఆంధ్రజ్యోతి'కి వుందన్నారు. గొప్ప కథా రచయితలను మొట్టమొదట పరిచయం చేసిన ఘనత 'ఆంధ్రజ్యోతి'కి దక్కుతుందన్నారు. న్యూజెర్సీ – తెలుగు కళాసమితి, రాజాలక్ష్మీ ఫౌండేషన్‌ల సహకారంతో దశాబ్దకాలంగా కథల, కార్టూన్ల పోటీలను నిర్వహిస్తున్నామని శ్రీ రామమోహనరావు చెప్పారు. ఈ కథల పోటీల్లో ఎంపిక చేసిన కథలు ఉన్నత సాహిత్య విలువలతో వుంటాయని ఆయన అన్నారు. 'ఆంధ్రజ్యోతి' వారపత్రిక సంపాదకులు శ్రీ తోటకూర రఘు ప్రసంగిస్తూ, ఈ కథల, కార్టూన్ల పోటీ ప్రాముఖ్యాన్ని వివరించారు. తెలుగు కథ దిగజారిపోతున్నదన్న వాదన నిజం కాదన్నారు. కథాసాహిత్యం వైవిధ్యంతో ముందుకు సాగిపోతున్నదని ఆయన అన్నారు. అయితే కవితకంటె కథ కాస్త బలహీనంగా వుంటున్నదని శ్రీ రఘు అభిప్రాయపడ్డారు.

రాజాలక్ష్మీ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీ రమణయ్య రాజా ప్రసంగిస్తూ, తమ సంస్థ నిర్వహిస్తున్న పోటీలకు 'ఆంధ్రజ్యోతి' వన్నె తెస్తున్నదని అన్నారు.

అనంతరం కథల పోటీ విజేతలకు డాక్టర్ కిడాంబి రఘునాథ్ బహుమతులందజేయగా, కార్టూన్ల విజేతలకు శ్రీ శ్రీకొండ సత్యం బహుమతులందజేశారు.

పోటీల్లో కథల ఎంపికకు సహకరించిన శ్రీమతి ఇంద్ర విజయ, శ్రీ శనగన నరసింహస్వామి, శ్రీ సాంబశివరావు, శ్రీ సానగోటి కృష్ణారెడ్డిలను డాక్టర్ జ్యోతీరావు సత్కరించారు. అలాగే ప్రత్యేక అతిథులు డాక్టర్ కిడాంబి రఘునాథ్, శ్రీ శ్రీకొండ సత్యం, డాక్టర్ జ్యోతీరావు, శ్రీ బి.ఎస్.ఆర్.కృష్ణ శ్రీ రమణయ్య రాజా, శ్రీ సోమయాజుల చలపతిరావు, డాక్టర్ కె.ఎ.రావు కుమార్తె లక్ష్మీరావు, శ్రీమతి శాంతిలను 'ఆంధ్రజ్యోతి' బిజినెస్ మేనేజర్ శ్రీ నల్లూరు వెంకటేశ్వర్లు సత్కరించారు. శ్రీ భమిడిపాటి జగన్నాథరావును, శ్రీ పురాణం రామమోహనరావులను 'ఆంధ్రజ్యోతి' వర్క్స్ మేనేజర్ శ్రీ జాకబ్ డేనియల్ సత్కరించారు. తొలుత 'వనితాజ్యోతి' ఎడిటర్ శ్రీ బొప్పలగడ్డ సత్యనారాయణ సభకు స్వాగతం పలికారు.

ఆంధ్రజ్యోతి విజయవాడ 20–6–1994 సోమవారం 7వ పేజీ

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

# తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) రాజాలక్ష్మి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో

# చిన్న **కథల** పోటీ ఫలితాలు

'తెలుగు కళాసమితి' (న్యూజెర్సీ), రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో, 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక నిర్వహించిన భావ నామ సంవత్సర (1994) కథల పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులందుకున్న కథలు

ప్రథమ బహుమతి రూ.3,000/-లు అందుకున్న కథ

1. రెక్కలు తెగిన పక్షి -జి.రజని, ఇం.నెం. 1-10-147, అశోక్‌నగర్, నియర్ చిక్కడపల్లి, హైదరాబాద్-500 020.

ద్వితీయ బహుమతి రూ.2,000/-లు అందుకున్న కథ

2. మౌని -కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు, లెక్చరర్, ఆంధ్ర లయోలా కాలేజి, విజయవాడ-6

తృతీయ బహుమతి రూ.1,000/-లు అందుకున్న కథ

3. మా ఆంధ్ర అన్నపూర్ణే -నల్లగట్ల సువర్ణా సాయిరాం, మొదటి లైన్, అంకమ్మనగర్, ఎస్.పి. బంగ్లా వద్ద, గుంటూరు-4.

* * *

కథకు రూ.500/-ల చొప్పున బహుమతి అందుకున్న 15 కథలూ, కథకులూ-

1. మయోపియా -వల్లూరు శివప్రసాద్, డోర్ నెం. 5-60/2-210, 4/1, అశోక్‌నగర్, గుంటూరు-2
2. పాఠం -ఉపద్రష్ట సాయి, సాయి నివాస్, 5, సెంగురాజులు స్ట్రీట్, అరుణాచలం రోడ్, సాలిగ్రామం, మద్రాసు-600 093.
3. ఆత్మశాంతి -కోరుకొండ సత్యానంద్, సెంట్రల్ వేర్‌హౌస్, స్పిన్నింగ్ మిల్స్ పోస్ట్, రాజమండ్రి - 533 106
4. కనీస ధర్మం - మునిపల్లె లక్ష్మీరమణకుమారి, 19/2 ఆర్.టి., ఎల్.ఐ.జి.హెచ్., విజయనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 457
5. నకిలీ - బగాది వెంకట్రావ్, కృష్ణాపురం, ఆమదాలవలస - 532 185, శ్రీకాకుళం జిల్లా
6. బూజు - గరిమెళ్ళ నారాయణ, S/o. గరిమెళ్ళ బుచ్చిబాబు, కో-ఆపరేటివ్ కాలని, చోడవరం - 531 036, విశాఖ జిల్లా
7. మమతలకోవెల - ఆదమ్ బాషా, భారతీయ జీవభీమనిగమ్, శాఖ II, హెచ్.ఆర్.జి. కాంప్లెక్స్, బళ్ళారి - 583 101, కర్ణాటక రాష్ట్రం
8. అనాదిగా స్త్రీ - ఆకుమళ్ళ పద్మరాజ్యలక్ష్మి D/o. ఎ. శివరామశాస్త్రి, 3/1120, వై.ఎం.ఆర్. కాలని, ప్రొద్దుటూరు - 516 361, కడప జిల్లా
9. ఆత్మజ్ఞాని - టి. రాఘవేంద్రరావు, 43/195-, ఎన్.ఆర్.పేట, కర్నూలు-518 001
10. ఆత్మగౌరవం - వి. వెంకటేశ్వర్లు, హెచ్.నెం. 8-81, అంబేద్కర్‌నగర్, చింతల్, హైదరాబాద్-854
11. ఉత్తమ పురుష - పంతుల విజయలక్ష్మి, డోర్‌నెం. 28-90/5; గొల్లవీధి, సాలూరు-532 591, విజయనగరంజిల్లా
12. నెమళ్ళున్నాయి జాగ్రత్త - రాధామనోహరన్, లైబ్రరీ, నాగార్జునాయూనివర్శిటీ, నాగార్జుననగర్, గుంటూరు-522 510
13. ప్రణవీ! ప్రణవీ!! - డాక్టర్ కిన్నెర ప్రసూన, సూర్యహనుమ అపార్ట్‌మెంట్స్, కాకుమానువారివీధి, కొత్తపేట, గుంటూరు-1
14. సాపేక్ష - 'శాంతా సూరవు', 21-2 నేతాజీస్ట్రీట్, నరసన్నపేట-532 421
15. గమనం - కోనేరు రాజబాబు, 48-11-10/1, కరెన్సీనగర్, విజయవాడ-8

## కథల పోటీలో న్యాయనిర్ణేతలు

శ్రీ శనగన నరసింహస్వామి
డాక్టర్ గుమ్మా సాంబశివరావు
లల్లాదేవి
పాపుగోటి కృష్ణారెడ్డి
శ్రీమతి కానూరు శ్రీదేవి
శ్రీమతి ఇంద్ల రామసుబ్బారెడ్డి
శ్రీమతి కానూరు సత్యవతి
శ్రీమతి ఘంటసాల నిర్మల




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue, Edison, NJ 08820 | (908) 396-4860 | (908) 530-9312 | 25 Mechanic Street, Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

## Hindu Temple And Cultural Society Of USA, Inc.
## Sri Venkateswara Temple (Balaji Mandir) & Community Center

(Non-profit tax exempt organization, ID# 22-3003436)
**780 Old Farm Road, Bridgewater, NJ 08807**
**Telephone: (908) 725-4477**

---

*and*

**Telugu Fine Arts Society, Inc**
***jointly present***

*as part of 1994 Summer Festival of Cultural Programs*

# KUCHIPUDI DANCE PERFORMANCE
# By
# Sadhana Paranji & Disciples

**Saturday, August 13, 1994, 6:00 pm**
**at Sri Venkateswara Temple Auditorium**
**Admission Free**

Sadhana has done her Masters in Kuchipudi Dance from Telugu University, Hyderabad. She is a Gold Medalist. She is disciple of Uma Ramarao. She performed widely in India & abroad, and won several honors to her credit.

For more information contact:
Sankara Rao Polepalle - (908) 264-7422 or
Sathyam Srikonda - (201) 427-4047 or
Srinivasa K. Rao - (718) 792-6210


# TRAVELLERS CHOICE

CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU CUSTOMER ASSISTANCE PROGRAM NEW YORK CITY

**1170 Broadway, Suite 1202**
**New York, NY 10001**
**Phone: (212) 532-4006**
**Fax: (212) 532-4120**

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations



# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

K.V.Rao.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provide provides elsewhere in this issue. This month we will discuss the natural disasters like TORNEDOS AND AVALANCHES. Most tornado deaths occur in April and May of every year, the worst being 1974 (366 deaths) and least in 1986 (15 deaths) in USA. Contrary to tornadoes, avalanches are comparatively preventable. Now for the questions :-

1. What is a tornado and how is it formed ?
2. What is the speed of tornado ?
3. What is the power of a tornado and how does it get such tremondrous power ?
4. What is the width and length of a path of tornado ?
5. What is 'tornado alley' ?
6. What is the direction of spinning in a tornado winds ?
7. What do you think of the aftermath of a tornado ?
8. What happens to objects/animals/persons caught in the path of a tornado ?
9. How do you protect yourself, if you are in the path of a tornado ?
10. Which is the worst tornado known so far ?

11. What is an avalanch and how do they form ?
12. How are avalanches triggered ?
13. What is "snowball effect" in relation to avalanch ?
14. What is a 'slab' avalanch ?
15. What is the main cause of power of destruction of an avalanch ?
16. Can you predict an avalanch ?
17. How can you prevent an avalanch ?
18. Can you have an avalanch on a glacier ?
19. Which is the worst among these three : Earthquake, Tornado and Avalanch ?
20. Which is the worst ever recorded avalanch ?

For answers see P.39


# For Financial Planning
## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

955 Lincoln Ave
Glen Rock NJ 07452

తెలుగు కళా సమితి
న్యూజెర్సీ–రాజాలక్ష్మి
ఫౌండేషన్ వారి
కథల పోటీలో
500/– బహుమతి
గెలుచుకున్న కథ



# ఆత్మశాంతి

రామారావు తండ్రి కన్ను మూసాడు.

గుండెల మీద పెంచి తప్పటడుగులు వేస్తుంటే చేయి పట్టుకుని నడిపించి, అల్లరి సహించి, మాటలకు మురిసిపోయి, చదివించి, పెద్దవాణ్ణి, ఇంతవాణ్ణి చేసిన తండ్రి ఇక లేడంటే నమ్మలేకపోయాడు. అందుకే తండ్రి శవాన్ని చూసి తట్టుకోలేకపోయాడు. జీవం కోల్పోయిన తండ్రి మీద పొర్లాడు. పిచ్చివాడిలా ఇల్లంతా దొర్లాడు. జుత్తు పీక్కున్నాడు. తల బాదుకున్నాడు.

తండ్రికి తలకొరివి పెద్తున్నప్పుడు గుండె క్రిందకు జారిపోయినట్లయ్యింది. తర్వాత కూడా రాత్రనక, పగలనక గుండెలవిసి పోయేలా ఏడ్చాడు. భార్య ఓదార్చలేకపోయింది. పిల్లలు బిక్కు బిక్కుమని చూస్తూ ఉండిపోయారు.

తల్లి....బ్రతికున్న శవం లాగే అయిపోయింది. ఆమెను చూస్తుంటే రామారావుకి కడుపు చెరువే అయ్యింది.

అలాంటి గాయానికి మందు కాలమే అయినా అది కూడా చాలా ఎక్కువే పట్టింది రామారావు తేరుకోడానికి.

x x x x

బస్టాపులో నిల్చున్న రామారావు దగ్గరకు అతని తండ్రి వయసే ఉన్న ఓ వ్యక్తి వచ్చాడు. రామారావుని చూసి తటపటాయించాడు.

"నా పేరు.....సుందర్రావు బాబూ....మీ నాన్నతోనే పని చేసేవాడిని. మేమిద్దరం చాలా ఇదిగా ఉండేవాళ్ళం,...."

అతనిని అప్పడప్పుడూ చూపిన గుర్తు ఉంది కానీ సరిగ్గా అతనెవరో తెలియని రామారావు అతని ఆ మాటల్లో తండ్రి ప్రస్తావన వచ్చినందుకు, అతను తండ్రి స్నేహితుడు అయినందుకు తన తండ్రే ఎదురుగా వచ్చి మాట్లాడుతున్నంత ఆనంద పడ్డాడు.

"మీ నాన్న ఎప్పుడూ చాలా చలాకీగా ఉండేవాడు బాబూ. చాలా మంచి మనిషి"

తండ్రి గుర్తొచ్చి గుండె బరువెక్కిపోయింది రామారావుకి.

"బాబూ....చిన్నమాట"

"చెప్పండి...."

"మీ నాన్న నా దగ్గర కొంత అప్పతీసుకున్నాడు"

"ఎంతండి...?"

"ఎంతో కాదులే. అయిదొందలు...."

రామారావు చేయి జేబులోకి వెళ్ళింది. కిరాణా కొట్టు అతనికి జమ చేయాల్సిన మొత్తం వుంది జేబులో. ఆ డబ్బుని బయటకు తీసి అతనికి అయిదొందలు ఇచ్చేసాడు.

"తండ్రి ఋణాన్ని తీర్చే కొడుకు లకి అంతా మంచే జరుగుతుంది బాబూ ఎప్పుడూ...." రామారావు ఇచ్చిన మొత్తాన్ని జేబులో పెట్టుకొని అన్నాడతను.

x x x x

"మీ నాన్న అప్పు తీసుకున్నా అన్న సమయానికి ఇచ్చేసే మంచివాడు నాయనా. తీసుకున్నది రెండు వేలు. అబద్ధం ఎందుకూ, పన్నెండు వందలు తీర్చేసాడు. ఇంకా ఎనిమిది వందలు తీర్చాలి, వడ్డీ కాక...."

రామారావు అతని వైపు చూసాడు.

"మనిషే పోయింతర్వాత వడ్డీదే ముందిలే బాబూ"

రామారావు చేయి ప్యాంటు జేబు లోకి వెళ్ళింది. రామారావు ఇచ్చిన డబ్బుని అందుకున్నాడతను.

"మీ నాన్న పోయినట్టు నాకు ఆ మర్నాడు తెలిసింది నాయనా. వెంటనే వచ్చాను, కానీ దుఃఖ సాగరంలో ఉన్న మీతో మాట్లాడ్డానికి నాకు నోటమాట రాలేదు బాబూ....మరి నే వస్తామా"

x x x x

"యాభై, వందా అయితే అడిగి వుండేవాడిని కాదు. పదకొండు వందలు. అందుకే అడుగుతున్నాను"

రామారావు చేయి జేబులోకి వెళ్ళింది.

"ఇదుంచండి. మిగతాది సగం సగం చొప్పున రెండు నెలల్లో ఇచ్చేస్తాను"

"నీకు ఎలా అవకాశం ఉంటే అలా చేయి బాబూ. మీ నాన్న పెంపకం నాకు తెలుసు కాబట్టి, నీకు తండ్రిని ఋణ విముక్తుణ్ని చేసే మనసుంటుం దని ఊహించాను బాబూ....నా ఊహ అబద్ధం కాలేదు. వస్తాను బాబూ పై నెల్లో"

x x x x

"పోయేటప్పుడు ఏదీ పట్టుకు పోలేం నాయనా. అయినా జీవించి ఉన్నంత వరకూ ఈ లావాదేవీలు తప్పవు మని షికి. అడిగేనని ఏమైనా అనుకుంటు న్నావా?"..

"బాబూ?"

"అబ్బే, అదేం లేదండీ...."

"ఒక్కసారే అంటే నువ్వు మాత్రం ఎలా ఇవ్వగలవు? నీకు వీలున్నప్పుడు వీలైనంత ఇచ్చినా పర్వాలేదు. ఆఖరు నెల వడ్డీ మినహాయింపు చేస్తాన్లే నాయనా...."

"అలాగే నండి. చీటీ ఒకటుంది. అది పై నెల పాడి ఇచ్చేస్తాను"

"మీ నాన్న కూడా నీలాగేనయ్యా. అందరితోనూ మర్యాదగా వుండి అందరి దగ్గర మన్నన పొందేవాడు. నీదీ మీ నాన్న పోలికే. వస్తానయ్యా"

x x x x

"మీ నాన్న తీర్చిన వివరాలు నోటు వెనకాల వున్నాయి. మిగతాది ఇచ్చేస్తే నోటు నీకిచ్చేస్తాను బాబూ...."

"ఇప్పటికే చాలా అప్పులు తీర్చానండి. మీ అప్పు కూడా తీర్చేస్తాను, కాస్త టైమి వ్వండి...."

"దాందేముంది నాయనా. నీక్కావ ల్సినంత టైము తీసుకో. వడ్డీ మాత్రం, జీతాలవాడు ఖచ్చితంగా కట్టేస్తుండు"

"అలాగేనండీ...."

x x x x

"మీ నాన్న మీదున్న నమ్మకంతో నోటు లేకుండా నోటిమాట మీద ఇచ్చాను...."

"మీ బాకీ అణా పైసల్తో తీర్చేస్తా నండి. కానీ నేను కూడా చాలా ఇబ్బందుల్లో వున్నాను. నాకు వీలు చిక్కినప్పుడు నేనే మీ ఇంటికి పట్టు కొచ్చి ఇచ్చేస్తానండి."

"అలాగే బాబూ....నీ దగ్గరున్నప్పుడే ఇయ్యి. మరి నే వస్తానూ?"

"...మంచిదండి"

x x x x

"ఎంతివ్వాలి....?"

"రెండు వేలు బాబూ..."

"ఎప్పుడిచ్చారు...."

"రెండేళ్ళవుతుంది బాబూ...."

"వడ్డీకా?"

"అవును....

నూటికి మూడు రూపాయలు...."

"మా నాన్నగారు మీకు డబ్బు ఇచ్చే య్యలేదా?"

"బ్రతికుంటే ఇచ్చేసేవాడు బాబూ. చాలా మంచి మనిషి. ఎప్పుడు అప్పిచ్చినా అతని దగ్గర నోటు రాయించుకొనే అలవాటు లేదు నాకు...."

రామారావు కుడి చేయి ప్యాంటు కుడి జేబులోకి వెళ్ళింది.

"సుందర్రావు, వెంకట్రావు వాళ్ళు చెప్పారు బాబూ నువ్వు అడగ్గానే ఇచ్చే సావని. నాది కూడా ఇచ్చేస్తే నీ తండ్రి ఆత్మకు శాంతి కలుగుతుంది బాబూ...."

తండ్రి....ఆత్మ......శాంతి.....అప్పులు.. ఆందోళన....కష్టాలు.....

భరించలేని అశాంతి....మోయలేని అప్పుల భారం....మారిపోతున్న ఆర్థిక పరిస్థితి.....చితికి పోతున్న మనసు..... కుమిలిపోతున్న హృదయం....మసక బారిపోతున్న తండ్రి రూపం.....

రామారావు ఎడమ చేయి కూడా ప్యాంటు జేబులోకి వెళ్ళింది.

"మీరు అప్పు ఎవరికిచ్చారు?"

"మీ నాన్నకి..."

"ఇప్పుడు ఎవర్ని అడుగుతు న్నారు....?"

"నిన్ను.....బాబూ...."

"నేనా మీ దగ్గర అప్పు చేసింది?"

"కాః...దు...."

"మరి....నేనా తీర్చవలసింది?"

"నాకే సంబంధమూ లేదు. నేనా అప్పు తీర్చను. అసలు మా నాన్నగారు మీ దగ్గర అప్పు తీసుకున్నారో లేదో నాకేం తెలుసు? తీసుకున్నారనే అను కున్నా నాకు చెప్పి ఇచ్చారా అప్పుడు?"

"...! ......! .....!"

ఏమన్నాడో, ఎలా అన్నాడో....గబ గబా అనేశాడు. ఆ మాటలు బయటకు రావడానికి రామారావు గొంతు చిట్లి పోయింది. నరాలన్నీ తెగిపోయాయి!

తండ్రి ఆత్మ శాంతించిందో లేదో గానీ....రామారావుకి మాత్రం ఆర్థికంగా శాంతి లభించింది!

భావవీచిక 24

## గ్రహణం

సూర్యచంద్రులకు తప్పదు
గ్రహణం
మానవాళికి పట్టిన గ్రహణం
విడిచేదెప్పుడో?....
మనిషికి వ్యసనం గ్రహణం
మనుగడకు మనువు గ్రహణం
ఆడదాని జీవితానికి ఆడదే
గ్రహణం
వైకుంఠపాళిలో పెదపాము
చందం
కారుమబ్బులు తొలిగితే
కటికచీకట్లు మరలితే
గ్రహణపు సంకెలలు తొలిగి
లోకాలకు వెలుగునిస్తారు
సూర్యచంద్రులు
కాలనాగులయి – కామపిశాచాలయి
సాటివారి జీవితచదరంగంలో
పావులు
కడ రక్తపుబిందువులు సహితం
తాగే పిశాచరూపులు
ఎందరో భార్యా పిల్లలు ... మరి
...వీరి గ్రహణం
విడిచేది ఎన్నడో...ఎప్పుడో!!!!

—ధనికొండ వెంకటేశ్వరి

*Hyderabad, AP*

తెలుగు కళాసమితి మ్యాజర్సీ-రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారికి కార్టూన్ల పోటీలో—
బహుమతి పొందిన కార్టూన్



Akkaraju Sarma
315 Northwood Ave., Elkins Park, Pa. 19017-1813. 215-663-8252.

Kotapati Sambasiva Rao
Sambasiva Rao Kotapati
2466 Jodisue Lane, Colmar, Pa. 18915. 215-822-9629.

Y.P.Rao
Y.P.Rao
7326 Chaparral Road, Columbus, OH 43235. 614-798-1421.

Dear Friend,

We are enclosing here a letter with this cover note. The enclosure is to be treated as a *Letter to the Editor*. Such letters have been sent to very many local Telugu Associations, from the list which was available to us. We desire that this enclosed document to be published in your local *Telugu Newspaper* and also request you to mobilize forces to get a strong National Telugu organization to represent all of us.

In US, our adopted home, where many of us are Naturalized U.S.Citizens, the preamble to the U.S. Constitution reads, " *we the people, of the United States, in order to form a more perfect Union, -- - etc.*", ------. Likewise, we desire our Telugu people to respond to these issues of unification at grass root level.

When the Houston meetings of The Telugu Association took place a few years ago, the common theme was **"Ikamatyame Maha Balam"**. That theme is more relevant now than ever before.

Please feel free to call or write to us at your convenience. We all desire an early resolution to the problem.

## ATA & TANA Unification Drive.

Dear Friend,

This letter is being addressed to all the members of our Telugu community in North America and Canada. It comes to you through your regional/local Telugu Association, in form of a letter to the editor. We are making every effort to spread this unification message to as many readers as possible. This letter has been sent to over 55 Telugu Associations/Interest Groups, whose addresses were available to us. If we missed a group here or there, please make a copy of this letter and treat the same as a personal letter, urge them to publish it too. Our purpose is to acquaint as many of you as possible, the effort we all need to make, to bring ATA and TANA together, as well as solicit your support in this task.

This grassroots effort is to bring the unification of ATA and TANA. In the February '94 Tana Patrika some of you may have read, of the efforts in New York to bring the two large Telugu Associations in North America together. And till to date, nothing has been indicated about the direction of unification which seems to have evolved into a live and let - live philosophy. And with no additional unification information forthcoming, it appears that everything is at a standstill.

Please consider the issues involved. The first generation Telugu immigrants are getting fewer and the second generation growing up in the West are losing the facility with our Telugu language and culture very rapidly. It is the responsibility of the first generation to set an example in unity and amity, to pass on our traditional values, our rich heritage along with a fine blend with what the Western culture can offer. It is imperative that we have to be unified as a Telugu organization, for the future of a divided group is not good at all. We can certainly reconcile our differences in a spirit of mutual trust, goodwill and ever lasting friendship. Even in the arena of International politics, even more complex problems are getting resolved these days. Where there is a will for unification of ATA-TANA, there is a way. We need to find a way now.

We, however, see the recent joint sponsoring of cultural events between the large American Telugu organizations as a positive trend, but with unity this can be done with greater force and effectiveness. Some of you may be aware, that, at the recent Young Adult Conference held in Cincinnati on May 29-30, an unification of ATA-TANA resolution ( that read " the following young adults agree that multiple associations are not necessary to represent Telugus in North America. Unlike many of our parents, we do not identify ourselves as members of one organizations over the other ........ in organizing this Conference must lead to future endeavors to bring our Telugu community together") was passed unanimously !. A statement affirming this was signed by a large number of young adults.

We are all cultural groups and not political organizations. We desire that all Telugu Associations to pass an unification resolution and mail it immediately to the Presidents of the two large legitimate Telugu Associations in Continental USA. The relevant addresses are, Dr.M.Narasaraju Mantena, 571 Princeway Court, Manchester, MO 63011 (Tel: 314-227-0229) and Dr.D.Desaiah, 2017 Gateway Drive, Ridgeland, MS 39157 (Tel 601-853-4169). We urge all of you to call and write to your local Telugu Association office bearers. We submit that the unification resolution to contain the following key elements:

*@ The Telugu community in continental USA has regretfully notes that division within its ranks and same is being represented by two organizations, alphabetically, ATA and TANA.*
*@ As we consider the future interests of our Telugu community, it is best served through unity and understanding, and this legacy that we pass on to the next generation is important.*
*@ We urge the leaderships resolve their differences in a spirit of mutual understanding, goodwill and merge into a single strong national organization, preserving equality, justice and fairness to all. And resolve the problems by the end of 1994, so that the 1995 year will usher the strongest Continental USA Telugu Association.*

We need the strong collective voice to be heard by all the members of the executive committee at ATA and TANA. This unification effort will take a lot of time, effort, perseverance and commitment of every single individual like you and we urge you all to call and write to all your office bearers about this. If you will get a few friends together and sign a document of unification and mail copy to us, we will pursue this at a group level as well. Similarly, if you have any suggestions or ideas we will be happy to discuss with you, as long as our primary goal of a single national organization is also yours as well.

Sincerely

Dr. Ratnam Chitturi IL.708-323-1966
Rao Gollapudi. CA. 619-484-0967.
Vaidehi Surya. TX. 210-497-7500.
Krishnakumari Vedala. IN. 812-299-5808.
Mohan Gandhi. LA. 504-885-1319.
Kondala Rao Kothapalli. CA. 310-860-8008.
Kosuri Umabharati. TX. 713-484-6087.
Shobha Tummala. OH. 513-742-0309.
Dr.Sree R. Gorty. OH. 614-431-0893.
Dr.P.S.Verma, Ocala, FL 904-237-2393./F904-368-1620
Dr.Kidambi Raghunath. NJ. 908-463-0876 /F463-1221 .
Y.P.Rao, Columbus ,OH. T/F 614-798-1421.
Kotapati Sambasiva Rao, Colmar, Pa. 215-822-9629.
Dr.KVRao. Flushing, NY, 718-886-4647.
Dr.Pillalamarri Ramakrishna, Maryland. 410-838-3780/F278-3587.
Dr.Srinvas Reddy, Arvabhumi. Wyncote, Pa. 215-576-1392.
Dr.Akkaraju Sarma , Elkins Park, Pa. P & F : 215-663-8252.
Janardhana Rao, Allada. North Wales, Pa. 610-822-0526.
Dr.Bal Reddy Kamireddy, Delaware. 302-234-3132.
N.Raju Dantuluri, Gaithersburg, MD V301-417-8715/F294-9643..
Dr.Vijay Rajkumar Gutta. Northwales. 215-699-7980.
Kamesh R. Sanka, Jamison, Pa. 215-343-5599.
Gedala R. Rao. NJ. 609-782-8274.
Vijaya S. Kosaraju. Reading, Pa. 610-777-6556.
Patri Prasad, Warminster, Pa. 215-672-4365.
Rao Inaganti, Lansdale, Pa. 215-368-8018.
Dr.Prativadi B. Narayan, Rocky Mountain, CO. 303-466-7406.
Dr.Sambasiva Rao, Allada. Flint, MI. 517-631-5610.
Kasi Viswanadham, Pittsburgh. Pa. 412-374-9575.
Dr.Murali Gavini, N.J. 908-464-4159.
Krishna Rao, Lanka. NJ. 201-669-9526,
Dr.Nehru Cherukupalli, NY. 516-938-8727.
Dr.Srinivasa Rao Kalasapudi, New York. 718-361-3599.

## డెలవేరు వాలీ తెలుగు అసోసియేషన్ అద్వితీయ- ద్వితీయ ఉత్తర అమెరికా సాంస్కృతిక ప్రదర్శనల పోటీలు

పిల్లలమఱ్ఱి శివరామకృష్ణ, బెల్ ఏర్, మేరీలాండ్

డెలవేర్ వేలీ తెలుగు సమితి పోయిన ఏడాదినుంచీ, మామూలుగా జరుపుకునే ఉగాది ఫంక్షన్-ను సాంస్కృతిక ప్రదర్శనల పోటీగా మార్చి పొరుగు రాష్ట్రాల నుంచీ, పొరుగు దేశాల నుంచీ (ప్రస్తుతం ఒకకెనడాయే, కానీ, నాఫ్తా పాసయింది కదా, మరి ముందేమి కానున్నదో!) ఔత్సాహిక బృందాలను ఆకర్షిస్తున్నారు. వారి సమితి అంతస్థూ పెరుగుతోంది, మనకి ఆనందదాయకంగానూ ఉంది. ఎప్పటికప్పుడు మన ఊళ్ళోనే నాటకాలు వేసుకోకుండా, ఇంకొక ఊరిలో, కాంపిటీషన్ పోటీ స్థాయిలో ప్రదర్శించే వీలు దొరుకుతోంది.

కళాప్రపూర్ణ అనసూయా దేవి గారి (ఆకాశవాణి, లలిత సంగీతము, జానపదగేయాల ఫేము) చేత దీపం వెలిగించగాన, అయిదు జానపద నృత్యాలూ, ఒక నాటికా, తరవాత ఈ ప్రోగ్రాముకని ఇండియానుంచి వచ్చిన ప్రముఖ కళాకారుడు శ్రీ జి.వి.యన్. రాజు చేత మిమిక్రి ప్రదర్శన, ఇంకో ఐదు జానపదనృత్యాలూ, ఇంకో నాటికా, ఆరింటికి విందు భోజనమూ, తరవాత శ్రీ జి.వి.యన్. రాజు వెంట్రిలాక్విజమ్ ప్రదర్శన, తరవాత నృత్యాలూ, నాటికా (అయ్యా, ఈ గామఫోను ప్లేటు విరగలేదు!) శ్రీ జి.వి.యన్. రాజు మిమిక్రి ఇదీ వరస. నాటకాలూ, జానపద నృత్యాలూ, కాసిని కూచిపూడి నృత్యాలూ (ఒలింపిక్స్‌లో లాగా, ఈ యేడు ఇది exhibition item మాత్రమే, వచ్చేయేడు మరి పోటీ item అవుతుందేమో!) వీటన్నిటి మధ్యలో సందు చూసుకుని పాటలు, గేయాలు, ఇవన్నీ గుక్క తిప్పుకోటానిక్కూడా వీల్లేకుండా నిర్వహించిన ఈ సమితి కార్యవర్గ సభ్యులు ఎంతైనా అభినందనీయులు. ఈ ప్రాంతమేమిటి, యావదమెరికా (నేనోసారి కిడాంబి గారేదో అంటే, అది దుష్టసమాసమని పొగరుగా అన్నాను, మరి ఇదేమవుతుంది?) లోని ఆంధ్ర సంఘాలు వీరి దగ్గర నేర్చుకోవాల్సింది చాలా ఉంది.

మన (ఇచ్చట ఎవరికి సంబంధించిన జాతీయ సంఘాన్ని వారు పేర్కొనగలరు) ద్వైవార్షిక సభల్లోనూ నాటకాలూ, నృత్యాలూ జరుగు తాయి, కాని ఒక మాట వినపడి చావదు, గందర గోళంగా ఉంటుంది. అనుకున్న టైముకు ఏదీ జరగదు, ఆఫీసు బేరర్సు వచ్చి, తమ బరువు బాధ్యతలన్నీ అక్కడ బేర్ చేసుకుంటారు. చప్పట్లు కొడుతుంటే, ఇంకా ఉత్సాహం పుంజుకుంటారే కానీ, తమ నిష్క్రమణార్థమన్న దురభిప్రాయం కలిగించుకోరు. కాని ఈ ఫంక్షనులో ఓవర్ హెడ్ చాలా పరిమితం చేశారు. కొత్తగా ఎన్నికయిన సభ్య వర్గాన్ని పరిచయం చెయ్యడమనేది కూడా చాలా క్లు(ఇక్కడ కాకపోతే ఇంకెక్కడ దీన్ని వాడుకోను?)ప్తంగా ముగించారు. ఎవరి స్పీచి కూడా పొడుగా లేదు, కోటపాటి సాంబశివరావుగారి పద్యాంత-రాగం తప్ప.

అంశానికీ, అంశానికీ మధ్య ప్రబంధనాయిక నడుములా, పెద్దదెబ్బ తిన్నపుడు మాత్రమే నాస్తికులకు లీలగా గోచరించే దేవుడిలా, కనిపించీ కనిపించనంత మాత్రమే ఖాళీ. మీరు కాస్త బయటకు వెళ్ళి కాళ్ళు సాగదీసుకుందా మనుకున్నా, స్నేహితుల్ని పరామర్శించి వద్దామనుకున్నా కుదరదు. కాళ్ళు ఇంట్లోనే సాగదీసుకోటం మంచిది. ఆ స్నేహితులన్నవాళ్ళంతా హాల్లోనే ఉన్నారు, మరీ అడపా దడపా దమ్ము కొట్టకపోతే ఉండలేనివారు తప్ప. నాటకానికని స్టేజి తయారు చేస్తున్నా రనుకోండి. తెర ముందున నుంచోబెట్టి పాటలు, పద్యాలు. ఇంత పకడ్బందీగా చెయ్యడం ఎలా సాధ్యం, అంటున్నారు, ఇటువంటి విషయాల్లో అనుభవం ఉన్న మీలో కొందరు. వీరి ఫంక్షన్లలో స్టేజి, మైకు కంట్రోల్ చేసేవాళ్ళు చండ శాసనులు! లాటిన్ అమెరికాలో నిరంకుశ ప్రభుత్వాలు వీళ్ళ దగ్గర పాఠాలు నేర్చుకుంటారని పుకారు.

ఇదొక మినీ తానా ఫంక్షనైపోతోందంటే నమ్మండి. అయిదారు commercial stalls, రిజిస్ట్రేషను డెస్కు. ఆ చుట్టూ న్యూయార్కు వాస్తవ్యులు శ్రీ చిట్టి మూర్తి గారి ఆంధ్ర సంస్కృతి, లలితకళలు, నృత్యాలపై చిత్ర ప్రదర్శన, ఉండవలసిన అట్టహాసమంతా ఉంది.

నాటకాల, నృత్యాల స్థాయి మామూలుగా మన తెలుగు ఫంక్షన్లలో చూసేవాటికంటే చాలా మెరుగు. క్షణక్షణానికీ నవ్వించే అహ, నా పెళ్ళంట, కొద్దిగా థింకించే మనస్తత్త్వాలు, ప్రస్తుత సమస్యలను సంస్పర్శించే యువతరం, light comedy పుటుక్కు జరజర, అ-నాటకం *Ladies Special* (చిట్టెన్ రాజు రాసిన ఈ నాటకమంతా, ఒక నాటకం ఎట్లా వేద్దామన్న వాదాలతో నిండి ఉంటుంది) అన్నీ చూట్టానికి బాగున్నాయి. అహ, నా పెళ్ళంట-లో కొండపర్తి దిలీప్-కు Best Actor-Actress -Supporting Actor-Actress-Comedian అన్నింటికీ ఓట్లు వేయచ్చు. చూస్తూ ఉండండి, ఈ 50-50 ఇంకో 3-2 ఏళ్ళలో, #1 స్టేజికెళ్ళిపోతాడు.

కొన్నేళ్ళ క్రితం మా అమ్మాయి స్కూల్లో క్రిస్మసు ఫంక్షనప్పుడు జరిగిన ప్రోగ్రాములో పిల్లలచేత కోలాటం ప్రదర్శించిన సందర్భంలో, తగిన పాటకోసమని ఎంతగానో వెతుక్కోవలసి వచ్చింది. మామూలుగా చేసే జానపద నృత్యాలలో మనకు ఏ రెండో మూడో పాటలు మళ్ళీ మళ్ళీ కనపడుతూ ఉంటాయి. ఈ చిక్కులన్నీ ఇప్పుడు చాలామటుకు తప్పిపోయాయి. ఈ పోటీలలో ఇదివరకు వినని, చూడని జానపద గీతాలు, నృత్యాలు బోలెడు. ఓల్డెన్ గోల్డీస్ లేవని కాదు, కొత్తవి చాలా వినిపించాయని మనవి చేసుకుంటున్నాను. వచ్చిందీ వాసంతం అన్న పాట విని చూడండి, ట్యూను భలే catchyగా ఉంది. నవ్‌రంగ్ సినిమాలోదనుకుంటాను, ఏదో పాట జ్ఞాపకం వచ్చింది.

మొత్తం ఎనభై పైగా కళాకారులతో దూరాభారాలు లెక్క చేయక వచ్చిన అనేక బృందాలు, దాదాపు వేయి మంది ప్రేక్షకులు, ఈ పోటీని విజయవంతం చేశాయి. ఈ సమితి అధ్యక్షులు శ్రీ కోటపాటి సాంబశివరావు గారు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ కూచిభొట్ల ఆనంద్‌గారు. మళ్ళీ అంటాను, ఈ సమితి కార్యవర్గం వారందరూ అభినందనీయులు.

### నాటక పోటీలో విజేతలు:

| | |
|---|---|
| నాటిక: | అహ, నా పెళ్ళంట! - న్యూయార్కు |
| | యువతరం, నీ దారెటు? - మారిస్ టౌన్, NJ |
| | పుటుక్కు జరజర డుబుక్కుమే - డెలవేర్ వేలీ |
| దర్శకత్వం: | యడవల్లి నాగేష్ (అహ, నా పెళ్ళంట!) |
| | పరానంది సూర్యనారాయణ మూర్తి (మనస్తత్త్వాలు) |
| | కూచిభొట్ల ఆనంద్ (పుటుక్కు జరజర డుబుక్కుమే) |
| నటుడు: | యడవల్లి నాగేష్ (అహ, నా పెళ్ళంట!) |
| | కూచిభొట్ల ఆనంద్ (పుటుక్కు జరజర డుబుక్కుమే) |
| | పరానంది సూర్యనారాయణ మూర్తి (మనస్తత్త్వాలు) |
| నటి: | దోనేపూడి గిరిజ (మనస్తత్త్వాలు) |
| | ధూళిపాళ రోహిణి (పుటుక్కు జరజర డుబుక్కుమే) |
| | కొచ్చెర్లకోట జనని (లేడీస్ స్పెషల్) |
| సహనటుడు: | మానికొండ వెంకటాచలపతి (అహ, నా పెళ్ళంట!) |
| | గంధం శేషనాయుడు (పుటుక్కు జరజర డుబుక్కుమే) |
| సహనటి: | కొచ్చెర్లకోట నిర్మల (లేడీస్ స్పెషల్) |
| | చాగర్లమూడి విజయ (మనస్తత్త్వాలు) and |
| | బొమ్మారెడ్డి పద్మజ (యువతరం, నీ దారెటు?) |
| | పరుచూరి యశోధర (అహ, నా పెళ్ళంట!) |
| హాస్యనటన: | కొండపర్తి దిలీప్ (అహ, నా పెళ్ళంట!) |
| | దోనేపూడి సుబ్రహ్మణ్యం (మనస్తత్త్వాలు) |

### జానపద నృత్యాలు: సోలో

| | |
|---|---|
| చిన్న: | మధురా నగరిలో - పాలెపు హిత |
| | మామా, నాగులూ - సాగరం దీపిక |
| పెద్ద: | లంబాడీ - చిమ్మిరి భారతీ ప్రియదర్శిని |
| | చీరెలు తెమ్మన్న గాని - ఇయ్యుణ్ణి స్వాతి |

### జానపద నృత్యాలు: గ్రూపు

| | |
|---|---|
| చిన్న: | ఏమే పిల్లా - అక్కరాజు శిరీష, చెట్లపల్లి హారిక |
| | లాలాగూడి లంబాడీ - గొల్ల పల్లవి, మండగ పల్లవి |
| | ఎన్నియల్లో, ఎన్నియల్లో - బిలవాడి గీత & దివ్య, దొడ్డపనేని వరుణ, అనిష & సిమ్రాన్ గ్రోవర్, కరి స్వాతి, సాగరం అపర్ణ & దీపిక, పాలెపు హిత |
| పెద్ద: | టౌను పక్కకెళ్ళద్దురో - సోమయాజుల శ్రీనివాస్, సువర్చల |
| | వచ్చింది వాసంతం - ఇయ్యుణ్ణి స్వాతి, శివగామి & & ఉత్తర అరోరా, అనుపమ చక్రవర్తి |

Best Young Artist: కరి స్వాతి

# నాదానందము

– శ్రీమతి శొంఠి శారదాపూర్ణ

``సంగీత ధర్మంబు సాహిత్య ధర్మంబు
తెలియనేర్చుట ప్రజ్ఞ గల ఫలంబు
వితరణ పౌఢియు వినయ సంరూఢియుఁ
గైకొంటి సంపదగల ఫలంబు''

(1480 కాలమునాటి పిన వీరభద్రుని నవరత్న సీస పద్యములలో ఒక భాగము)

ఈ ప్రజ్ఞకు సాకార రూపము నాదయోగి త్యాగరాజు. పరిణిత ప్రజ్ఞుడు రాజాజీ – ``ఒక జాతి యొక్క గానీ వ్యక్తియొక్క గానీ ప్రతిభా, వైజ్ఞానిక, నైతిక, సామాజిక, కళానియతిని ప్రగతినీ నిరూపించు భిన్న సమయాలలో ఏర్పడ్డ సంప్రదాయ సమాహార స్వరూపం అనుస్యూతంగా ప్రాజ్ఞులచే ఆమోదింపబడి, ఆచరింపబడి, అనుసరించబడిన ఒక విశిష్ట ప్రమాణమే సంప్రదాయం, సంస్కృతి''– అని నిర్వచించారు. అటువంటి విలక్షణ సమగ్ర సంపూర్ణ సంగీత సంప్రదాయాన్ని సంస్కృతిగా యుగయుగాల గానకళా సేవకుల కందించిన వాగ్గేయకారుడు త్యాగరాజు.

``భారతదేశ సంస్కృతి''కి కొలమానం మూలకందములు – వేదవాఙ్మయం, ఉపనిషత్తులు; సర్వోపనిషత్సార భూత భగవద్గీత; సత్య ధర్మ జ్ఞాన ఘంటాపదములైన రామాయణాది మహాకావ్యేతిహాస పురాణములు; తత్త్వాన్వేషణ పరాయణములైన దర్శనములాదిగా గల సార్వకాలిక సంభావనా పరిణతములు సర్వమానవ సమాజైక తానములనదగు సాహిత్యసంపద. ఈనిధిని తన చేతబట్టి కలముతో అక్షరబద్ధము చేసి ``చక్కని రాజమార్గము'' వేసిన మహాపురుషుడు.

విదేశీయ పండితుడు, **Max Muller** తన **Heritage of India** అన్న గ్రంధములో – That literature opens to us a chapter in what has been called the education of the Human race, to which we can find no parallel anywhere else – అని, సుప్రసిద్ధ జర్మను తత్త్వవేత్త **Schopenhaver** - In the whole world there is no study so beneficial and so elevating as that of Upnishads. It has been the solace of my life and will be solace of my death – అని పేర్కొన్నారు.

``యతోవా ఇమాని భూతాని జాయంతే
యేన జాతాని జీవంతి
యత్ప్రయంత్యభిశం విశంతి
తద్విజిజ్ఞాసస్వతద్బ్రహ్మేతి'' తైత్తిరియోపనిషత్తు

(ఎవరినుండి సర్వభూతములు సంభవించి జీవించి ఉందు మన్నవో వానిని బ్రహ్మముగా నెరుగుము)

``జయంతశ్రీ''లో ``అన్ని నీవనుచు అంతరంగమున తిన్నగా వెదికి తెలుసుకుంటినయ్య'' అనిపల్కిన త్యాగరాజు పైన పేర్కొన్న ఉపనిషద్వాణిని దర్శించిన ఋషి.

15వ శతాబ్ది ప్రధమభాగంవరకు జీవించి `పద కవిత పితామహుని'గ లబ్ధ ప్రతిష్ఠుడైన తాళ్ళపాక అన్నమాచార్య వేసిన పద వచన కవితామార్గంలో; అనంతరకాలం భద్రాచల రామదాసు ఆధ్యాత్మిక కీర్తనలు, నారాయణ తీర్థుడు సుబ్రహ్మణ్యకవులు ప్రసాదించిన భజనకీర్తనలు, మేరట్టూరు వీరభద్రయ్యగారి రామాయణ కీర్తనల ఒరవడిలో రచనావ్యాసంగం సల్పిన కామధేనువు త్యాగరాజు. సంగీత సాహిత్య పిపాసువులందరికీ ఆద్యుడు, ఆరాధ్యుడు అయిన యీ వాగ్గేయకారుడు 1767 మేనెల నాల్గవతేదీ తంజావూరు జిల్లా `తిరువారూరు' (పంచనదక్షేత్రము – కావేరి, కుడమురుట్టి,

**(Type set by Dr. Srirama Krishna Dronamraju using Dr. Krishna Desikachary's PS Pothana Fonts)**

# దడిగాడు వానసిరా

ఇంద్రగంటి శ్రీకాంత శర్మ

నీకెంత లోకువ నేనంటే...
రోడ్డు మీద నడుచుకుంటూ
సిటీ బస్సుల్లో చెమటలు కక్కుకుంటూ
పచారీ కొట్టుల్లో, పాల కేంద్రాల్లో
వరసల్లో నిలబడి పాతమైపోతూ
అన్నం తిని ఆనందించడానికి
అన్ని దిక్కుమాలిన పనులూ
సిగ్గు మాలి చేసుకుపోతున్నాననేగా!

సంస్కృత భాషనీ, సంస్కృతీ సభ్యతల్నీ
పురాణేతిహాసాల్నీ, రసవత్కావ్యాల్నీ
అరటి పండులా వొలిచి చేతిలో పెట్టే వక్తల్నీ
ప్రవచనకర్తల్నీ – చూసి
పరవశించి పోతున్నా ననేగా!

నా అజ్ఞానం నాకే ఆనందంగా వుంది
నువ్వు కనిపెట్టేసి
నా మెదడును రుద్దేసే ధైర్యం
నేను నీకిచ్చిందేగా

నీ ఉపన్యాస విన్యాసంతో
నన్ను చిత్తు చేసేసి
చప్పట్లు కొట్టించేయగలనని నీ ధైర్యం
నిన్న నువ్వు ఇచ్చిన హామీలు
ఇవ్వాళ నేను ఖచ్చితంగా మరచిపోతానని నీ ధైర్యం
నువ్వు జెండా కర్ర అందించి
చెవిలో నినాదం ఊదితే చాలు
పూనకం వచ్చి రక్తం ధారపోస్తానని నీ ధైర్యం
క్షణానికో మాట మీద
రంగుల పంచదార పూత
ఎవడూ పోల్చుకోలేడని నీ ధైర్యం

నీ గాన మాధుర్యం మీద
నీ జోలపాట మీద
నీకు తిరుగులేని ధైర్యం
జన గాఢ నిద్ర పెట్టుబడి గదా అని నీ ధైర్యం
నీతి, నియమం, త్యాగం, జన సౌజన్యం వంటి మాటల్ని
పదే పదే అరగదీసి ఇప్పటికే పరువు తీశావు

ఒక్కడివీ గదిలో కూర్చొని
నీ చర్మం వొలిచి చూసుకో
అప్పుడైనా నోరు మూసుకుంటావని మా ఆశ!

వెట్టారు, వెణ్ణారు, వడవారు- అనబడే అయిదునదులు పారే ప్రదేశం) లో రామబ్రహ్మం, సీతమ్మలకి జన్మించినవాడు. ఆవూరి దైవతము త్యాగరాజేశ్వరస్వామి. ఆస్వామి పేరింటివాడే త్యాగరాజు.

త్యాగరాజు ముత్తాత పంచనదబ్రహ్మము, పైతరములవారంతా 16వ శతాబ్ది వరకు 'కర్నూలు' మండలం 'కంభం' తాలూకా వాసులై ఆతర్వాత తిరువానూరు వలసవచ్చి నివాస మేర్పరచుకున్నారు. తాతమనుమలు గిరిరాజబ్రహ్మము త్యాగరాజు వాగ్గేయకారులైనారు. ఈసంగీత వ్యవసాయంలో కృషీవలులు తాతగిరిరాజు, తండ్రి రామబ్రహ్మం, తల్లి సీతాదేవి, మేనమామ శ్రీమాన్ వీణ కాళహస్తియ్య, గురువు ఆచార్యుడు శ్రీశొంఠి వేంకట రమణయ్య। ప్రసిద్ధగాయకునిగా, వైణికునిగా, వాగ్గేయకారునిగా, సాహిత్యకారునిగా, భక్తునిగా సంగీతస్రష్టగా, రాజాదరణ పాత్రునిగా తీర్చిదిద్ది అర్వాచీన తరములకు ప్రసాదించిన వారు వీరు।

1750 నుండి 1850 వరకుగల కాలం చరిత్రలో విశిష్టమైన కాలం। 'స్వతంత్ర ధాతు కల్పనా యుగం'గా ప్రసిద్ధిచెందిన కాలం। సంగీత సాహిత్య పరిశ్రమ సమానపాళ్ళలోసాగించి, 'వాగ్గేయ కారత్రయం', 'సంగీత రత్నత్రయమ'నీ పేరొందిన శ్యామశాస్త్రి (1762–1827), ముత్తుస్వామి దీక్షితులు (1776–1835) త్యాగరాజు ఏలినకాలం। వీరి ముప్పురికీ జన్మస్థానం తిరువారురు।

ఈనాడు 'శాస్త్రీయసంగీతం' 'కర్ణాటక సంగీతం'గా దక్షిణభారతదేశవాసులకిసంగీత తృష్ణ తీర్చుచున్న సంప్రదాయానికి బ్రహ్మ త్యాగరాజు. 1672 ప్రాంతంలో తంజావూరు నేలిన విజయరాఘవ నాయకుని ఆస్థానవాసి 'వేంకటమఖి' సంగీతశాస్త్రంలో గల 72 మేళకర్త రాగాలను తీర్చిదిద్ది రాగబీజాలైన స్వరస్థానాలను అక్షరక్రమాన్ని ఏర్పరచగా, ఈ డెబ్బదిరెండు సంపూర్ణ మేళకర్తరాగాల్లో 52 రాగాలను ప్రత్యేకంగా విస్తరించి 203 రాగాలను ప్రయోగించి తనకున్న నాదజ్ఞాన సంగీతసాహిత్య ప్రజ్ఞాపాటవాలను ప్రకటించిన నాదయోగి త్యాగరాజు.

ఈకవి ప్రయోగించిన భాష తెనుగు। నుడికారం జాతీయత తెనుగు। చాలవరకు జీవించినది తమిళులదేశం. ఈత్యాగరాజు కృతులన్నిటికీ ఒక విశిష్ట రాగతాళ ఆలాపనాది ఫణితి నేర్పరచి గానంచేసి ఈకర్ణాటక బాణీ తమస్వతం, సంగీతం తమ స్వతం, త్యాగరాజు తమిళుడన్న ఒక అభిప్రాయం కూడా ప్రజలలో కల్గించారు తమిళులు। సంగీతం పట్ల వారికున్న ఆరాధన అట్టిది।

ఇక త్యాగరాజస్వామి రచనావైశిష్ట్యం గూర్చి, సంగీతశాస్త్ర సంబంధ విషయం గురించి తెలుసుకొనవలసి ఉంది.

వీరు తమ గానకళాప్రపత్తిని 'శంకరాభరణమున' రచించిన – 'స్వరరాగసుధారసయుత భక్తి స్వర్గాపవర్గమురా' – అన్న కృతిలో తెల్పుచు 'స్వరార్ణవము' తనకు భగవత్ప్రసాదమని విశదీకరించారు.

'నిధి చాల సుఖమా – రాముని సన్నిధి సేవసుఖమా' కల్యాణి రాగమున రచింపబడ్డ కృతి ఈకవి మనోభావతారతమ్యమును, హృదయావేదన భావప్రకటనను, తత్త్వ చింతనను, తద్భావానుగుణరాగములో ఎట్లిమిడ్చి రచించనో తెల్పునట్టిది। అంతర్ముఖత్వమైన భావములకు గల్గు బ్రహ్మానందమునకు ఆలంబన నాదోపాసనేనని స్థిరపరచు నట్టికీర్తన।

త్యాగరాజస్వామి రచనాపద్ధతిలో ముఖ్యాంశం 'కృతి' అన్నది. ఈయన తన రచనలను 'కృతు'లనెను. వేదఛందములు 26. వానిలో కృతి ఇరువదియవ ఛందము. పల్లవి, అనుపల్లవి, చరణము, చరణానుపల్లవి – క్రమములో, విభాగనిర్మాణముతో సాగిన ప్రక్రియ. 'కృతి' – రాగభావ విస్తృతిని, రమ్యతనికూర్చునట్టి లక్షణ నిర్మాణ క్రమము గలది. త్యాగరాజు తనపూర్వులేర్పరచిన 'సంకీర్తనలు' 'కీర్తనల' రచన సాగించి 'కృతి'ని తనసాహిత్య ప్రజ్ఞకద్దము పట్టు ప్రత్యేక లక్షణముగ సాహితీ వ్యాసంగము నెరపెను.

ఈకవి రామభక్తుడు. వాల్మీకమునేకాక ఆధ్యాత్మిక, ఆనంద, అద్భుత, భాస రామాయణములలో అపారమైన పరిజ్ఞానము సాధించి తనదైన రచనావిధానము నేర్పరచుకొని

## దొంగబుద్ధి

ఈసురోమని ఆఫీసు నుండి ఇంటికి చేరిన నారాయణమూర్తికి విసవిసా ఎదురొచ్చింది భూదేవమ్మ.

"మీ సుపుత్రుడు ఎంత ఘనకార్యం చేసాడో తెల్సా?"

"ఏం చేసాడే?" కంగారుగా ప్రశ్నించాడు.

"ఆ వెధవనే అడగండి–ఏం చేసాడో" అంటూ వచ్చినంత విసురుగా లోనికి వెళ్లింది.

దటీజ్ భూదేవమ్మ!!

బిక్కమొహం వేసుకుని కన్నీళ్ళపర్యంతమైన కొడుకుని లాలనగా దగ్గరకు తీసుకున్నాడు. బుజ్జగిస్తూ అడిగాడు "ఏం జరిగిందిరా బాబూ! మీ అమ్మకు ఎందుకు కోపం వచ్చింది–ఏం చేశావు?"

తండ్రి బుజ్జగింపుతో ఏడవాలని జ్ఞాపకం వచ్చింది కాబోలు, ఆరున్నొక్కరాగం ఎత్తుకున్నాడు వాడు.

"ఏమిటిది? వీడినేం చేశావు? ఎందుకిలా రంకెలు పెడ్తున్నాడు?" వంటింట్లోకి వినిపించేలా బిగ్గరగా కేకవేసాడు.

"ఏం జరిగిందని అడుగుతున్నారేమిటి? రేపొద్దున వీడిలానే చేస్తూ పోతుంటే పదిమందిముందు సిగ్గుతో మనం తలదించుకు చావాలి" అంది ఏమాత్రమూ క్లూ ఈయకుండా.

బుజ్జిగాడి స్కూల్ బేగ్ నుండి డైరీ తీసి, అందులో ఒక పేజీ అతని ముందుంచింది. అది డైరీలో రాసిన క్లాసు టీచర్ రిపోర్ట్.

"మీ అబ్బాయి క్లాసులో చేతివాటం చూపిస్తున్నాడు. మొన్న ఒకబ్బాయి రబ్బరు కొట్టేసాడు. నిన్న ఒకమ్మాయి టిఫిన్ బాక్సులోంచి టిఫిన్ తస్కరించాడు. ఇవ్వాళ మరో అబ్బాయి పెన్సిల్ కొట్టేస్తూ రెడ్‌హాండెడ్‌గా దొరికిపోయాడు. పిల్లాడ్ని సరైన క్రమశిక్షణలో పెంచకపోతే ముందు ముందు విచారిస్తారు."

మూర్తిలో కోపం తారాస్థాయికి చేరుకుంది.

"ఏమిట్రా, ఏమిటీ దొంగబుద్ధి? ఎక్కడ్నుండి అబ్బిందిరా ఈ వెధవ గుణం?" దబాయించాడు కొడుకుని.

"నా పెన్సిలు అరిగిపోయి చిన్నదైపోయిందిడాడీ. వాడి దగ్గర రెండు పెన్సిల్సున్నాయి – ఒకటి తీసుకుంటే తప్పా?"

చివాలున కొడుకుని దగ్గరకు తీస్కుకుని, ఒళ్ళో కూచోబెట్టుకుని లాలిస్తున్నట్టు చెప్పాడు మూర్తి.

"పెన్సిలరిగిపోతే ఆ సంగతి నాకుచెప్పాలా బుజ్జీ. వీడి బ్యాగులోంచి వాడి బ్యాగులోంచి పెన్సిళ్ళు తీసుకునే ఖర్మనీకెందుకు? పోనీలే, రేపు ఆఫీసు నుండి డజను పెన్సిళ్ళు పట్టుకొస్తాగానీ ఇంకెప్పుడూ ఇలాటి వెధవపనులు చేయకు".

బుజ్జిగాడు సరేనన్నట్టు తలూపాడు.

– శాస్త్రి

మౌలికమైన, మనోధర్మ ప్రపూరిత పాటవము ప్రకటించినాడు. ఇకవీరి కృతులలో 'సంగతి' అన్నది ప్రధానాంశము. ఆయువుపట్టు. రాగభావమున కైనా, సాహిత్య భావమున కైనా, నాదభావమున కైనా అనుభవగత మొనర్చుకొనడానికి తోడ్పడేవి 'సంగతులు'!

'కృతి' రచనలో పల్లవి 'సూత్రం'గా; అనుపల్లవి 'వివరణ'గా; చరణము 'భాష్యం'గా; సంగతి 'అంతరార్థవేదాంతప్రతిపాదకము'గా కన్పట్టుతాయి.

వైయక్తిక సామూహిక సాంఘిక ఆంతరంగిక సమస్యలకు పరిష్కారములు త్యాగరాజ కృతులలో లభ్యమన అతిశయోక్తి కాదు! త్యాగరాజకృతినిధి 'త్యాగబ్రహ్మోపనిషత్తు' అయినదిందువల్లనే! వీరి రచనలన్నీ శ్రీరామచంద్రునకంకితమైనవి. 'త్యాగరాజనుత' ఆదిగాగల నలభై ముద్రలతో రచింపబడ్డవి.

చాలాకృతులు సంక్షేప రామాయణములుగా సాగినవి,

రాగం: సౌరాష్ట్రి - 'వినయమునను కౌశికుని'

యదుకులకాంభోజి- 'శ్రీరామ జయరామ'

హంసధ్వని- 'శ్రీరఘుకుల' - ఉదాహరణలు.

వాల్మీకి, కంబ, ఆధ్యాత్మికరామాయణంలో లేని వృత్తాంతములు,

కైకవశీరాగకృతి- 'వాచామగోచరమే మనసా' లో గలవు.

త్యాగరాజకృత రచనలలొ 'ఘనరాగ పంచరత్న కీర్తనాగుచ్ఛమే కాక ఇతర తీర్థ సందర్శన సమయాలలో రచించిన క్షేత్ర పంచరత్న గుచ్ఛాలతి ప్రసిద్ధాలు.

నారద పంచరత్నములు

శ్రీరంగ పంచరత్నములు

శ్రీతులసీ పంచరత్నములు

లాల్‌గుడి పంచరత్నములు

ఘనరాగ పంచరత్నములు - గా పేరెన్నికగన్న కృతులు తెనుగు భాషానిర్మాణాధిక్యతను తెల్పునట్టివి! ఘనరాగ పంచరత్న గుచ్ఛ పరిశీలన ప్రస్తుత వ్యాసంలో ఎంతేని అవసరం! ఆదితాళమందు కూర్చ బడ్డ యీకృతులే అవి.

నాట - 'జగదానంద తారక'

గౌళ - 'దుడుకుగల నన్నే దొర బ్రోచురా'

ఆరభి - 'సాధించెనే ఓ మనసా'

వరాళి - 'కన కన రుచిరా'

శ్రీ - 'ఎందరో మహానుభావులు'.

'ఆదినాట అంత్యసురటి' అన్న సూక్తిననుసరించి జయశబ్దముతో ఆరంభించి, అష్టోత్తర శతనామావళిగా, అర్చనా రూపముగా, రచన చేసిన కీర్తన మొదటిది. పంచరత్నములలో రెండవది గౌళరాగనిర్మిత 'దుడుకుగల' అన్నకీర్తన. అప్పటి సమాజము, కట్టుబాట్లు, రాజకీయములు, కులవ్యవస్థలను తీవ్రముగ ఖండన చేసి విమర్శతో చేసిన రచన ఇది. దోష లోప భూయిష్టములైన వ్యవస్థలన్నింటిని పదునుగా ఎదుర్కొనెను. శాస్త్రోక్తమైన దోషపరిహార విధానములకన్న పశ్చాత్తాపము భగవత్ కైంకర్యము మేలని పలికాడు.

రాజసన్మాన బహుమాన నిరాదరణ నిరాకరణ యీకవిలో ఎందుకు ప్రోగుపడ్డవో ఈకీర్తన తెల్పుతుంది. 'మొదటి కులజుడగుచు భువిని శూద్రులపనులు సలుపుచు నుంటిని గాక'- తాను బ్రాహ్మణుడనని తానొనర్చు పనులు తన్ను కుల భ్రష్టుని చేయుమన్నవని పరితపించిన సన్నివేశమిది. -'మద మత్సర కామ లోభ మోహులకు దాసుడై మోస బోతి' అన్నపరిదేవన అప్పటి వ్యవస్థలపై తనకున్న విముఖత రోతను స్పష్టము చేయును. సాహిత్యరంగాన విమర్శకు తర్కవితర్కములకు కారణమైన కృతి ఇది.

నాల్గవ కీర్తన - 'పుంసాం మోహన రూపాయ' అన్నట్లు తనదైవం రాముని సౌందర్యారాధనే

# ఇంటర్వ్యూ

విశాలమైన ఆ ఆవరణలో వచ్చి ఆగిందో నీలం రంగు స్కూటరు.

స్కూటర్‌ని పార్కింగ్‌లో పెట్టి, ఫైలుచేత పట్టుకొని లోనికి నడిచాడు ముప్పయి రెండేళ్ళ ప్రదీప్.

అధునాతనమైన ఆ భవనంలో అప్పటికే చాలామంది కూర్చుని ఉన్నారు. ప్రదీప్ కూడా వారి పక్కన కూర్చున్నాడు.

"ఇంకా ఇంటర్వ్యూలు మొదలవ్వలేదా?" అడిగాడు పక్కనున్న ఆసామిని.

"లేదు" చెప్పాడతడు.

"ఎన్ని గంటలకి మొదలవుతాయో తెలీదా?"

"హ! మన దేశంలో ఇంటర్వ్యూలు అన్న సమయానికి ఎప్పుడు జరిగాయి కనుక!" అన్నాడతడు నవ్వుతూ!

"నిజమే లెండి" నవ్వుతూ చెప్పాడు ప్రదీప్!

ఇంకా ఇంటర్వ్యూల కోసం చాలామంది వస్తున్నారు. ఒకరితో మరొకరి పరిచయాలు, జోకులు, రాజకీయాలపై చర్చలతో ఆ వాతావరణమంతా గోలగా వుంది.

దాదాపు రెండు గంటల తర్వాత ఇంటర్వ్యూలు మొదలయ్యాయి. వరుసగా ఒకొక్కరు లోనికి వెళ్ళి వస్తున్నారు. కొందరి ముఖాల్లో ఇంటర్వ్యూ బాగా జరిగిందని తృప్తి, మరి కొందరి మొఖాల్లో జవాబులు బాగా చెప్పలేక పోయామన్న అసంతృప్తి తాండవిస్తోంది.

తన పేరు పిలవడంతో లోనికి వెళ్ళాడు ప్రదీప్.

"ప్లీజ్ మిస్టర్ ప్రదీప్! టేక్ యువర్ సీట్" అన్నారు ఆఫీసర్లు ముగ్గురు.

"థాంక్యూ" అంటూ కుర్చీలో కూర్చున్నాడు ప్రదీప్.

"మిస్టర్ ప్రదీప్! మీ ఆస్తి వివరాలు చెప్పండి" చిరునవ్వుతో ప్రశ్నించాడో ఆఫీసర్.

"రెండు లక్షల రూపాయిలు విలువ చేసే ఇల్లు వుంది. అదికాక చాలా కంపెనీల్లో షేర్లు వున్నాయి. అదికాక నాకు ఉద్యోగం వుంది. వీటన్నిటి వల్ల నా నెలసరి ఆదాయం 5 వేల రూపాయిలు వుంటుంది" అంటూ ముగించాడు ప్రదీప్.

"మిస్టర్ ప్రదీప్! మీరెంత వరకు చదువుకున్నారు.

"ఎం.కాం. పాసయ్యాను" చెప్పాడు ప్రదీప్.

"ఓ.కె. మిస్టర్ ప్రదీప్, మీరు ఇంక వెళ్ళి రండి-మీకే విషయం తొందర్లోనే తెలియజేస్తాము"

పరమావధిగా భావించి రచించిన 'కనకనరుచిరా' అన్న 'వరాళి' కీర్తన. దీనికి ముందున్నది 'సాధిచెనే' అన్న ఆరభిరాగ కీర్తన. శ్రీరామావతార, కృష్ణావతార రహస్యములను, సంపూర్ణతత్త్వమును, నిందాస్తుతుల రూపాన రచించి అత్యద్భుత ప్రజ్ఞ నెరపెను.

ఇక ఆఖరిది ఆంధ్రుల అభిమాన కృతి శ్రీరాగనిర్మిత 'ఎందరో మహాను భావు'లన్నది. పరమభాగవతోత్తముల పరంపరానుసంధానము భగవంతుని అనుసంధానము కన్న మిన్నయని నిరూపించునట్టిది. భగవద్భక్తి 'పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి' అను వినయ సంపత్తులే పరమ సిద్ధాంతములుగ ప్రబోధించిన కీర్తన ఇది।

13వ శతాబ్ది నుండి 16వ శతాబ్ది వరకు దక్షిణ దేశాన్న ప్రబలుతున్న మతవిద్రోహక, ఉన్మత్త, అరాచక శివ్రతను ఎదుర్కొంటూ ఉద్భవించిన హరిహరనాథతత్వం శివకేశవ అభేద ప్రతిపత్తి అన్నమాచార్యనుండి త్యాగరాజు వరకు గల వాగ్గేయకారుల సిద్ధాంతములలో అమోఘముగ రూపము పొందినది.

'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణు: విష్ణోశ్చ హృదయగ్ం శివ:'

అన్న భావన, సాధన, ఉపదేశము అత్యవసరమైన వేళ అది. త్యాగరాజు దేవామృతవర్షిణీ రాగాన రచించిన 'ఎవరని నిర్ణయించేదిరా' అన్నకృతి ఈతత్త్వమును ప్రతిపాదించి పరిశోధనాంశమైనది. శివకేశవ రూపాలయిన జలిమి వేలుపు విగ్రహాలు బాదామి, నెల్లూరు, ఉదయగిరి మొదలయిన ఆంధ్రదేశపు పట్టణాలలోను; కర్ణాటక రాష్ట్రం హరిహరక్షేత్రంలో; తమిళనాడులోని శంకరనారాయణ పట్టణంలో స్థాపింపబడి హరిహర దేవతార్చన వ్యాప్తినొందించాయి. కలగలుపు విగ్రహాలివి.

త్యాగరాజకృతు లీనాడు కూడా వ్యాప్తిలో ఉండడానికి కారణం కృతినిర్మాణ విధానం, సాహిత్య రచనా విధానం, రాగతిర్మానలక్షణం. తరువాత చెప్పుకొనవలసినది వీరి శిష్యబృందం। ఏ సంగీత కారునికి కవికి ఆచార్యునికి లేనంత మంది శిష్యులు వీరికున్నారు. వీరు అధ్యాపకత్వంలో చాలా శాస్త్రీయమైన పద్ధతినవలంబించారు. శిష్యుల గాత్రరీతి, మాధుర్యము, రకము, స్థాయి, ఒదుకు, శ్రుతి, మనోధర్మముల కనుగుణముగ వర్గీకరించి విభజించి, కృతులు నేర్పిరి. 'ఈశమనోహరి' రాగాన రచించిన 'శ్రీజానకీ మనోహర' అన్నకీర్తన వీరు నేర్పిన మొదటి రచన. ఇది ఓంకారముగా శిష్యులు పల్లవినొకడు, అనుపల్లవివేరొకడు, చరణము మరియెకడు పఠించి అభ్యసించి సాధించి స్వరసాహిత్య భావము లెరిగి బృందముగా మొత్తము నేర్చికొని సామూహికముగా ప్రచారము సాగించారు. కొందరు కృతులను, కొందరు దివ్యనామకీర్తనలను, వేరొకరు ప్రతిమధ్యమ రాగకృతులు అభ్యసించేవారు. వాలాజాపేట వేంకటరమణ భాగవతార్ 30 సంవత్సరములు శిష్యరికం నెరపి అత్యధిక సంఖ్యలో కీర్తనలు నేర్చి ప్రచారం చేశారు.

సంగీతనాటక రచన చేసిన మొదటి వాగ్గేయకారుడీయన; త్యాగరాజు సిద్ధిచెందిన రోజు 'వాగధీశ్వరి' రాగంలో 'పరమాత్ముడు', 'మనోహరి' రాగంలో 'పరితాపము' కీర్తనలు రచించినట్లు ఆధారాలున్నాయి. వీరి 'ప్రహ్లాదభక్తవిజయం' , 'నౌకాచరిత్ర', 'సీతారామవిజయం' లక్షణ గ్రంధములని చెప్పవచ్చు। త్యాగరాజ స్వామి చరమదశలో ఆప్తులైన శిష్యులు కాంచి వేంకటాద్రి స్వామి, తాసీల్దారు శ్యామారావు, అయ్యాభాగవతార్, సుందరంభాగవతార్, ఉమయాల్‌పురం కృష్ణభాగవతార్ మొదలయినవారు. వీరి శిష్యులలో వాగ్గేయకారులయినది వీణకుప్పయ్యర్, సుబ్బరామశాస్త్రి, మానాంబుచావడి వేంకట అయ్యర్ మొదలయినవారు.

శబ్దార్థ సహితమై సత్పదార్థ స్వరూపుడైన శ్రీరాముని గుణకీర్తన ఆలంబనగా నాదోపాసన చేసి, భక్తి రస రాగ రంజకములుగా, ఔచిత్య విరాజితములుగా త్యాగరాజ స్వామి ఒనర్చిన కృతులు, సహస్రవసంతాల చారుచరిత్ర కల్గిన కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి కళాభిక్ష। మార్గదర్శకాలు। రసపరిబోధ ఉద్బోధకాలు। సంగీతప్రజ్ఞుల సాహిత్యాభిజ్ఞులకు ఊపిరి.

త్యాగబ్రహ్మ ప్రతిపదం పంచమవేదమనదగు గాన (సామ) వేదం।। ప్రతి కృతి కళికొత్కళికలు చవిచూపే రసగుళిక।

●

''థాంక్యూ సర్స్-సీ యూ అగైన్'' అంటూ బయటికి వెళ్ళిపోయాడు ప్రదీప్.

వారం రోజుల తర్వాత ప్రదీప్ పేర్న ఓ రిజిస్టర్డ్ లెటర్ వచ్చింది.

మీ ఆస్తి వివరాలు, చదువు, ఫ్యామిలీ బేగ్రౌండ్ మొదలైన విషయాలు మాకు సంతృప్తి కలిగించినందు వల్ల మీ అబ్బాయికి మా కాన్వెంట్‌లో సీటు ఇవ్వడానికి నిశ్చయించాము. వారం రోజుల్లో మూడు వేల రూపాయలు డొనేషన్ కట్టి మీ అబ్బాయిని మా కాన్వెంట్లో చేర్పించగలరు.

- ఇదీ ఆ ఉత్తరం సారాంశం.

ఉత్తరం చదివి 'హిపిప్ హుర్రే!' అంటూ కేకపెట్టి అయిదేళ్ళ వేణుని ముద్దు పెట్టుకొని గాల్లోకి గిరగిరా తిప్పాడు ప్రదీప్.

(కాన్వెంట్ స్కూల్లో సీటుదొరకకఇబ్బంది పడుతున్నవారిపై వ్యంగ్య రచన ఇది. ఎవరినీ నొప్పించాలని కాదని మనవి.)

-ఎస్. వేణుగోపాల్ కుమార్

## ఓం శాయిరాం...

ఓం శాయి శ్రీ శాయి శాయిరాం శాయిరాం ....ఓం
దీనులను ఉద్ధరించగ షిర్డీలో వెలిశావు ....ఓం
నీ నామధేయమె మధురామృతము ....ఓం
కరుణించి మమ్మేలవయ్య శాయినాథా ....ఓం
మామొర విని మమ్ము గావగరావయ్యా ....ఓం
దయగల తండ్రివి నీవేనయా శాయీ ....ఓం
మది నినుతలచిన హరించు పాపముల్ ....ఓం
మాపాలి దైవము నీవేనయా శాయీ ....ఓం
నీ అనుగ్రహమె మాజీవితధ్యేయము ....ఓం
మమ్ము కడతేర్చి కాపాడు శాయినాథా ....ఓం
భక్తులను బ్రోచేటి బాబావయా నీవు ....ఓం
ఆప్తజనావళి నీవేనయా శాయీ ....ఓం
నినుకొలచినవారి కోర్కెలు దీర్తువట ....ఓం
నీ రూపు సదానిలుపు మాలో శాయినాథా ....ఓం
బాబా అంటేనే భయముల్ బాయునట ....ఓం
నీ మహత్తు వర్ణించ మాతరమా శాయీ ....ఓం
మా తప్పులన్నీ మన్నించి కృపజూపవయా ....ఓం
అనాథరక్షక నీవాగదా శాయీ ....ఓం
ఆర్తులను ఆదుకొని అడ్డుకొంటావట ....ఓం
మా యిలవేలుపు నీవేనయా శాయీ ....ఓం
నీ అభయహస్తం చూస్తే మోక్షం కలుగునట ....ఓం
దయామయుడవు నీవేనయా శాయీ ....ఓం
భక్తితో పిలచిన పలుకుతావట ....ఓం
ఈ పాపులను ఒక కంట కనవా శాయీ ....ఓం
నిన్ను స్తుతించినవారి కష్టముల్ కడబడు ....ఓం
సర్వ వ్యాప్తివి నీవేనయా శాయీ ....ఓం
నీ క్షమాభిక్షయే మాకు సదారక్షయా ....ఓం
నీ నిధికి దారి చూపి దరిజేర్చుకో శాయీ ....ఓం

—లీల
*Port Washington, NY*

# Dr. Nirmala Akkapeddi
## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

**TRI/STAR PHYSICAL THERAPY CENTER**
(201) 777-9595

**MAIN MEDICAL IMAGING CENTER**
(201) 777-6661

**CLIFTON MEDICAL CENTER**
(201) 777-9595

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

INVESTMENT SERVICES

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



VAIKUNTA MURTY GULIVINDALA
VICE PRESIDENT
WESTMINSTER SECURITIES CORPORATION
MEMBER
NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC
19 Rector Street 11th floor
New York, NY 10006
1(800) 553-6428
1(212) 480-2503
Fax: (212) 480-2549

<u>SERVICES INCLUDE:</u>

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

# హైదరాబాదు లేఖ – జూలై 1994

ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసు విజయం సాధించింది. ప్రధానమంత్రి అమెరికా ప్రయాణం విజయవంతం గావడం దేశానికి చాలా ధైర్యాన్ని కలిగించింది. నవంబరులో జరుగబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సన్నాహాలు మొదలైనాయి. ప్రముఖ కమ్యూనిస్టు వృద్ధనాయకుడు చంద్ర రాజేశ్వరరావు మరణించారు. న్యూజెర్సీకి చెందిన అప్పాజోస్యుల సత్యనారాయణగారు, డెట్రాయిట్‌లోని విష్ణుభొట్ల రామన్నగారు ఒక ట్రస్టును ఏర్పాటుచేసి జూన్‌మాసంలో నాట్యావధాని ధారా రామనాథశాస్త్రిగారిని సన్మానించారు. అయ్యదేవర పురుషోత్తమరావుగారు పౌరాణిక నాటక సప్తాహం నిర్వహించారు. ఈసారి వర్షాలు సకాలంలో ప్రారంభమైనాయి. మామిడిపండ్లు విదేశాలకు ఎగుమతి చేయడంవల్ల స్థానికంగా కిలో పదహారురూపాయల వరకు అమ్మారు. రూపాయి విలువ అంతంతమాత్రంగా వుంది. ద్రవ్యోల్బణం పెరుగుతున్నది. ఎన్. తారకరామారావునే ప్రముఖ విద్యావేత్త, నటుడు ప్రదర్శించిన 'బకాసుర' నాటకం ఇటీవల హైదరాబాదు రసజ్ఞులను బాగా అలరించింది. శ్రీమతి వాసిరెడ్డి కనకదుర్గ సికిందరాబాదు ప్రభుత్వ నృత్యసంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా నియుక్తులైనారు. వయోవృద్ధ కాంగ్రెసునాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, మంగళగిరి కాంగ్రెసు సీనియర్ శాసనసభ్యుడు శ్రీ గోలి వీరాంజనేయులు కాలధర్మం చెందారు. జూన్ 27వతేదీ హైదరాబాదు శ్రీ త్యాగరాయగానసభలో 'శ్రీ దేవీవిజయం' అనే ఆధ్యాత్మిక సాహిత్యసాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శించారు. అమెరికాలోని సాన్‌హొసే నగరంలో జరిగిన ఆటా సభలకు సామాలవేణు వంటి కళాకారులు కొందరు తరలివెళ్ళారు. ఆస్ట్రేలియానుండి తెలుగు పలుకు నిర్వాహకులు శ్రీ తూములూరి శాస్త్రిగారు జాబువ్రాస్తూ తెలుగుజ్యోతి ద్వారా హైదరాబాదు సంగతులు తెలుస్తున్నాయన్నారు. కొలరాడో స్ప్రింగ్స్‌నుండి శ్రీ సోమయాజుల చలపతిరావుగారు ఆ మధ్య జాబువ్రాస్తూ, 'భువనవిజయం' జ్ఞాపకాలు తమకు నిత్యనూతనంగా ఉన్నాయని ప్రశంసించారు. చలపతిరావుగారూ! మీలాంటి వందలాది కుటుంబాలు మాకు ఇచ్చిన ఆతిథ్యం నేటికీ నిత్యనూతనంగా గుర్తువుంది. గుజరాత్, అరుణాచలప్రదేశ్‌లలో వరదలవల్ల ఆస్తినష్టం, ప్రాణనష్టం జరిగింది. తిరుపతిలడ్డూ ధర పదిరూపాయలకు పెంచారు. సిక్కింలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. తెలుగులో నిర్మించే ఉత్తమకుటుంబ చిత్రానికి రాష్ట్రప్రభుత్వం 15 లక్షలవరూపాయలు ఇవ్వగలదని ముఖ్యమంత్రి ప్రకటించారు. ద్రవ్యోల్బణం రేటు కొద్దిగా తగ్గింది. ప్రపంచంలో అధిక కొనుగోలు శక్తిగల దేశాలలో అమెరికా, చైనా, జపాన్, జర్మనీల తర్వాతి స్థానంలో ఇండియా ఐదవదిగా గుర్తింపబడింది. ఈసారి ఇంటర్మీడియెట్ చదివే విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరగడంతో రాష్ట్రప్రభుత్వం అదనంగా 25వేల సీట్లు పెంచింది. 60 క్రొత్త కాలేజీలకు అనుమతిని ఇచ్చింది. అయినా రష్ తీవ్రంగానే ఉంది. జూన్ 23వ తేదీ హైదరాబాదు శ్రీ త్యాగరాయగానసభలో 'మానస గంగోత్రి', 'సాధన సాహితీ స్రవంతి' సంస్థలు పెద్ద ఎత్తున ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారి జయంతిని నిర్వహించి, అయ్యదేవర పురుషోత్తమరావు, తిరుమల శేషాచార్యులు, సి.కె.లను సత్కరించారు. మళ్ళీ వచ్చేనెల కలుద్దాం. ఇక సెలవు.

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ – జూన్ 20, 1994.

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA, Phone: 614668.

**Individual Asset Planning Corporation**
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

మీ భవిష్యత్తుకు పునాదికోసం
మీ పొదుపు పథక రూపకల్పనకోసం
మీ పెట్టుబడులపై పెంపుదలకోసం
మీ రాబడుల అభివృద్ధికోసం
ఉచిత సలహాలు

రామ్ కొల్లూరి, సి.ఎఫ్.పి

"మీ ఆర్థిక క్షేమమే మా ఆకాంక్ష"

**1-800 637-9955**




**A perfect setting for gracious living.**
Located atop Krupa Hills at Waltair Uplands in Visakhapatnam, Seashells has created a perfect setting for gracious living.

Stepping out of your door at Seashells will be like stepping into the luxurious environs of a country club. Where you can enjoy splendid recreational facilities like swimming, tennis, jogging, gym work-outs and more.

**A choice of living units**
Seashells offers both Row Houses and Apartments with different areas and plans. A total of 204 living units are available. Most of the Apartments offer a breath-taking view of the sea.

**The living units: Architectural masterpieces.**
The living units will be functionally efficient and aesthetically pleasing.

The goal of the architects and builders of Seashells is to make it a landmark in Visakhapatnam and possibly in the country.

**Facilities:**

- Adequate guest car park.
- Laundromat, Shopping Arcade, Temple, Servant Quarters, Water purification system
- Maintenance Workshop.
- Large party plot for religious and cultural functions.
- Club House.
- Swimming Pool.
- Children's Park.
- Gymnasium and Tennis Courts
- Jogging Track.
- Landscaped green pockets with sit-outs and walk-arounds.
- Dish Antenna.

For people who look for a rare diamond amongst the millions of real estate properties in the country, Seashells will be a valuable find.

# Seashells
## Atop Krupa Hills

- Fire safety and fire fighting facilities.
- Garbage chutes for waste disposal.
- Adequate water supply - Tubewell and Municipal water.
- Gymnasium.
- Creche.
- Ownership covered cark park
- Provision for Telecommunication system.

AFTER SEVERAL YEARS OF PLANNING, THE SEASHELLS CAME INTO EXISTENCE AS PLANNED. THREE BLOCKS HAVE BEEN CONSTRUCTED AND ARE CURRENTLY BEING OCCUPIED. RESERVATIONS WITH DEPOSITS ARE BEING ACCEPTED FOR OTHER BLOCKS.

**Visakhapatnam is fast expanding as major industrial center as per the enclosed news item. If you are looking for safe and sound investment, SEASHELLS is the answer. When you're in Visakhapatnam, please come to Seashells and look for yourselves the serenity of environment, the beauty of of the locale, the solidarity of construction and the sincerity of the builders.**

Promoters : **Ugesh & Madhav Builders Pvt. Ltd.** **Mr. P.V. Ramanaiah Raja, Managing Director**
Registered Office: 1. C Century Plaza, 560 - Anna Salai, Madras-600 018. Cable : KRUPA Phones : 457101, 457415, 457220 Fax : (91) 44-458354.
Vizag Office : No. 11-2-1, Waltair Uplands, Visakhapatnam-530 003. Cable : KRUPA Phone : 66264
Architects DESIGN PLANNING SERVICES, 51/A, Thakorebaug Flats Annexe, Navrangpura, Ahmedabad-380 009.

Contact in USA: International Product & Technology Exchange, Inc., **Dr. Kidambi Raghunath, President**
1 Woodlake Drive, Piscataway, NJ 08854-5110, Phone: (908) 463-1220, Fax: (908) 463-1221

Paid Advertisement





# ఇంద్రభవనాన్ని తలపించే 'సీ షెల్స్'

ఒక అద్భుతమైన భవనాన్ని చూసిన వ్వరు ఇంద్రభవనాన్ని గుర్తుకు తెస్తోందంటూ వ్యాఖ్యానించడం సహజం. నిజమైన ఇంద్ర భవనాన్ని ఎవరూ చూసివుండరు. అయితే విశాఖ సాగరతీరంలో నిర్మించిన 'సీషెల్స్' అపార్ట్‌మెంట్ల సముదాయాన్ని చూసినవాళ్ళు కూడా ఇంద్రభవనం అంటే ఇలాగే వుంటుందని ఒప్పుకుని తీరుతారు.

రాజా-లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ రమణయ్య రాజా సుమారు 17 కోట్ల రూపాయల వ్యయంతో ఈ అపార్టుమెంట్ల సముదాయాన్ని నిర్మించడానికి పూనుకున్నారు.

నగరం నడిబొడ్డులోనే సముద్రానికి సమీపంలో ఒక 'దీవి'లాంటి ప్రదేశంలో ఈ అపార్టుమెంట్ల నిర్మాణాన్ని చేపట్టడం విశేషం. ఈ అపార్టుమెంట్లు నిర్మించిన ప్రదేశానికి వెళ్ళేంత వరకూ అక్కడ అంత పెద్ద పెద్ద భవనాలు వుంటాయని ఎవరూ ఊహించ లేరు. వాల్తేర్ అప్‌లాండ్స్‌లో దివినుంచి భువికి దిగివచ్చినట్టు వున్న ఈ భవనం నగరంలో అందర్నీ ఆకట్టుకుంటోంది.

అపార్టుమెంట్లు ఎన్నో వుంటాయి. కేవలం కిచెన్, డైనింగ్ రూమ్‌లతో రెండు బెడ్ రూమ్‌లు కట్టేసి ఇచ్చేయడంతో ఫ్లాట్ పూర్తయిందనుకుంటే సరిపోదు. అన్ని సదుపాయాలూ అందచేయాలి. ఏ వస్తువు కావాలన్నా ఎక్కడికీ పోనవసరం లేకుండా సకల సదుపాయాలూ వుండాలి! అదే ఆలోచన రమణయ్య రాజాకు కూడా వచ్చింది. అందుకే రాష్ట్రంలో మరెక్కడా ఎవరూ నిర్మించని రీతిలో 'సీషెల్స్' ప్రాజెక్టును తీసుకున్నారు.

మిగిలిన అపార్టుమెంట్లతో పోలిస్తే ధర కూడా ఎక్కువేమీ కాదు. కానీ సదుపాయాలు మాత్రం సర్వం వున్నాయి. ఈ ప్రాజెక్టు మొదటి దశలోని ఒక బ్లాకు మాత్రం ఇప్పటికే సిద్ధమైంది. మిగిలిన బ్లాకులు కూడా రేపోమాపో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యే సరికి సదుపాయాలు అన్నీ సమకూరుతాయి.

కారు పార్కింగ్, స్విమ్మింగ్‌పూల్, జిమ్నాజియం, క్లబ్ హౌస్, టెన్నిస్ కోర్టు, జాగింగ్ ట్రాక్, లాండ్రోమాట్, షాపింగ్ ఆర్కేడ్, ఇంటర్‌కమ్ సిస్టమ్, గాడ్రేజి బ్యాట్, క్రెష్ డిష్ ఏంటెనా, ల్యాండ్ స్కేపింగ్, గెస్ట్ కార్ పార్కింగ్, పిల్లల ఆటస్థలం, పార్క్, దేవాలయం, సర్వెంట్స్ క్వార్టర్స్, మంచి నీటిని శుద్ధిచేసే విధానం.

ఇన్ని సదుపాయాలు మరే అపార్టుమెంట్లలోనూ కనిపించవేమో!

అహ్మదాబాద్‌కు చెందిన ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ 'క్రితిషా' ఈ భవనాలకు డిజైన్ చేసారు. ఈ డిజైన్‌కు సుమారు 25 లక్షల రూపాయలను ఫీజుగా చెల్లించారంటే డిజైన్ పట్ల ఎంత ప్రత్యేక శ్రద్ధను తీసుకున్నారో అర్థమవుతుంది.

విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి ఎస్.పి.బి. విధానాన్ని ప్రవేశపెట్టారు. అల్యూమినియం పౌడర్ కోటెడ్ కిటికీలను ఏర్పాటు చేశారు. టేకు కర్రతో తలుపుల్ని తయారుచేయించారు. స్ట్రాటెక్ ఫ్లోరింగ్. మార్బుల్ స్టోప్స్‌తో కిచెన్. స్టెయిన్ లెస్ స్టీల్ సింక్‌లు. కారిడార్ అంతా చైనా మొజాయిక్ ఫ్లోరింగ్. ఇరవై నాలుగు గంటలూ నీటి సదుపాయం" ఇవన్నీ 'సీ షెల్స్' ప్రత్యేకతలు.

సహజంగానే ఎవరైనా ఫ్లాట్ కొనుక్కునే వాళ్ళు నిర్మాణంలో మంచి నాణ్యతను ఆశిస్తారు. ముందు ఫ్లాట్ కొనుగోలుదారునితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అన్ని సదుపాయాలూ ఇచ్చి తీరాలి. ఆ విధంగా ఎక్కడా రాజీపడకుండా ఖర్చుచేసినట్టు రాజా చెప్పారు.

'సీ షెల్స్' ప్రాజెక్టు "ఒక పర్యాటక ప్రదేశంగా వుండాలి" అనేది ఆయన కోరిక. విశాఖ వచ్చేవారు సీ షెల్స్ చూసి వెళ్ళాలి అని అనిపించుకునే స్థాయిలో దీని నిర్మాణాన్ని శ్రీ రాజా చేపడుతున్నారు. 1995 డిసెంబర్‌నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేయగలమన్న ఆశాభావాన్ని శ్రీ రమణయ్య రాజా వ్యక్తం చేశారు.

—వి.వి. రమణమూర్తి
('ఆంధ్రజ్యోతి' బ్యూరో) విశాఖపట్నం
26-6-94 ఆదివారం

# UK firm plan to place Vizag on global map

## Duncan MacNeill to set up Rs 1,000-cr business complex

B K Sudhakar Reddy
HYDERABAD 28 JUNE

IF DUNCAN MacNeill has its way, within two years, there could emerge an alternative trade and financial centre to Bombay and New Delhi.

In an ambitious Rs 1,000-crore plan, the London-based company proposes to develop Visakhapatnam as an international economic enclave, on the lines of Batam Industrial Park in Indonesia, the Jebel Ali Free Trade Zone in Dubai, and the Jurong Town Corporation in Singapore.

The enclave will consist of an international-standard industrial township, business centre and resort complex. These facilities would be built over an area of 400 acres.

The foundation stone for the mega infrastructure project will be laid at the Buddha Purnima site, on the banks of Hussain Sagar here on July 20, by the Andhra Pradesh chief minister, Mr Vijay Bhaskar Reddy.

Duncan MacNeill also proposes to promote and market this city as an international business district, which means international business centres, like Raffel City in Singapore and Nariman Point in Bombay.

The second line of activity proposed by Duncan MacNeill involves the setting up of a utility company, registered as Duncan MacNeill Utilities. The company would acquire and manage utilities that are found to be attractive investment opportunities.

It would upgrade and modernise to international standards, the existing facilities as well as plan additional capacity, interact with firms of international repute from Singapore, Hong Kong and Taiwan.

The group signed a memorandum of understanding with the government of Andhra Pradesh on January 28, to undertake the project as a joint venture. The state government would provide, to the extent possible 'single window clearance' for go-aheads from various state departments and central agencies. This would include assistance in extending policy and procedural simplification and fiscal incentives.

According to the company spokesman, the state government has already identified and acquired about 400 acres of land in Visakhapatnam and 100 acres here. The private partner would pay for 50 per cent of the land at the market price. The rest would be provided by the government, for a 11 per cent stake in the company.

The state government in turn has agreed to invest the money it receives from the private partner into infrastructure projects and in making facilities available at the project site. A committee has been constituted by the state government to look into the valuation of the land.

Asked as to the provision for other infrastructural facilities in Visakhapatnam, the company spokesman said, a plan has been drawn to pump Godavari waters into the Yeleru river, which will meet the industrial and domestic requirements at Visakhapatnam. This is crucial for the success of the project and for industrial development in the city.

# అనాదిగా స్త్రీ

◆ ఆకుమళ్ళ పద్మరాజ్యలక్ష్మి

సుశీల కంగారుగా వుంది. మాటి మాటికీ వాచీ చూసుకుంటూ వేగంగా నడుస్తోంది. ఒక చేత్తో బేగ్‌నీ, మరో చేత్తో చీర కుచ్చిళ్ళనీ పట్టుకుని పరుగులాంటి నడకతో వెళ్తోంది.

సమయం ఎనిమిది కావస్తోంది. లేత ఎండలో చిరు చెమటలు అలుముకున్న సుశీల ముఖం పచ్చగా మెరుస్తోంది. పైట నిండుగా కప్పుకుని తలవంచుకుని వెళ్ళే సుశీలని చూస్తే ఎవరికైనా గౌరవభావం కలుగుతుంది. తన పనేదో తను చూసుకోవటం తప్ప ఇతరుల విషయాల్లో జోక్యం కలుగచేసుకోవడం, అనవసర ప్రసంగాల్లో తలదూర్చటం లాంటివి ఆమెకు తెలీవు. సహజంగా మితభాషి. పెద్ద రూపసి కాకపోయినా, మధ్యతరగతి కంటే ఓ స్థాయి తక్కువదైనా, తెలిసిన పలుకుబడిగలవాళ్ళు లేకపోయినా ఆమె కేవలం తన ప్రవర్తనతోనూ, మంచితనంతోనూ గతంలో పనిచేసిన మూడు నాలుగు స్కూళ్ళలోనూ ఎంతో మంచి పేరు తెచ్చుకుంది.

ఇప్పుడు ఇంకాస్త ఎక్కువ జీతం ఇవ్వగల మరో ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా అపాయింట్‌మెంట్ వచ్చింది.

టైలరింగ్ ద్వారా తనని పోషించి వార్ధక్యంలో జబ్బుపడిన తల్లికి మంచి ట్రీట్‌మెంట్ ఇప్పించాలని సుశీల తాపత్రయం.

తను చేరిన స్కూల్ చాలా స్ట్రిక్టనీ, ప్రతిదీ టైమ్ ప్రకారం జరుగుతుందనీ హెడ్‌మిసెస్ చెప్పడంవల్లనేకాక కళ్ళారా చూడ్డంవల్ల కూడా గ్రహించింది సుశీల. ఎంత ప్రయత్నించినా ఒక్కోరోజు మొద్దునిద్రతో త్వరగా లేవలేక టైమ్‌కు తయారవలేక అవస్థపడుతూ వుంటుంది. కరెక్ట్‌గా ప్రేయర్ టైమ్‌కి స్కూల్‌కి చేరాలని ఉరుకులు పరుగులతో వెళుతోంది. అయిదు నిముషాలు లేటయినా హెడ్‌మిసెస్ ఇంతవరకూ సుశీలని ఏమీ అనలేదుకానీ, కళ్ళజోడు సరిచేసుకుంటూ తీక్షణంగా చూస్తుంది. ఆ చూపులకే సుశీల గుండెలు హడలెత్తుతాయి.

సుశీల వెళ్ళేసరికి పిల్లలందరూ ప్రేయర్‌కి నిల్చుంటున్నారు.

సుశీల తోటి టీచర్స్ దగ్గర నిల్చుని దూరంగా వున్న హెడ్‌మిసెస్‌ని చూస్తుంటే వెనుక నుంచి వినిపించింది – "ఎందుకలా భయపడతారు? ఆవిడ మిమ్మల్నేమీ కొరుక్కుతినదు."

సుశీల తలతిప్పి చూసింది. సీనియర్ అప్పారావు. వెకిలిగా చూస్తున్నాడు. సుశీల ఇబ్బందిగా తలతిప్పుకుంది.

తను స్కూల్లో చేరిన మొదటినుంచీ గమనిస్తోంది. అప్పారావు ప్రవర్తన విచిత్రంగా వుంది. తనకి సన్నిహితంగా రావాలని చూస్తుంటాడు. స్కూల్లోని కొద్దిపాటి యువకులైన మగ టీచర్లలో అతనూ ఒకడు. పెద్ద రూపవంతుడూ కాదు, అనాకారీ కాదు. మామూలుగా వుంటాడు. పెళ్ళయిన రెండేళ్ళకే అతని భార్య ఆత్మహత్య చేసుకుందని వినికిడి.

ఏ మాత్రం లీజరు దొరికి తను కనిపించినా "సుశీలగారూ!" అంటూ మాటలు పెంచుకోచూసే అతని తీరు సుశీలకి ఇబ్బందిగా వుంది.



తెలుగు కళాసమితి న్యూజెర్సీ, రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో రూ. 500/- బహుమతి పొందిన కథ

అతను తన దగ్గర వున్నప్పుడు రెండు కళ్ళు తనిద్దరినీ తదేకంగా చూస్తుండటం సుశీల గమనించకపోలేదు. ఇది మరింత ఇబ్బందిగా తోచేది సుశీలకి.

అతను తనతో మాటలు పెంచుకోవడానికి ప్రయత్నించినప్పుడంతా 'నాకు వేరే పనుంది' అని మృదువుగా త్రుంచేసి తప్పించుకోవాలని ఎన్నిసార్లో అనుకుంది. కానీ చెప్పలేకపోయింది.

'తను ఊరికే అపోహపడుతోందేమో, అతను ఎవరితోనైనా అలాగే మాట్లాడతాడేమో. అతనికి తను అనుమానిస్తున్న భావం లేకపోవచ్చునేమో' అన్న ఆలోచనలు కూడా ఆమె మౌనానికి కారణాలు.

ప్రేయర్ అయిపోయిన తర్వాత తన క్లాస్‌లోకి వెళుతూ సుశీల వెనుదిరిగి చూసింది. ఆమె ఊహించినట్లే అందరిలా క్లాస్‌కెళ్ళక నిర్మానుష్యమైన గ్రౌండ్‌లో ఒంటరిగా నిల్చుని అప్పారావు ఆమెనే చూస్తున్నాడు. ఆమె తనని చూడగానే చిరునవ్వు నవ్వాడు. సుశీల ఎప్పటిలాగే ప్రతిగా నవ్వనూ లేదు, ముఖం చిట్లించనూ లేదు. మామూలుగా తలతిప్పుకుని క్లాస్‌రూంలోకి నడిచింది.

ఆమె లోపలికెళ్ళేంతవరకూ చూసి తర్వాత వెళ్ళాడు అప్పారావు తన క్లాస్‌కి.

ఆరోజు స్కూలు వదులుతూనే సుశీల ఇంటిదారి పట్టింది.

అప్పారావు ఆమె పక్కగా నడుస్తూ "సుశీలగారూ! మీతో కొంచెం పర్సనల్‌గా మాట్లాడాలి. అలా పార్కుకెళ్ళి మాట్లాడుకుందాం. ప్లీజ్ కాదనకండి" అన్నాడు.

తటపటాయిస్తూనే అతని వెంట నడిచింది.

పార్కులోకి రాగానే అప్పారావు సుశీల ఊహించని విధంగా "సుశీలా! ఐ లవ్ యూ. నీవు లేకుండా నేను బ్రతకలేను" అన్నాడు ఆమె చేయి పట్టుకుంటూ. అంతటితో ఆగక హఠాత్తుగా ఆమె దోసిలిలో ముఖాన్ని దాచుకుని బోరున ఏడ్చేశాడు.

"నేను పెళ్ళి చేసుకున్నానన్న మాటేగానీ జీవితంలో ఎప్పుడూ సుఖం అనుభవించలేదు. నా చిన్ననాటి స్నేహితురాలు ఉషని తల్చుకుంటూ గడిపేవా

ఓరోజు సాయంత్రం ముగ్గురు యువకులు సరదాగా మందు కొడుతూ ప్రతిజ్ఞలు చేస్తున్నారు.

మొదటివాడు "నేను ఈ రోజు నుంచి సిగరెట్‌ను వదిలేస్తున్నా" అని సిగరెట్ పెట్టె పక్కన పెట్టేశాడు.

రెండోవాడు "నేను ఈ రోజు నుంచి మందు వదిలేస్తున్నా" అని బాటిల్ పక్కన పెట్టేసాడు.

మూడోవాడు గంభీరంగా లేచి, వీర సీరియస్‌గా మొహం పెట్టి, ఆ సిగరెట్ ప్యాకెట్, బాటిల్ అందుకుని, "ఇవ్వాళ నుంచి నేను మీ ఇద్దర్నీ వదిలేస్తున్నా" అని చకచకా నడిచి వెళ్ళిపోయాడు.

– బద్దిగం పాండురంగారెడ్డి




డిని. అది తప్ప నా భార్యకి ఏలోటూ చెయ్యలేదు. ఉషని ప్రేమించానని, పెద్దలు అంగీకరించకపోవటం వల్ల చేసుకోలేకపోయానని నేను నా భార్యకి పెళ్ళికి ముందే చెప్పాను. తెలిసే చేసుకుంది. ఉషని మర్చిపొమ్మంది. నావల్ల కాదన్నాను. అసంతృప్తితో ఆత్మహత్య చేసుకుంది. నేను ఉష జ్ఞాపకాల్లో మరింతగా లీనమయ్యాను. అలాంటి సమయంలో మీరు తటస్థపడ్డారు. మిమ్మల్ని చూసి దిగ్భ్రాంతి చెందాను. మీరచ్చు నా ఉషలా వున్నారు. మిమ్మల్ని వదిలి నేనుండలేను సుశీలగారూ! నన్ను పెళ్ళి చేసుకుంటారా? ప్లీజ్ ..."

"ఆలోచించి చెబుతానండీ!" అంటూ గబుక్కున అతని చేతులు విడిపించుకుని పార్కు బయటికి నడిచింది సుశీల.

రెండు నెలల తర్వాత ...

గేటు చప్పుడుకి సుశీల తలెత్తి చూసింది. రమణి టీచరు. సుశీల ఎదురొచ్చి లోనికి ఆహ్వానించింది.

"ఏం సుశీలా, స్కూల్‌కి రావటం

"ఆలోచనలతో నా బుర్ర వేడెక్కిపోయింది. ఆలస్యంగా వచ్చినందుకు కథలేమీ చెప్పకుండా ఆరగించండి" కంచంలో అన్నీ విసురుగా వడ్డించి వెళ్ళిపోయింది భార్య.

"ఆగాగు" అని తన భోజన పళ్ళెం ఆమె తలపై పెట్టాడు భర్త.

"అన్నం చల్లారిపోయింది. కాస్త వేడి చేసుకుంటాను" అన్నాడు.

– ఎ.గోపాలకృష్ణ



లేదు?"

" ... "

"నువ్వూ, అప్పారావూ పెళ్ళి చేసుకోవటంలేదా? పత్రికలు అందరికీ పంచాక ఎందుకిలా విరమించుకున్నారు?"

" ... "

"నువ్వతన్ని చేసుకోవటం నాకు మొదట్నుంచీ ఇష్టంలేదు. నాకతని గురించి పూర్తిగా తెలుసు. గోము ఖవ్యాఘ్రం. ఒకటి రెండుసార్లు నిన్ను హెచ్చరిద్దామనుకున్నాను. జోక్యం చేసుకుంటే నా ప్రాణాలు దక్కవని అతను నన్ను బెదిరించాడు. ఇంతకీ పత్రికలు కూడా అచ్చయ్యాక పెళ్ళి చేసుకోనన్న దానికి కారణం ఏమిటి సుశీలా?"

"ఇంతకీ రమణిగారూ! మీకతని గురించి బాగా తెలుసునని అంటున్నారు. ఎలా తెలుసు? స్కూల్లో అతను నాతో మాట్లాడుతున్నప్పుడంతా మీరు గమనించేవారా" అంది సుశీల.

"అతని చిన్ననాటి స్నేహితురాలు ఉషని నేనే. నా పూర్తిపేరు ఉషారమణి. పెద్దలు అంగీకరించకపోవడం వల్ల నన్ను చేసుకోలేకపోయానన్నది అబద్దం. అగ్నిప్రమాదంలో కాలిపోయి వికృతంగా తయారయ్యానని నన్ను అదివరకు గాఢంగా ప్రేమించిన అప్పారావు అసహ్యించుకున్నాడు. కట్నం తేలేదని చేసుకున్న భార్యని కూడా హింసించాడు. అందుకే ఆమె ఆత్మహత్య చేసుకుంది" చెప్పింది ఉషారమణి.

అప్పారావు పట్ల, ఆయన చెబుతున్న ప్రేమపట్ల తనకు నమ్మకం కలగలేదనీ, ఆలోచిస్తుండగానే అప్పారావు పెళ్ళి పత్రికలవరకూ వెళ్ళడంతో మరింత అనుమానపడి ఆపమన్నట్టు సుశీల చెప్పింది.

ఇద్దరూ గాఢంగా నిట్టూరుస్తూ వీధిలోకి చూస్తుండగా కొత్తగా చేరిన విమలాటీచరుతో అప్పారావు పార్కుకి పోతూ కనిపించాడు.

ఇద్దరూ కన్నీళ్ళతో, కన్నీళ్ళలో మెరిసే నవ్వులతో ఒకర్నొకరు చూసుకున్నారు.

ఆ నవ్వుల్లో అప్పారావుల పట్ల అసహ్యమూ, తమ పట్ల తమకున్న విశ్వాసమూ వ్యక్తమవుతోంది.

Free from the shackles of restrictions. India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.



NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.



US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.



State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ____________________

Address: ____________________

____________________

Tel: ____________ Fax: ____________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**

NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

# పరోక్ష పరోపకారి

బి. మాణిక్యారావు



❀

ముందుగా టిక్కెట్లు రిజర్వు చెయ్యకుండా నేను ప్రయాణం పెట్టుకోను. కాని కేరళలాంటి సుందర ప్రదేశాన్ని చూడాలని, అంతకుమించి అక్కడ వున్న నా ప్రాణమిత్రుడు రాధాకృష్ణతో పది రోజులు సరదాగా గడపవచ్చు అనే ఉద్దేశంతో తిరుగు ప్రయాణానికి రిజర్వేషన్ లేకున్నా ప్రయాణానికి సిద్ధమయ్యాను. నేను, బోరే కలసే కదా వచ్చేది అని ఇద్దరికి కలిపి టిక్కెట్ తీసికొన్నాను. తిరుగు ప్రయాణం 20 రోజుల తర్వాత కదా, అప్పటికి రిజర్వేషన్ కన్ఫరమ్ అవుతుంది అన్న ధైర్యంతో రైలెక్కాను.



మా తిరువనంతపురం బ్రాంచి ఆడిట్‌కి వెళ్ళమని చివరి నిమిషంలో చెప్పారు మా బాస్. ముందు వెళ్ళవలసిన శ్రీధర్‌కి ఏదో తప్పని పని తగిలితే అతను వెళ్ళలేనని అన్నాడట. అందువల్ల నాకు తగిలింది ఈ పని.

వి.టి. స్టేషనుకి రామా, సోమా రైలు టిక్కెట్లు రిజర్వు చేయించడానికి వెళ్ళాను. నాతో వస్తున్న ఇంకో ఆఫీసరు 'బోరే' "ఎటూ స్టేషనుకి వెళ్తున్నావు కదా! నాకు కూడా టిక్కెట్లు కలిపి రిజర్వు చెయ్యి" అని డబ్బులిచ్చాడు.

రిజర్వేషన్ కంప్యూటరైజేషన్ చెయ్యడం వల్ల తిరుగుప్రయాణానికి టిక్కెట్లు రిజర్వు చెయ్యడానికి సులువుగా వుంది. ఎవరిని బతిమా లక్కరలేదు. ఈసారి బొంబాయి నుంచి తిరువనంతపురానికి బెర్తులు దొరికాయి. కాని తిరుగు ప్రయాణానికి దొరకలేదు. వెయిటింగ్ లిస్టులో మాత్రమే దొరికింది.

ముందుగా టిక్కెట్లు రిజర్వు చెయ్యకుండా నేను ప్రయాణం పెట్టుకోను. కాని కేరళలాంటి సుందర ప్రదేశాన్ని చూడాలని, అంతకుమించి అక్కడ వున్న నా ప్రాణ మిత్రుడు రాధాకృష్ణతో పది రోజులు సరదాగా గడపవచ్చు అనే ఉద్దేశంతో తిరుగు ప్రయాణానికి రిజర్వేషన్ లేకున్నా ప్రయాణానికి సిద్ధమయ్యాను. నేనూ, బోరే కలసే కదా వచ్చేది అని ఇద్దరికి కలిపి టిక్కెట్లు తీసికొన్నాను.

తిరుగుప్రయాణం 20 రోజుల తర్వాత కదా, అప్పటికి రిజర్వేషన్ కన్ఫరమ్ అవుతుంది అన్న ధైర్యంతో రైలెక్కాను.

దాదాపు 40 గంటలు, రెండు రాత్రులు ప్రయాణం చేసి తిరువనంతపురంలో దిగాము నేను, నా మిత్రుడు 'బోరే'. ఎ.సి. తరగతి కాబట్టి ఇంతసేపు ప్రయాణించినా మరియు చూడబోయేది కొత్త ప్రదేశం కాబట్టి పెద్దగా బడలిక అనిపించలేదు. మిత్రుడు రాధాకృష్ణ సాధారణ ఆహ్వానం వల్ల వున్న కాస్త బద్ధకం ఎగిరిపోయింది.

ఊరు చేరిన రోజు సాయంకాలం తిరుగు రిజర్వేషన్ గురించి కనుక్కోడానికి రాధాకృష్ణతో కలసి స్టేషనుకి వెళ్ళాము. అక్కడి నుంచి బొంబాయికి నరాసరి రైలు ఒకటే వుందిట. అందులో ఎ.సి. బెర్తుల కోటా ఆరేట. అందువల్ల వెయిటింగ్ లిస్టులో వున్న బెర్తులు కన్ఫరమ్ అవడం కష్టం అని కౌంటరు క్లర్కు చెప్పాడు.

44 గంటల ప్రయాణం రిజర్వేషన్ లేకుండా, అదీ భారతీయ రైల్వేవారి రైళ్ళలో – నిజంగా నరకం అనుభవించడమే కదా! ఎలా వెళ్ళాలా అని మథనపడుతూ హోటల్ రూమ్‌కి చేరుకున్నాము.

మర్నాడు ఆడిట్ కార్యక్రమం మొదలుపెట్టాం.

కాని మనస్సు పనిమీద లగ్నం అవడం లేదు. కష్టపడటం ఎవరికైనా ఇష్టం వుండదు కదా! తిరుగుప్రయాణం ఎలా చెయ్యాలా అనే

ఆలోచనే! సరే ఆఫీసులో వున్న మిగతావాళ్ళందరూ తలా ఒక సలహా చెప్పారు. వారు చెప్పినదానిననుసరించి తిరుగు ప్రయాణం మద్రాసు మీదుగా బొంబాయి చేరాలని నిర్ణయించుకున్నాము. సరే! ఆ రిజర్వేషన్ గూడ చేసేస్తే కదా మనసు కుదుటపడేది.

ఆ సాయంకాలమే మళ్ళీ స్టేషన్‌కి వెళ్ళి వయా మద్రాసు-బొంబాయికి టిక్కెట్లు రిజర్వు చేయించుకున్నాము. ఎ.సి. దొరకలేదు. సరే తప్పదు కదా, సెకండు క్లాసు - అదే స్లీపరు క్లాసులో.

ఈ హడావుడిలో బొంబాయిలో కొన్న తిరుగుప్రయాణపు టిక్కెట్టు ఎక్కడో పారేసుకున్నా. దీనిదుంప తెగ - అప్పటిదాకా నా జేబులో వున్నది ఎలా మాయం అయిందో మాయం అయింది. రూముకి తిరిగి వచ్చాక చూసుకున్నా - జేబులో టిక్కెట్టు లేదు. గుండె జారిపోయింది. కారణం టిక్కెట్టు ఇద్దరిదీ కలిపి 2500 రూపాయలు.

వెంటనే ఆటోలో స్టేషనుకి పరిగెత్తాము. అప్పటికి సమయం అవడం వల్ల రిజర్వేషన్ కాంప్లెక్స్ మూసివేశారు. ఉసూరుమంటూ రూముకి తిరిగి వచ్చాము. తెల్లవార్లూ నిద్రపోలేదు.

ప్రొద్దున ఏడుకే స్టేషన్‌కి చేరాము. అప్పటికే స్వీపర్లు చిమ్ముడు కార్యక్రమంలో వున్నారు. వాళ్ళతో మా రాధాకృష్ణ వచ్చీరాని మలయాళం మాట్లాడి, వాళ్ళకి మా ప్రాబ్లం చెప్పి, వాళ్ళని బ్రతిమాలి వాళ్ళు ఎత్తి పారబోయడానికి సిద్ధంగా వున్న చెత్తకుప్ప అంతా వెతికాము మా టిక్కెట్టు కోసం. ఏం లాభం లేదు.

కౌంటరు అతను వచ్చాక మా విషయం విన్నవించుకున్నాం. "కంప్యూటర్ రిజర్వేషన్ అవడం వల్ల టిక్కెట్టు ఎక్కడైనా కాన్సిల్ చెయ్యవచ్చు. అందువల్ల ఎవరూ ఈ పని చెయ్యకుండా బ్లాక్ చేస్తాము. మీరు అభ్యర్థన వ్రాసి ఇవ్వండి" అన్నాడు కౌంటరు అతను.

వెంటనే వ్రాసి ఇచ్చాం.

టిక్కెట్టు పోతే 25 శాతం మళ్ళీ డబ్బు చెల్లిస్తే 'డూప్లికేటు' టిక్కెట్టు ఇస్తారని ఎక్కడో చదివినట్లు గుర్తు. దీన్ని గురించి అడిగా.

"అది కేవలం రిజర్వేషన్ వున్న టిక్కెట్లకే. మీది వెయిటింగ్ లిస్టు కదా. లాభం లేదు."

చావు కబురు చల్లగా చెప్పాడు.

"ఎలారా దేముడా. ఒకటా, రెండా, 25 వందల రూపాయలు! వచ్చే టి.ఎ. కోసం ఆశపడి వస్తే ఇలా జరిగింది" మనసులో దిగాలుపడ్డా.

రోజూ ప్రొద్దునా, సాయంకాలం స్టేషను చుట్టూ తిరుగుతున్నాము ఎవరన్నా టిక్కెట్టు దొరికితే తిరిగి ఇస్తారనే ఆశతో.

ఆదివారం కన్యాకుమారి వెళ్ళాలి, ఇంకో సాయంకాలం కోవలంబీచ్‌కి వెళ్ళాలి - ఇలాంటి కార్యక్రమాలు వచ్చే ముందు ఎన్నో అనుకున్నా. ఏదీ లేకుండా మా పూర్తి విరామ సమయం స్టేషనుకి చక్కర్లు కొట్టడంతోనే సరిపోతోంది.

నాలుగోనాడు, కౌంటరు క్లర్కు "మీరు అదృష్టవంతులు. ఎవరో జాకబ్‌ట. తుంబా ఆఫీసులో పని చేస్తున్నాడుట. అతనికి మీ టిక్కెట్టు దొరికిందిట. టిక్కెట్టు తీసికొని వచ్చి స్టేషనులో ఇమ్మని చెప్పాను. అతని అడ్రసు కూడా వ్రాసుకున్నాను. అడ్రసు కాగితం మా సూపర్‌వైజరు బల్ల మీద పెట్టాను. చూడండి" అని చెప్పాడు.

అమ్మయ్యా, బ్రతుకుదేవుడా అనుకొని సూపరువైజరుగారి దగ్గరికి వెళ్ళి మా కథ అంతా వినిపించాం. తీరా సూపరువైజరు "నిన్న నేను డ్యూటీలో లేను. ఆ అడ్రసు పేపరు నేను చూడలేదే! " అన్నాడు.

మళ్ళా మా పరిస్థితి మొదటికి వచ్చింది. "ఆ జాకబ్ ఎవరు? టిక్కెట్టు దొరికితే స్టేషనులో ఇవ్వవచ్చు కదా! ఇంటికి పట్టుకెళ్ళడం దేనికి?" మాలో మేము తర్కించుకున్నాము.

"మనం ఇంటికి వెళితే ఎంతో కొంత డబ్బు తీసుకొని టిక్కెట్టు తిరిగి ఇవ్వాలని వాడి ఐడియానేమో!" అన్నాడు మా రాధాకృష్ణ.

"నేను దానికి రెడీయే! ఏ వందో, రెండొందలో వాడి ముఖాన కొట్టి నా టిక్కెట్టు తెచ్చుకుంటాను. కాని వాడి అడ్రసు లేదే!"

"బహుశ వాడి ఐడియా అదే అయ్యుంటుంది. అందుకే అడ్రసు కూడా తెలియజేశాడు మహానుభావుడు. కౌంటరు గుమాస్తా అజాగ్రత్తవల్ల ఆ అవకాశం కూడా జారిపోయింది."

ఆ కోపంలో కౌంటరు గుమాస్తాని ఢడామడా తెలుగులో తిట్టాను, వాడికి తెలుగు రాదు కదా అనే ధైర్యంతో.

"నీ అజాగ్రత్తకి నేనా బాధ్యుణ్ణి. పో పోవయ్యా" అని కౌంటరు గుమాస్తా చీదరించుకున్నాడు.

"చిన్న పొరపాటుకి ఎంత చులకనైపోయాను వీడికి. వీడి మీద పేపర్లో 'కౌంటరు క్లర్కు నిర్లక్ష్యం - రైల్వేవారి అసమర్థత' అని కంప్లైంట్ రాయాలని మనస్సులో అప్పటికి అప్పుడు ఓ నిర్ణయానికి వచ్చాను. ఆఫ్‌కోర్స్. ఇవన్నీ చేతగాని నా లాంటివాడి ఆలోచనలు.

ఇంతలో రాధాకృష్ణ "ఓ ఐడియా తట్టింది గురూ! మన తెలుగు మిత్రుడు శాస్త్రి తుంబాలో పని చేస్తున్నాడు. అతనికి చెబ్దాం, జాకబ్ గురించి వాకబు చేయమని."

"సరే నాయనా. ఏదో ఒకటి చెయ్యి" అన్నాను నేను.

తర్వాత రాధాకృష్ణ శాస్త్రిగారికి ఫోను చేసి విషయం చెప్పాడు.

"ఆ తుంబా ఆఫీసును వి.ఎస్.ఎస్.సి. అంటారుట. అందులో దాదాపు ఆరు వేల మంది పనిచేస్తారుట. కేరళలో జాకబ్ అనేది సర్వసాధారణమైన పేరుట. శాస్త్రికి తెలిసినవాళ్ళే పది మంది జాకబ్‌లు వున్నారుట. అందులో ఏ జాకబ్‌కి మా టిక్కెట్టు దొరికిందో కనుక్కోవడం ఎట్లా? " ఇది శాస్త్రి చెప్పిన సందేశం.

"ఇప్పుడు ఆ జాకబ్ మహానుభావుడిని పట్టుకోవడం ఓ యజ్ఞం. బహుశా జేమ్సుబాండ్‌కి అప్పచెప్పలేమో ఈ పని" రాధాకృష్ణ జోక్ వేశాడు.

మర్నాడు నేను, రాధాకృష్ణ శలవు పెట్టి వి.ఎస్.ఎస్.సి. ఆఫీసుకి వెళ్ళాము. అది ఊరికి కొంచెం దూరంగా వుంది.

మేము వెళ్ళేటప్పటికే శాస్త్రిగారు స్టాఫ్ పట్టిక తెప్పించి దాదాపు 20 మంది జాకబ్ పేరు వున్నవాళ్ళతో ఇంటర్‌కామ్‌లో మాట్లాడారు. ఇంకో 15 మంది వున్నారుట. మేము వెళ్ళిన తర్వాత పాపం ఓపిగ్గా ఓ పది మందితో మాట్లాడారు. మిగిలిన ఐదుగురు శలవులో వున్నారుట. ఎవరూ టిక్కెట్టు దొరికిందని చెప్పలేదు.

✽

ఇంక వారంలోకి వచ్చింది మా ప్రయాణం. రోజూ ప్రొద్దున, సాయంకాలం వేరే వ్యాపకం లేకుండా రిజర్వేషను కౌంటరు దగ్గరే మా కాపురం. కౌంటరు క్లర్కులందరూ మమ్మల్ని గుర్తుపట్టి విష్ చేస్తున్నారు. ఆ జాకబ్ నుంచి మరలా ఫోన్ లేదు. మనిషి ఆచూకీ లేదు. శాస్త్రిగారి ప్రయత్నాలు గూడా వృథా అయ్యాయి. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా మిస్టరీ సృష్టిస్తున్న "మిస్టర్ జాకబ్" కోసం మేము వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తూ పది గావులు కాస్తున్నాము.



మా ఈ ప్రయత్నం కూడా వృథా అయింది.

కలవులో వున్నవాళ్ళని మర్నాడు కనుక్కోగలనని శాస్త్రిగారు హామీ ఇచ్చారు. నవ్వుతూ వుంటే చివరలో

"అన్నట్లు మా ఆఫీసు ఈ ఊళ్ళోనే ఇంకో రెండు చోట్ల వుంది. మీక్కావలసిన జాకబ్ అక్కడ వుండవచ్చేమో" అన్నారు.

మళ్ళీ నా గుండెలు జారిపోయాయి. "ఇదేదో మిస్టరీలాగా వుంది. పోయిన జన్మలో నేను వాడికేదో అపకారం చేసి వున్నానేమో, ఈ జన్మలో ఈ విధంగా అదృశ్యరూపంలో నన్ను శిక్షిస్తున్నాడేమో" అన్నాను.

ఇక టిక్కెట్టు దొరకనట్లే. ఆశ వదులుకున్నాము.

ఇంక వారంలోకి వచ్చింది మా ప్రయాణం. రోజూ ప్రొద్దున, సాయంకాలం వేరే వ్యాపకం లేకుండా రిజర్వేషను కౌంటరు దగ్గరే మా కాపురం. కౌంటరు క్లర్కులందరూ మమ్మల్ని గుర్తుపట్టి విష్ చేస్తున్నారు.

ఆ జాకబ్ నుంచి మరలా ఫోన్ లేదు. మనిషి ఆచూకీ లేదు.

శాస్త్రిగారి ప్రయత్నాలు గూడా వృథా అయ్యాయి.

అయినా పట్టువదలని విక్రమార్కుడిలా మిస్టరీ సృష్టిస్తున్న "మిస్టర్ జాకబ్" కోసం మేము వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తూ పడిగాపులు కాస్తున్నాము.

"ఏ తీరుగ నను దయచూచెదవో
మహానుభావా! జాకబ్బా"

అంటూ మనసులో భగవన్నామస్మరణ బదులు జాకబ్బు స్మరణతో కాలక్షేపం చేశాము వారం రోజులు.

మా ఆడిట్ అయిందనిపించాము. అదే రోజు సాయంకాలం మద్రాసు బండికి బయలుదేరాము. తిరువనంతపురం నుంచి బొంబాయికి నరాసరి వెళ్ళే రైలు మరుసటి రోజు ప్రొద్దున అవడం వల్ల కనీసం రైలు బయలుదేరేటప్పటికైనా 'మిస్టరీ జాకబ్' మిస్టరీ విడగొడతాడేమో, చూద్దాం అంటే వీలుకాలేదు.

"నేను చూసుకుంటా గురూ! కనిపిస్తే ముక్కలు విరగ్గొట్టి పోలీసులకి అప్పగిస్తా. వర్రీ అవ్వద్దు" అని రాధాకృష్ణ ధైర్యం చెప్పాడు.

2500 రూపాయల నష్టంతో, 48 గంటలు స్లీపరు క్లాసులో ప్రయాణం చేసి తిరిగి బొంబాయి చేరుకున్నాము. టిక్కెట్టు నేను పోగొట్టుకున్నాను కాబట్టి బ్యాంకులో తీసుకొన్న అడ్వాన్సు 2500 రూపాయలు తిరిగి కట్టేశాను, మనస్సులో మిస్టరీ జాకబ్‌ను తిట్టుకుంటూ.

ఓ వారం తర్వాత నాకు ఉత్తరం వచ్చింది. పంపిన అడ్రసు జె. మాథ్యూ, త్రిపుణతర, కొచ్చిన్ అని వుంది. "ఎవరా ఈ అజ్ఞాత వ్యక్తి" అని ఆసక్తితో ఉత్తరం చదివాను.

శ్రీ రావుజీ,

నమస్తే, నన్ను మీరు వెధవ, దౌర్భాగ్యుడు అని వెయ్యిసార్లు తిట్టుకొని వుంటారు. శాపనార్థాలు పెట్టి వుంటారు. జరిగిన దానికి నేను చాలా విచారపడుతున్నాను. మీరు స్టేషనులో పారేసుకున్న టిక్కెట్టు మా మిత్రుడికి దొరికింది. అతను మర్నాడు నాకు చూపించి కొంచెం ఏడిపించి టిక్కెట్టు తిరిగి ఇద్దామన్నాడు. కాని నేను అతడ్ని మందలించాను. "ఎ.పి. టిక్కెట్టు సాధారణంగా ఆఫీసు టూరు మీద వచ్చేవాళ్ళే కొనిపెట్టుకొంటారు. మనలాంటి మరో చిన్న ప్రభుత్వ ఆఫీసరు అయి వుంటాడు టిక్కెట్టు పోగొట్టుకున్నవాడు. అందువల్ల అతని ఉసురు మనకి తగలవద్దు" అని చెప్పి నేను వెంటనే స్టేషనుకి ఆఫీసు నుంచి ఫోను చేశాను. అదే సాయంకాలం ఆఫీసు నుంచి నరాసరి స్టేషనుకి వచ్చి టిక్కెట్టు వాపసు చేద్దామనుకున్నాను. అనుకోకుండా ఆ మధ్యాహ్నం నాకు ఇంటి దగ్గర నుంచి మా అమ్మకి సీరియస్‌గా వుందని ఫోను రావడంతో నేను అదే రోజు వెంటనే కొచ్చిన్ వచ్చాను. అందువల్ల టిక్కెట్టు తిరిగి ఇవ్వడం వీలుకాలేదు. కనీసం మీ తిరుగుప్రయాణం రోజుకన్నా తిరువనంతపురం తిరిగివచ్చి టిక్కెట్టు స్టేషనులో ఇవ్వాలని సర్వప్రయత్నం చేశాను. కాని నా దురదృష్టం కొద్దీ నా తల్లి అదే రోజు మరణించింది. ఇంత అయినా, టిక్కెట్టు సమయంలో ఇవ్వకపోతే డబ్బు వాపసు రాదన్న ఉద్దేశంతో అదే రోజు కొచ్చిన్ స్టేషన్‌కి వెళ్ళి జరిగింది వివరించి టిక్కెట్టు తిరిగి ఇచ్చాను. బహుశ ఈపాటికి మీకు రైల్వేవారి దగ్గర నుంచి డబ్బు వచ్చి వుంటుంది. జరిగిన దానికి నన్ను క్షమిస్తారని ఆశిస్తున్నాను. శెలవు నుంచి తిరిగి వచ్చాక ఆఫీసులో తెలిసింది మీరు మా ఆఫీసుకి వచ్చి నన్ను కలవడానికి ప్రయత్నించినట్టు. శాస్త్రిగారి ద్వారా మీ అడ్రసు సంపాదించాను. అన్నట్లు నా పూర్తిపేరు 'జాకబ్ మాథ్యూ'. అయినా మాథ్యూగానే ఆఫీసులో నేనందరికీ తెలుసు. ఈ కారణం వల్ల మీరు 'జాకబ్' గురించి అన్వేషించినపుడు, నేను ఆఫీసులో వుండి వున్నా మీకు దొరికేవాడిని కాదు. ఈ అజ్ఞాత మిత్రుడు తెలియక చేసిన తప్పుకి మనస్ఫూర్తిగా క్షమిస్తారని ఆశిస్తున్నాను. మన ఈ అదృశ్య పరిచయాన్ని ఇలాగే కొనసాగిద్దాం. ఏమంటారు? మీ విశేషాలతో తరచూ ఉత్తరాలు వ్రాస్తారని ఆశిస్తూ...

శలవ్.

ఆత్మీయుడు

జె.(జాకబ్) మాథ్యూ

ఈ 'పరోక్షంలో పరోపకారి'ని గురించి ఎంత తప్పుగా ఊహించాను. టిక్కెట్టు ఇవ్వకుండా బ్లాక్‌మెయిల్ చెయ్యాలని, డబ్బు గుంజడానికే ఇలా చేసివుంటాడని ఇలా ఎన్నో అనుకున్నాను. కాని తన తల్లి మరణించిన రోజునే ఎవరో తెలియని అజ్ఞాత వ్యక్తి నష్టపోతాడని, స్టేషనుకి వెళ్ళి టిక్కెట్టు ఇచ్చాడంటే, నిజంగా అతనిది ఎంత గొప్ప వ్యక్తిత్వం? ఈ కలికాలంలో కూడా ఇలాంటి మంచివాళ్ళుంటారా అని ఆశ్చర్యపోయాను.

మర్నాడు రాధాకృష్ణకి ఈ విషయాలన్నీ వివరంగా వ్రాస్తూ 'పరోక్షంలో పరోపకారి' ఆత్మీయుడు జాకబ్‌ని కలిసి నా కృతజ్ఞతలు స్వయంగా అందజెయ్యమని వ్రాశాను.

నేను కూడా అతనికి జవాబు వ్రాసే ప్రయత్నంలో వున్నాను.

బహుశా మా రాధాకృష్ణ ఈపాటికి మిస్టరీ జాకబ్ సారీ జె.మాథ్యూ ఎలియాస్ "పరోక్షంలో పరోపకారి"ని కలిసివుంటాడు.

ఈ హడావుడిలో బొంబాయిలో కొన్న తిరుగుప్రయాణపు టిక్కెట్టు ఎక్కడో పారేసుకున్నా. దీనిదుంపతెగ – అప్పటిదాకా నా జేబులో వున్నది ఎలా మాయం అయిందో మాయం అయింది. రూమ్‌కి తిరిగి వచ్చాక చూసుకున్నా – జేబులో టిక్కెట్టు లేదు. గుండె జారిపోయింది. కారణం టిక్కెట్టు ఇద్దరిదీ కలిపి 2500 రూపాయలు. వెంటనే ఆటోలో స్టేషన్‌కి పరిగెత్తాము. అప్పటికి సమయం అవడం వల్ల రిజర్వేషన్ కాంప్లెక్స్ మూసివేశారు. ఉసూరుమంటూ రూముకి తిరిగివచ్చాము. తెల్లవార్లూ నిద్రపోలేదు.



# విజ్ఞప్తి

తెలుగు సృజనాత్మక కల్పనా సాహిత్య స్రష్టల్లో రాచకొండ విశ్వనాథశాస్త్రి గారి బాణీ ఎంత ఉత్కృష్టమైనదో ఎంత ప్రత్యేకమైనదో వివరించి చెప్పనవసరంలేదు నలభై రెండేళ్ల కిందట ఆయన రాసిన "అల్పజీవి" నవల మొదలుకొని కిందటేడు వచ్చిన "ఇల్లు" నవల వరకు ఆయన నవలలు, కథలు విశాఖమండలం ప్రజల సామాజిక చరిత్ర చెప్పే దస్తావేజులుగా నిలిచాయి. అల్పాక్షరాలలో అనల్పార్థాలు పొదుగుతూ; ఉపమలతో, కవిత్వ బలంతో: జీవనవేద-జీవుని వేదనా వ్యక్తీకరణలతో సాగిన ఆ మహా రచనా విధానం అనితర సాధ్యంగా వాసికెక్కింది.

నన్నయభట్టునుండి నేటివరకు కాల ప్రవాహంలో కలిసిపోయి చిరంజీవులయిన లక్షలాది మంది తెలుగు కవుల్లో రచయితల్లో ఎవరి మృతిపట్లా రానంత స్పందన, సానుభూతి. ఆవేదన-రాచకొండ విశ్వనాథశాస్త్రి దివంగతులైనప్పుడు వచ్చిన సంగతి తెలుగు సాహిత్య చరిత్రలోనే ఒక గొప్పన-ఘటనగా పేర్కొనవచ్చు. అవి వార్తలా, వ్యాఖ్యలా, శ్రద్ధాంజలులా, సంపాదకీయాలా-ఆ వెల్లువ అక్షరాల జీవనది అయింది. ఆయన దివంగతులైన అనంతరం సభాముఖంగానూ పత్రికా ముఖంగానూ వ్యక్తమైన శ్రద్ధాంజలీ శకలాల నన్నిటిని "రావిశాస్త్రికి నివాళి" అనేపేరిట పుస్తక రూపంలో వెలువరించాలని జ్యేష్ఠ లిటరరీ ట్రస్టు సంకల్పించింది. క్రౌన్ 1/4 సైజులో సుమారు 100 పేజీలు కాగల ఈ పుస్తకంలో; రావిశాస్త్రిగారితో పాఠకులు, అభిమానులు, మిత్రులు, రచయితలు, సహాధ్యాయులు, సంపాదకులు, కుటుంబసభ్యులు మొదలైన వారిలో కొందరు తీయించుకున్న ఫోటోలు యాభై కిపైగా ఉంటాయి, భారతదేశంలోనూ ఖండాంతరాలలోనూ ఉన్న రావిశాస్త్రిగారి అభిమానులు ప్రతి ఒక్కరు దాచుకోవలసిన రీతిలో రూపొందే ఈ స్మారక సంచిక 2000 కాపీలు వేసి వారి 73వ జన్మదినం (30-7-1994) నాడు విశాఖపట్నంలో జరిగే ఒక ప్రత్యేక సభలో విడుదల చేయాలని జ్యేష్ఠ లిటరరీ ట్రస్టు సంకల్పం

ఈ స్మారక సంచిక (రావిశాస్త్రి మెమోరియల్ సావనీర్-1994) లో చేర్చడానికి మీ సంస్థ తరపున ఒక (వ్యాపార) ప్రకటన దయచేసి ఈ మహత్కార్యానికి ఆర్థికమైన తోడ్పాటు అందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము

**చెక్కులు. డ్రాఫ్టులు "జ్యేష్ఠ లిటరరీ ట్రస్టు" పేరిట తీసుకోవచ్చును. ఫోను : 535550**

**భరాగో. 1, అర్జున్ ఎపార్ట్‌మెంట్స్ • ఇసకతోట • విశాఖపట్నం-530 022**


KAVISAMRAT

**VISWANADHA SATYANARAYANA CENTENARY CELEBRATIONS**




31-3-7, Maruti Nagar
VIAYAWADA - 520 004
Andhra Pradesh
Phone: 0866-431378

1. To erect a life size bronze statute of Viswanadha in a prominent place in the city.
2. To approach the Government of India for releasing a stamp in honour of the renowned poet of Andhra.
3. To take steps to establish Viswanadha Vijnana Kendra, a research and documentation centre in Vijayawada.
4. To arrange celebrations all over the State through the cultural and literary organisations of those places.
5. To publish a Souvenir, including in it rare and unpublished articles and photographs and other things of interest.
6. To undertake any other activity as decided upon by the celebrations committee from time to time.


## చేదు నిజం

చేదు నిజం – చేదు నిజం
వెన్నెల పందిట్లో
అనుభవాల లోగిలిలో
ఆనందం పండించి
సంతృప్తిని వెలిగించి
బతుకే కమ్మని కలగా
ఊహించిన ఆ క్షణమే
విషాదమేఘం గర్జించింది
పడగవిప్పిన విషనాగు
ఘూత్కారం చేసింది
మమత శూన్యమై
అనురాగం అల్లల్లాడగ
మాతృహృదయమే క్షోభించింది.
ఏదేదీ న్యాయం, ఇదేమి కాలమని,
మనస్సు మనస్సునే ప్రశ్నించింది
నింగికెగసిన మనస్సు నేలతాకింది.

ఏమిటీ నిర్వేదం
ఎందుకీ పరితాపం
స్ఫటికంలాంటి స్వచ్ఛతతో
వెన్నెల్లాంటి మనస్సుతో
కన్నబిడ్డల యశస్సుకోరి
దివ్యమైన భవిష్యన్మందిరం నిర్మించి
ఆదర్శం పండించి
దేశప్రగతికే పునాదివేసి
సమాజభవనానికి చక్కని
తోరణాలు కట్టాలని,
కనులుపండువగ
మది నిండారగ వీక్షించాలని దీవించి
కనులు తెరిస్తే కల కరిగింది.
పచ్చినిజం కనులముందు సాక్షాత్కరించింది.

పసివాడనుకొన్న తనయుడే
వాక్రుచ్చిన వాడి బాణాలు
గుండెల్లో దిగబడ్డాయి
విలవిల్లాడిన మాతృహృదయం
బాధతో మూల్గింది.
ఆవేదని కన్నీరై వర్షంగా మారింది.
ఆలోచన తడబాటుగ
ఇటూ అటూ కదిలింది.

తరం మారింది
విలువ మారింది
కన్నతల్లి మనసు మారకపోయినా
తనయులు ఊహాకందని ఎత్తు ఎదుగుతే
అడ్డాలనాటి బిడ్డలు గడ్డాలనాడా?
అన్నభావంతో మనస్సు ఛిద్రమౌతున్నది.

అందుకే నా ఆశలరథం మళ్ళిస్తాను
నా బతుకు పయనం మారుస్తాను
చిరిగిపోయిన మనసుముక్కల్ని కుట్టుకొని
సాయంకోరే ఆర్తులకు నా చేయందిస్తాను
లాలిస్తాను, కన్నతల్లినై చాటుతాను మానవసేవే నా దివ్యపథమని

—డా. వకుళాభరణం లలిత
*Hyderabad, AP*

# జాషువా ఫౌండేషన్

శ్రీనివాస అపార్టుమెంటు, 8-3-977/9/ఎఫ్ 1
శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్.-500 873

విశ్వజనీనత, మానవత కరుణ, జీవకారుణ్యం తన కవితాత్మగా నింపుకున్న పద్మభూషణ జాషువా పేర "జాషువా ఫౌండేషన్" సంస్థాపించబడింది. ఆశించిన లక్ష్యసిద్ధికై జాతీయ స్థాయిలో వున్న ఈ సంస్థ ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయల అవార్డును భారతీయ భాషలలోని ఒక ఉత్తమ కవిత్వానికి అందించాలనేది కాంక్ష–

1995 సెప్టెంబరు జాషువా శతజయంతి ఉత్సవంలో ప్రథమ అవార్డును బహుకరించాలనే సంకల్పం. ఆనాటినుంచీ యీ 'అవార్డు' సంభవామి వార్షికే, వార్షికే.

**సంస్థ మరి కొన్ని లక్ష్యాలు :**

1. జాషువా సాహిత్యం విస్తృత ప్రచారం అనువాదం, ప్రచురణ.
2. ఇతర ఉత్తమసాహిత్య ప్రచురణలు
3. యువకవులను శిష్టసాహిత్య రచనలకై ప్రోత్సాహం.
4. సాహిత్య సభల నిర్వహణ.
5. ఉత్తమ సాహిత్య ప్రమాణాలతో సాహిత్య సంచిక ప్రచురణ
6. యావద్భారత దేశంలోనికవుల, రచయితల జీవి (ప్రసిద్ధులైన వారి)తాలు, సాహిత్యం సేకరణ.
7. సాహిత్య గ్రంధాలయ స్థాపన.
8. సాహిత్య పరిశోధనా కేంద్రస్థాపన.
9. కవనవనం .........(ఒక ఆశ్రమం, కవులు, రచయితలు కొంతకాలం విశ్రాంతిగా వుండి రచనలు చేసుకోగల ఒక స్థలం)

**For further Information**

BALARAM AKKINENI
Convenor
Joshua Foundation
Saphire-106, Amruta Hills
Panjagutta, Hyderabad
Phone : 211750

HEMALATA LAVANAM
Managing Trustee
Joshua Foundation
Benz Circle, VIJAYAWADA-6
Phones : 475213 & 472330

## TRANQUILITY

I am Tranquility,
I am a drifting, omnipotent, entity.
I am everything and anything,
I am the feeling of calmness,
I am all-powerful
I walk on the Threads,
that the Tapestry of Life is made of,
I look through compassion and sympathy
and hear through kindness and pity
I thrive on the goodness of a soul,
I am a living, breathing part of any good person

**- Prashant A. Tumuluri, 15 yrs.**
*Columbus, OH*

తెలుగు కళాసమితి మ్యాజర్సీ-రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారికి కార్టున్ల పోటీలో
బహుమతి పొందిన కార్టూన్




## మనలో మాట

మనుషుల వాడుకపదాలు కొన్ని
పెదాల పలుకులుగానే ఉన్నాయ్!
పలికేమనిషి మనసు ఒప్పదుకానీ,
పరిపాటిగా పెదాలు పలుకకమానవు!

అందరూ ఒకలాగేనని అనలేము, గానీ,
ఎంతోకొంతందరూ ఈదారిన పోయేవారే
అందుబాటును బట్టి, పొందిక సమకూర్చుకొని,
అందంగా మాట్లేడేందుకు అందరూ శ్రమిస్తారు!

నోరడుగుతుంది, 'బాగున్నారా?' యని;
మనసు మననచేస్తుంది, 'మనకెందుక'ని!

నోరు వంత పలుకుతుంది, 'మంచిపని చేశారం'టూ;
మనసు పంతమాడుతుంది, 'వంచి విషయం రాబట్టాలా' యంటూ!

నోరు ఓదారుస్తుంది, 'అయ్యో పాపమం'టూ;
మనసు వింతగా వెక్కిరిస్తుంది 'చేసుకున్నంతే చెందుతావం'టూ!

నోరంటూనే వుంటుంది, 'నా ఉద్దేశమది కాదం'టూ;
మనసు గుర్తుచేస్తుంది, 'కాదన్నదేగదా, అసలుద్దేశమం'టూ!

నోరు విసిరేస్తూంటుంది, 'వేలకువేల థాంక్సం'టూ;
మనసు విసుగుపడుతుంది, 'వీసం సాయానికి వెయ్యిపొగడ్తలెందుకం'టూ

నోరు పొగడుతూంటుంది, 'మీరు గొప్పవారం'టూ;
మనసు తెగడుతూంటుంది, 'తప్పులతడికా మనిషం'టూ!

నోరు పంచుకుంటుంది, పరుల సంతోషాన్ని;
మనసు గింజుకుంటుంది, తనసొమ్మేదో తగ్గినట్లు!

నోరు వాగుతుంటుంది, నవీనతలోగల నకిలీతనంగూర్చి;
మనసు జోగుతూంటుంది, 'నవీనతే నా చుట్టమం'టూ!

నోరు చెప్తూంటుంది, 'నీకోసంగాబట్టే చేస్తున్నానం'టూ;
మనసు మంతనమాడుతుంది, 'బోళావాళ్లనెలా బోల్తాకొట్టాలం'టూ!

నోరుచ్చరిస్తూంటుంది, సంఘంసేవ గురించి;
మనసు మచ్చరిస్తూంటుంది, 'పంఖాభ్యుదయం' త్రోవగురించి!

నోరు ఒప్పుకుంటుంది, 'తప్పైపోయిందం'టూ;
మనసు చెప్పుకుంటుంది, 'నాదేం తప్పుకాదం'టూ!

నోరు నిర్వచిస్తుంది, నీతీనిజాయితీల గురించి;
మనసు నవ్వుకొంటుంది, నేతిబీరలో నెయ్యినిదలచి!

పెదాలపలుకులకీ, ఎదలకులుకులకీ,
ఎంత తేడావున్నదో, వింతకదా, మన
మానవ ప్రవృత్తుల రంతులూ, తంతులూ!
ఆంగికం ఆంతర్యాలకున్న అంతరాల గంతులూ!

---

పంఖాభ్యుదయం: Fanfare; రంతులు: ఆటలు
ఆంగికం: అభినయం; ఆంతర్యం: మనసు;
అంతరం: నడుమ, మధ్య; ప్రవృత్తులు: నడవడికలు

—ప్రసాద్ వి. తూములూరి
*Columbus, OH*

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available



Full Color • High Quality • Budget Based

**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*





**ACCU-PRINTS, Inc.**

(609) 627-2228


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last / First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last / First

______________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________ No. / Street

______________________ City / State/Zip Code

PHONE: ______________________ Home / Office

OCCUPATION: ______________________ Member's / Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

______________________

# మెఱపులు: జ్ఞానం, అనుభవం

వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

ఈ మధ్య నా చెల్లెలొకర్తె నన్ను ఓదార్చుతూ, తాను ఇటీవల సంపాదిస్తున్న గీతా తాత్పర్యంనుండి, రామకృష్ణమఠంలో అప్పుడప్పుడు తాను వింటున్న... ఆనందస్వామివారి గీతాభాష్యంనుండి, కొన్ని విశేషాలు తన ఉత్తరంలో ఇమిడ్చి, ' ఉత్తరమంతా నింపాను అన్నయ్యా' అని చివరివాక్యం వ్రాసింది. ఆ ఉత్తరం నాకు ఎంతో ముచ్చట కూర్చటమే కాక, అనుక్షణం నాలో ఏదో జిజ్ఞాసపూర్వకమైన అలజడి కల్గించింది. నాలో ఎన్నాళ్ళుగానో సలపరిస్తున్న భావాలకు ఒక ఆకారం చిత్రించటం మొదలుపెట్టింది.

మనిషికి జ్ఞానం ముఖ్యం. చాలావిధాలుగా అత్యవసరం. దైనందిన జీవితంలోను, వృత్తి కార్యకలాపంలోను దానికి గల ప్రాముఖ్యం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అయితే, అది ప్రధానంగా ఐహికసందర్భానికి కాలసిన విజ్ఞత. ఇక్కడ మనం ప్రసంగించేది మఱొకపాయలోని జ్ఞానం గుఱించి: అది మానవత్వానికి, ఆధ్యాత్మిక సంప్రదాయానికి, ఐహిక–ఆధ్యాత్మిక సంబంధాలకు చెందినది. ఇవి పెద్దపదాలేకాని, వీటి సాధారణార్థం చాలామందికి తెలుసు. ఒక స్వల్ప ఉదాహరణ: శివుడి ఆజ్ఞలేనిదే చీమకూడ కుట్టదన్న సామెతలో మన ఆలోచనకు స్పష్టంగా తట్టని ఆంతర్యం ఏదో ఉంది. అది ఒకవిధంగా ప్రతి మానవుడు సాధారణంగా విశ్వసించే ఒ జ్ఞానవిశేషం.

ఉదాహరణలను ప్రవచించి చూస్తే, జ్ఞానం అన్నపదం ఎన్నోవిధాల మనకు అవగాహన అవుతుంది. 'నీ ధర్మం, కర్తవ్యం, నీవు నిర్వర్తించు' అన్న భగవద్గీతాబోధ అర్జునుడి దగ్గఱనుండి, మనదాకా అందఱకు తెలిసినదే. అయితే అర్జునుడికి చాలవఱకు అర్థంకాలేదు. అందుకే పాపం శ్రీ కృష్ణపరమాత్మ అంత శ్రమపడి, గీత చెప్పాడు. అందులో ఇమిడివున్న తాత్పర్యం ఏమా అని మనం ప్రతిదినం తర్కించుకుంటున్నాము. భాష్యంమీద భాష్యం వ్రాయబడుతోంది; ఉపన్యాసంమీద ఉపన్యాసం చేయబడుతోంది. పండితులు అనిపించుకోదలచిన ప్రతివారు తమ రచనలలో, ఉపన్యాసాలలో ఒకటో రెండో గీతావాక్యాలను జొనపటం పరిపాటి అయింది.

'నీ కర్తవ్యం నీవు నిర్వర్తించు' అన్న వాక్యంలో అర్థంకాని ఇబ్బంది ఏముంది? అందులోని అంతరార్థం సంపూర్ణంగా గ్రహించటంలో ఉన్నది కొంత కష్టం! కర్తవ్యం బోధించిన శ్రీకృష్ణుడు అంతటితో ఊరుకోక, 'ప్రతిఫలం కోరకుండా నిర్వర్తించు' అని ఒక చిన్నపేచీ పెట్టాడు. ఇదికూడ మాటల లెక్కన, నిఘంటువు దృష్ట్యా అర్థంకాని వాక్యం కానేకాదు. కాని 'జ్ఞాన'దృష్ట్యా ఇది తేలిక అయిన వాక్యం కాదు. రుక్మిణి వేసిన తులసిదళం పదునాలుగులోకాల ప్రభువుకన్న బరువయినట్లు, ఇదికూడ తులలేని బరువుగల పదసంచయం.

ఎందుకూ: అర్జునుడిపరంగానే ఆలోచించుదాం. తను బంధువులమీద తాతమీద బాణంవేయలేక వణికే పరిస్థితిలో, 'అది నీ కర్తవ్యం' అని శ్రీకృష్ణుడు బోధించాడు. అలా చేయనిదే జయందక్కదు. అయితే, జయం అర్థించి కర్తవ్యం చేయటం నిష్కామకర్మకాదు. ఈ రెండు వ్యతిరేకాంశాలను సమన్వయం చేయటం ఎలా? ఇందులో ఉన్నది జ్ఞానం అన్నమాటకు నిజమైన అర్థం.

ఒక సూక్ష్మమైన సమర్థన: ' నీ కర్తవ్యం నీవు చెయ్యి, ఫలితం నాకు వదులు'మని కృష్ణుడు అంటాడు. కోరినఫలితం అందుతుందా అన్న ప్రశ్నకు తేలిక అయిన సమాధానం లేదు. (అలా అయితే దుర్యోధనుడు కూడ అలాగే చేయవచ్చుగదా.) ఈ విధమైన ప్రశ్నలను వేసుకుంటూ సమాధానం అర్థించటం జ్ఞానార్జనయొక్క లక్షణం, లక్ష్యం కూడ.

ఇక్కడ రెండు చిన్నప్రశ్నలు సూచిస్తాను. తెలివితేటలకొలది, తార్కికచాతుర్యం కొలది, పాండిత్య బాహుళ్యం కొలది, జ్ఞానం ఎక్కువవుతుంది. అది అందఱకు సాధ్యంకాదు. మొదటిప్రశ్న: జ్ఞానం సమృద్ధిగా సంపాదిస్తే చాలునా? రెండవప్రశ్న: ఈ తీరున జ్ఞానం అధికంగా సంపాదించలేకపోతే, జ్ఞానం పేర్కొనే శ్రేయస్సులు మనిషికి దక్కవా?

ఈ ప్రశ్నల సందర్భంగా 'అనుభవం' అన్నపదం ప్రవేశపెడతాను. అన్నీ తెలిసి ఉండటం ఒకవంతు, ఒకటైన సద్విశేషం అనుభవంలో పెట్టుకోనటం ఒకవంతు. ఈ దృష్ట్యా జ్ఞానాధిక్యము ఎంత వాంఛనీయమైనా, అనుభవం అంతకన్న ఉత్కృష్టం.

పైన చెప్పిన ఉదాహరణను తిరిగి చర్చించుదాం. ' నీ కర్తవ్యం నీవు నిర్వర్తించు' అన్న సూత్రం సంస్కృతశ్లోకయోగ్యంగా తెలిసినవారిలో ఎందఱు అనుభవంలో పాటిస్తున్నారు?'ప్రతిఫలం కోరకుండా' అన్న ముక్తాయింపుతో. తిరుపతి వెంకన్నకు ముడిపెం చెల్లించి తమకోర్కెలు పండించుకోదలచినవారిని గూర్చి ఏమనుకోవాలి?

మనం జ్ఞానం అనుకుంటున్న (ఉదాహరణకు) గీతావాఖ్యానం తెలియని కన్నప్పకథ తీసుకోండి. భగవంతుడికి తన్ను తాను అర్పించుకొన్నాడు. (శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పినదికూడ యిదే.) అంతకన్న అతనికి పాండిత్యంగాని జ్ఞానంగాని లేదు. శివలింగంమీద కాలుపెట్టి – గుర్తుకోసం – తన కన్నులు పెరకి భగవంతునికి అర్పించాడు. కన్నప్ప జ్ఞాననిధికాదు, అనుభవైక్యయోగ్యుడు.

మఱొక ప్రఖ్యాత ఉదాహరణ కావాలంటే బుద్ధునివైపు తిరగండి. ఉత్తమ జీవనపథం అనుభవంలో ఇమిడ్చిన మహాత్ముడతడు.

జ్ఞానాన్వేషణ ఎంతోమంచిది. అంతకన్న ఉత్తమమైనది ఏ స్వల్పంగానైనా సత్ప్రవర్తనను అనుభవంలో ఇముడ్చుకొనటం.

మఱొకమాట: అనుభవం కేవలం ఆచరణ మాత్రమేకాదు, అంతకు మించినది. ఆస్తికులలో, పూజలు, వ్రతాలు చేయనివారు అరుదు. ఇవి ఆచరణకు ఉదాహరణలు. ఆ ఆచరణలో నిశ్చయంగా, అంతరాత్మ సాక్షిగా, భగవంతుడనే విశ్వశ్రేయస్సుమీద మనకు కలిగిన మనోభావం అనుభవం. ఈ అనుభవం పరమయోగ్యమైన ధ్యేయం. ఇది జ్ఞానప్రబోధకమైన గ్రంథాలవల్ల, భాష్యాలవల్ల కొంతవఱకు నిగ్గుతేరుతుంది కాని, ప్రధానంగా మనస్సు హృదయం నిర్మలమై అనేకరూపాలలో తొలకరించే స్వార్థానికి నిష్కామకర్మ అనే సంకెళ్లువేయడంలో ఉంటుంది. ఇది, అనగా అనుభవం, ప్రతివ్యక్తికి ప్రత్యేకం, అందుకే బుద్ధుడినుండి కన్నప్పదాకా అనుభవసిద్ధిపొందిన వైవిధ్యం మనకు గోచరిస్తుంది.

ఒకసారి డి.యస్. రెడ్డిగారు ఉస్మానియా విద్యార్థులనుద్దేశించి అన్న మాట గుర్తు వస్తుంది. ఏ మంచిపనికైనా చందావేసే సందర్భంలో:' మీరు ఇచ్చే డబ్బు మీ తల్లిదండ్రులు ఇచ్చేది. ఒకపూట భోజనం మాని ఆ పొదుపుసొమ్ము సమర్పించండి' అని. అది వారు సత్కార్యం అనుభవించి ఆచరించటం అవుతుంది.

ఈ మెఱపుకు సమాప్తి తళుకు ఏమంటే: 'మంచి' అనుభవంలో స్వంతం చేసికోటం అత్యుత్తమము అని. 'మంచి అన్నది పెంచుమన్నా' అన్న గురజాడవారి హుంకారం గుర్తు తెచ్చుకోండి.

## వందేమాతరం

అందుకో పిలుపు గొంతు శృతి కలుపు వందేమాతరం
చేయి కలగలుపు నీదే తుదిగెలుపు వందేమాతరం

శిరము హిమనగము – మనము సుమదళము వందేమాతరం
నదులు సుజలములు – నిధులు ఖనిజములు వందేమాతరం
పథము జనపథము – కదము లయగతము వందేమాతరం
కదలె జనపదము – కలసి కదులదము వందేమాతరం

మతము మనమతము – సకల సమ్మతము వందేమాతరం
ఏల భేదములు? – వ్యర్థవాదములు వందేమాతరం
స్వరము సుస్వరము – గళము మంగళము వందేమాతరం
విజయగీతికలు – కదలి పాడుదము వందేమాతరం

– దూసి ధర్మారావు

*Sringavarapukota, AP*

# శ్రీనివాస్ మేక

జననం: జనవరి 25, 1994
మరణం: జనవరి 25, 1994
తండ్రి: వెంకట్రావు మేక
తల్లి: పద్మజ మేక
సోదరి: మాధవి మేక



ఉత్తమ కుటుంబంలో పుట్టి, సకల సద్గుణాలు కలిగి, స్నేహితులకు ప్రాణంగా, సాటి విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూ, లెక్సింగ్‌టన్ హైస్కూల్, మాసాచూసెట్స్‌లో, స్పోర్ట్స్‌మన్‌గా కీర్తి సంపాయించి, మంచి మార్కులతో ఉత్తీర్ణుడై, ఆల్బేనియన్ కాలేజ్, మిషిగన్‌లో, ఫుల్ స్కాలర్‌షిప్‌తో, ప్రతి క్వార్టర్‌లో డీన్స్ లిస్ట్‌లో ఉంటూ, ప్రీమెడ్ మూడవసంవత్సరము చదువుతూ, 20వ జన్మదిన సందర్భంగా ఇంటికి వచ్చి తల్లిదండ్రులతో, అక్కతో సంతోషంగా గడిపి, కాలేజీకి తిరిగివెళ్తూ, కారు ప్రమాదంలో మరణించిన శ్రీనివాస్ సర్వేశ్వరుడయిన శ్రీనివాసమూర్తిని చేరుకున్నాడు.

శ్రీనివాస్,

నీ కుటుంబానికి మనశ్శాంతి కలిగించమని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, నీ భావాలకనుగుణంగా, నీవు ఊహించుకునే విధంగా నీకోసం ఈ గేయం----

నవ్వులురువ్వే సమయంలో
పూవులు పూచే తరుణంలో
వెన్నెలకాసే వేళలలో
నన్నోసారి తలవండి

అక్కకు తోడౌ తమ్మునిలా
తల్లికి తలలో నాలుకలా
తండ్రినిమించే తనయునిలా
నన్నోసారి పిలవండి

పెద్దలు చెప్పే సుద్దులలో
ఒజ్జలు నేర్పే విద్యలలో
పిల్లలు ఆడే ఆటలలో
నాకో స్థానం ఇస్తారా?

కోయిలపాడే పాటలలో
గుడిలో మ్రోగే గంటలలో
గలగల పారే ఏరులలో
ఉన్నా, నున్నా, నేనున్నా

క్రీడలలో విక్రముడై
విద్యలలో విజయునిలా
నా పేరే శ్రీనివాస్
మేకా శ్రీనివాస్

—మేదరమెట్ల హనుమంతరావు

(ఆలస్యంగానైనా, శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలియజేస్తున్నాం....తె.క.స.)

# మస్సూరీ

—పి.రావ్ నారాయణ్

ఈ ఉదయం
లోయల లోయెదల్లో నీడలు ఊయల లూగుతున్నప్పుడు-
తాను పర్వత శిఖరాల నధిరోహించి
సూర్యుడు జారిపడి పలుచనైనాడు
గుంపులు గుంపులుగా చేరిన చెట్లు సేదతీరుస్తున్న విపుడు
తన కిరణాల గోళ్లు పోగా
మయూఖుడు - పాపం ఇక్కడ చివరకు వికలాంగుడు
అప్పుడప్పుడు ఎండ ఇక్కడ సీతాకోక చిలుకై
ఆకుపచ్చపై వాలుతున్నది
కొండ అంచులపై చేరిన మేడలు
లోయల్లోకి వంగి వంగి ఈ చోద్యాన్ని చూస్తున్నవి

*

ఈ నగరం మెలికల బాటలు చుట్టి చుట్టి
నిలిచింది ఆత్మస్థైర్యపు శిఖరాగ్రపు అంచులపై
తోకను చుట్టలు చుట్టలుగా చుట్టి ఎగిసిన
హనుమంతుడిలా వెలసింది
ఇక్కడ సెలయేళ్లు గిట్టలపై ఎగిసే లేళ్లు
ఇక్కడ లేళ్లు శకుంతలను పోగొట్టుకున్న కళ్లు
ఈ కళ్లు రెప్పల రెక్కలతో నీలి ఆకాశంలో గిరికీలు కొట్టే పక్షులు
ఇక్కడ పక్షులు నల్ల మీద స్వేచ్ఛగా విసిరిన రాళ్లు
ఇక్కడ పచ్చిక చక్కగా తోడుకున్న పెరుగు మీగడ
నిజానికి ఈ నగరాలు ఆకాశం అటకమీద వేలాడే
చద్దనం మూటలు
అందుకే ఇక్కడ సూర్యుడు
సరదాగా నంచుకునే ఆవకాయ ముక్క


## BHAVATH SAI ENTERPRISES

30 Marigold Lane • Marlboro • NJ 07746
Phone/Fax (908) 308-1709

**For All Your Saree Needs**

Marriages/Occasions/Latest Designs
Kanjeevaram, Mysore, Kosa Silks,
Kalakshetra, Venkatagiri, Paturu, Etc.

**For Sumeet Asia Kitchen Machine**

110V, 3 Year Warranty
Grinder, Blender, Food Processor
A Must For Every Indian Kitchen
Idly, Dosa, Vada, Chutney & More

**For Tortilla Chef** 110V Chapathi Machine

Quick, Clean & Perfect Chapathis
Roti, Puri, Batura, Alu Paratha, Etc.
Wholesale/Retail/Mail Orders Welcome

# విశాఖ వీచిక

– దూసి ధర్మారావు
Visakhapatnam, IN

ఆంధ్రదేశంలో అతివేగంగా అభివృద్ధిచెందుతున్న అంతర్జాతీయ నగరం విశాఖ. అన్నిరంగాలతోపాటు సాంస్కృతికరంగమూను. 'కళాభారతి'లాంటి వేదికలు ఏదో కార్యక్రమంలో రోజూ గజ్జెకట్టి నాట్యమాడుతూఉంటాయి.

మద్రాసులాంటి పెద్దనగరాలనుండి, నిర్మాణకార్యక్రమాలకోసం విశాఖవచ్చి తమతోపాటే సాంస్కృతీ సాంప్రదాయాలను ఇక్కడి రసజ్ఞులకు అందిస్తున్న శ్రీ రమణయ్యరాజాగారిలాంటి పెద్దలు నగరానికి కొత్తకళలు సంతరిస్తున్నారు.

విశాఖ 'కూచిపూడి కళాక్షేత్ర' నిర్వాహణలో, రాజాగారి సౌజన్యంతో, డా॥ వెంపటి చిన్నసత్యంగారి నట్టువాంగంలో, జూన్ 17వ తేదీ సాయంత్రం కళాభారతిలో అంతర్జాతీయ చిన్నారి ఈశ్వరి అపురూపమైన నాట్యప్రదర్శన జరిగింది.

అమెరికాలో స్థిరపడిన శ్రీ మహాబలిరాజాగారి సుపుత్రిక పదిహేనేళ్ళ కుమారి ఈశ్వరి, అమెరికాలోని హ్యూస్టన్, లూవీజియానా లాంటి నగరాలలోను, ఏడవ, తొమ్మిదవ ప్రపంచ తెలుగు మహాసభలలో నాట్యం చేసి ప్రశంసలు పొందిన కళాకారిణి. మొదటిగురువు రత్నపాపగారు, మద్రాసులో నాట్యాచార్య డా॥ వెంపటి చిన్నసత్యంగారి నుండి మెళకువలు నేర్చుకుంది.

రంగస్థల దీపంలాంటి స్ఫురద్రూపం, భావవ్యక్తీకరణకు అనువైన విశాలనేత్రాలు, గురువులనుండి పుణికిపుచ్చుకున్న పదవిన్యాసాలు, కూచిపూడి లాస్యాలు, ఆమె ముఖంలో ముద్రలలో, భంగిమలలో స్థాపించబడి, విశాఖవాసులకు కూచిపూడి విందు అందించాయి. మొదటగా వినాయక కౌతువంతో ఆమె వినాయకస్తుతితో నాట్యం ప్రారంభించారు. రెండో అంశం జయదేవుని అష్టపదిలో రాధగా ఈశ్వరి చేసిన విప్రలబ్ద శృంగారాభినయం ప్రశంసనీయమైంది. తరువాత కూచిపూడి నాట్యానికి మకుటాయమైన మరకతమణిమయచేల నాట్యంలో లయాన్వితంగా ఆమె పళ్ళెంపై పాదాల సంచారంతో చేసిన నృత్యం అందరినీ ఆకర్షించింది. తరువాత భామాకలాపంలో 'భామనే పదియారువేల' అన్నప్పుడు ఈశ్వరి హావభావవిన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి. తరువాత నారాయణీయంలో బాలకృష్ణుని లీలావిశేషాలు, శ్రీకృష్ణుని పరబ్రహ్మస్వరూపం రసవత్తరంగా ప్రదర్శింపబడింది. చివర ఆదిశంకరాచార్యుల శివాష్టకం రసవత్తరంగా ఉంది.

ఈ సందర్భంగా జరిగిన అభినందనసభలో, నగర పోలీసు కమీషనర్ డా॥ డి.టి. నాయక్ ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ, ఈశ్వరి నాట్యకౌశలాన్ని అభినందిస్తూ, ఇంతమంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన రాజా–లక్ష్మీ వ్యవస్థాపకులు శ్రీ రమణయ్యరాజాగారిని ప్రశంసిస్తూ ఇంకా, ఇంకా ఇటువంటి కార్యక్రమాలను రాజాగారు ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ యం.వి.యస్. మూర్తిగారు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి ఈశ్వరిని ఆశీర్వదించారు. ఈ సభలో సన్మానితులు నాట్యాచార్య డా॥ వెంపటి చిన్న సత్యం గారు నాట్యకళ వైశిష్ట్యాన్ని, కూచిపూడి సంప్రదాయాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి శ్రీ రామలింగశాస్త్రి వ్యాఖ్యాత. 'తూర్పుపడమరలనొకటి చేసీ, దృక్పథాలను మార్పు చేసీ, విశ్వశాంతీ సామరస్యం కళలతోనే సాధ్యంచేయగలం తెలుగు వాళ్లం' అనడానికి నిదర్శనంగా ఈ నాట్యాన్ని పలువురు అభివర్ణించారు. •

# సీతాకోకచిలుకతో ఇంటర్వ్యూ

– వంశీప్రియ, (7th Class) Hyderabad, IN

వంశీ: సీతాకోకచిలుకా....సీతాకోకచిలుకా.....!

సీతా: ఎవరు?...ఓ...నువ్వా..వంశీప్రియా..రా..కూర్చో!

వంశీ: మీ ఇల్లు చాలా బాగుంది, సీతాకోకచిలుక!

సీతా: ఆ...సరే కానీ నువ్వు ఏ పనిమీద వచ్చావు?

వంశీ: నేనా? నేను నీతో ఇంటర్వ్యూ చేయడానికి వచ్చాను

సీతా: నాతో ఇంటర్వ్యూనా? అదేంటో త్వరగా చెప్పు. నేను చాలా బిజీగా ఉన్నాను.

వంశీ: అదేం లేదులే కానీ... నీ రెక్కలమీద ఇన్ని రకరకాల రంగులు ఎక్కడనుంచి వచ్చాయి? నువ్వు హోలీ ఆడే అప్పుడు రంగులు పూసుకున్నావా, లేక చిత్రకారుడి దగ్గర ఉండే రంగుల్లో మునిగి వచ్చావా? మరి ఒక్కొక్క పువ్వు దగ్గరనుంచి ఒక్కొక్క రంగు తెచ్చుకుని పూసుకున్నావా? ఎలాగైనా ఈ రహస్యం చెప్పాలి, ప్లీజ్!

కోయిల: కూ...కూ...! ఏంటి? మీరు ఇక్కడ కూర్చొని ఏం మాట్లాడుకుంటున్నారు?

వంశీ: ఏం లేదు! ఈవిడగారికి ఇన్ని రంగులు ఎక్కడనుంచి వచ్చాయి అని ప్రశ్నిస్తున్నాను అంతే! అయినా నీకు ఇంత మంచిగా పాట పాడే తియ్యని గొంతు వుంది, కానీ నువ్వు నల్లగా ఎందుకు ఉన్నావు? నీకు కూడా సీతాకోకచిలుకలాగా రంగులు ఉండాలిగా...ఏవి? అయినా నెమలికి అన్ని రంగులు ఉన్నా మంచి గొంతులేదు! దీనికి... దానికీ ఏమిటి సంబంధం?

కోయిల: అది ఓ పెద్ద కథలే! ఇదివరకు మేమంతా తెల్లటి రంగులో ఉండేవాళ్లం. ఓ సారి విష్ణుమూర్తి సీతాకోకచిలుకని, నెమలిని పిలిచి రంగులు వేసి అందరికీ చెప్పమన్నాడు. నెమలికి నేనంటే ఇష్టంలేదు. అందుకని నాకు చెప్పకుండ, అందరికీ చెప్పింది. సీతాకోకచిలుకకూడా అందరికి చెప్పింది.

సీతా: కానీ రంగులన్ని అయిపోయాయని తెలిసి నెమలి కోయిలకు చెప్పింది.

కోయిల: అప్పుడు నేను వెళ్ళేసరికి, రంగులే లేవు. నేను జరిగినదంతా విష్ణుమూర్తికి చెప్పాను. అతను బాగా కోప్పడి, నాకు పాడటానికి మంచిగొంతు ఇచ్చాడు. ఆ తరువాత నెమలికి శాపం ఇచ్చి, 'నీకు నేను అంత మంచి మంచి రంగులు పూసినా, నీకు మంచిగొంతు ఇవ్వడం లేదు. నువ్వు కోయిలకు ద్రోహం చేశావు కాబట్టి కోయిలకు లోకమంతా మెచ్చుకునే తియ్యటిగొంతుని ఇస్తున్నాను' అని అన్నారు. అర్థం అయ్యిందా?

వంశీ: ఆ! ....ఆ!..... (నేను మంచం మీదనుంచి క్రిందపడ్డాను) అది కల మాత్రమే!!! •

BURGdORFF
REALTORS

TRIVENI GURIKAR, CRS, GRI
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255



సుధీర్ అటువంటి కోరిక కోరుతాడని జయంతి ఏ మాత్రమూ వూహించలేదు. కాసేపు మౌనంగా నిలబ పోయింది. కారణం, సుధీర్ ఏమైనా అడిగితే అందులో అర్థం వుంటుంది. ఆషామాషీ కోరికలు కోరడు. కనుక అతని ప్రస్తుత కోరికను అంత తేలికగా తీసిపారవే యడానికి వీల్లేదు. అలాగని తీర్చడమూ సాధ్యం కాదు. 'మరిప్పుడేం చెయ్యడం' అనుకుంది జయంతి. కళ్ళు మూసుకుని పడక కుర్చీలో కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తూంది.

చిన్నప్పటి నుంచి సుధీర్ పట్టుదల మనిషి. కిండర్‌గార్టెన్‌లో వున్నప్పుడే ఒకసారి మరో అబ్బాయి సుధీర్ తొడుక్కున్న చొక్కా బాగులేదన్నప్పుడు, మరునాడే కొత్త చొక్కా తొడుక్కు వెళ్ళి "ఇప్పుడు నీ చొక్కా బాగులేదుగా" అన్నవాడు సుధీర్. తన మనసును గాయపరిచే సంఘటన జరిగితే తట్టుకోలేడు. వీలైతే అలాంటి సంఘటనలు జరగకుండా వుండడానికి ప్రయత్నిస్తాడు. ఆరు సంవత్సరాల వ్యవధిలో, రెండవ సంతానంగా పుట్టిన సుధీర్‌కు ఒక అక్క వుంది. కానీ సునంద ప్రస్తుతం అమెరికాలో భర్తతో కాపురం చేస్తూంది. ఉన్నదల్లా ఇప్పుడు సుధీర్ మాత్రమే కనుక అతని కోరికలన్నీ వీలైనంత వరకు తీరుస్తున్నారు జయంతీ, జగన్నాథ్‌లు.

జగన్నాథ్ ఒక కంపెనీలో ఆఫీసు మేనేజరుగా ఉద్యోగం చేస్తున్నాడు. మధ్యతరగతి కుటుంబీకుడి క్రిందే లెక్క. సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల జీవన విధానం మూస పోసినట్లే వుంటుంది. ఇంచుమించుగా కోరికలు కూడా ఒక్కలాగానే వుంటాయి. చిన్న ఫ్లాట్, మోటర్ బైక్, టి.వి., వీడియో, మిక్సీ, గ్రైండర్, వాషింగ్ మెషీన్ వగైరాలు, సుమారైన కాన్వెంట్ చదువులు - ఇవి ఆ జీవన విధానంలో కనిపించేవి. వారాంతాల్లో టి.వి. సినిమాలు, లేదా అప్పుడప్పుడు కుటుంబంతో ఏ మంచి హోటల్లోనో రాత్రి భోజనాలు వారి వినోద కార్యక్రమాలలో ఒక భాగం. జీవన విధానంలో ఐశ్వర్యవంతులతో పోటీపడే భావన వారిది.

ఈ మూస ప్రకారమే సాగేది జగన్నాథ్ కుటుంబ జీవితం. అలాగే మధ్యతరగతికి మాత్రమే పరిమితంకాని, మిగతా వర్గాలలో కూడా వున్న కొన్ని లక్షణాలు కూడా వున్నాయి. అవి, అవసరమైన ఆడంబర జీవితం, తాహతుకు మించిన కోరికలు, తను, తనవాళ్ళు మాత్రమే అన్న భావన, స్వలాభం, సొంత గొప్పలు చెప్పుకోవడం, ఫాల్స్ ప్రిస్టేజ్.

మంచి కన్నా చెడు త్వరగా తన ప్రభావాన్ని చూపిస్తుంది. ఇది అన్ని వర్గాలకు వర్తిస్తుంది. అవకాశవాదం, చెడును త్వరగా తనలోకి చేర్చుకుంటుంది. తనకు తెలియకుండానే సగటు భారతీయుడు విదేశీ నాగరికతకు అలవాటుపడిపోతూ, మన సామాజిక విలువలను పూర్తిగా మరిచిపోతున్నాడు. ఈ రకమైన ప్రవర్తనకు జగన్నాథ్ కూడా అతీతుడు కాదు. జయంతీ అంతే.

సుధీర్ కోరిన కోరిక జయంతిని కలవరపెట్టడంతోపాటు ఆలోచింపజేసింది. "సాయంత్రం జగన్నాథ్ రాగానే ఈ విషయం చెప్పాలి. ఈ సమస్యను వెంటనే పరిష్కరించుకోవాలి" అనుకుంది జయంతి. అయినా ఆమె మనసు కుదుటపడలేదు. సాయంత్రం దాకా ఆగే ఓపిక లేదు. "భర్తకు ఫోన్ చేసి చెప్తే" అనుకుంది. "ఈ విషయాన్ని వివరంగా ఫోన్‌లో చెప్పడం కష్టం. అలా చెప్పినా విషయం వినగానే జగన్నాథ్ కొంచెం భయపడే అవకాశం వుంది. అందుకు కారణం ఒక్కటే. సుధీర్ మొండితనం. నిజానికి సుధీర్ మొండివాడు కాదు. తను నమ్మిన మంచిని విశ్వసించేవాడు. ఆ మంచి కోసం ఎంత కష్టమైనా పడతాడు. తల్లిదండ్రులతో దెబ్బలాడవలసి వస్తే వెనుకాడడు. కొన్ని రోజులు మౌనంగా కూడా వుండగలడు. స్కూల్లో కూడా, సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే విద్యార్థి. కనుక పట్టుదల గల కొడుకుగా సుధీర్ పట్ల జగన్నాథ్‌కు నమ్మకముంది.

అయితే, ఇప్పుడు అతను కోరిన కోరిక కాస్త విడ్డూరంగా వుంది.

ఇప్పటివరకు అతను అలాంటి కోరిక కోరుతాడని జయంతిగానీ, జగన్నాథ్ గానీ వూహించి వుండరు కూడా.

కానీ సుధీర్ కోరనే కోరాడు.

'మరిప్పుడేం చెయ్యాలి?' అనుకునేలా చేశాడు సుధీర్. బరువుగా కాలం

●●●●●●●

# సౌర్యం

ఉపద్రష్ట సాయి

●●●●●●●

## కథల పోటీలో రూ. 500/-లు బహుమతి గెలుచుకున్న కథ

కదులుతూంది. అంతకన్నా మెల్లగా బరువెక్కిన జయంతి మనసు పరి పరి విధాల ఆలోచిస్తూంది. మెల్లగా సాయంత్రమైంది.

జగన్నాథ్ రానే వచ్చాడు.

ట్రాఫిక్ టెన్షన్ తగ్గడానికి కాసేపు వ్యవధినిచ్చింది జయంతి. బట్టలు మార్చుకుని, మొహం కడుక్కుని బాల్కనీలో కూర్చుని పూలమొక్కల కేసి చూస్తున్న జగన్నాథ్ దగ్గరికి చేతిలో కాఫీ కప్పుతో వచ్చింది జయంతి.

"సుధి రాలేదా ఇంకా?" అడిగాడు జగన్నాథ్.

"వచ్చాడు – మళ్ళీ ట్యూషన్ సెంట ర్ కు వెళ్ళాడు" చెప్పింది జయంతి.

"ఈ ఏడు వాడు బాగా చదవాలి. లేకపోతే మెడిసిన్ సీటు రాదు" అన్నాడు జగన్నాథ్.

జయంతి ఏమీ మాట్లాడలేదు. మౌనంగా నిల్చుంది. తాను అనుకున్నది సాధించే వరకు లేదా ఎవరైనా తన మనసును బాధపెడితే తప్ప ఆ రకంగా వుండని జయంతి వాలకాన్ని గమనించిన జగన్నాథ్ జయంతినే అడిగాడు.

"అదోలా కన్ఫ్యూజ్డ్‌గా వున్నావు" అని.

అంతే మధ్యాహ్నం సుధీర్‌కు, తనకూ మధ్య జరిగిన విషయం గురించి చెప్పింది – అతని కోరిక గురించి కూడా చెప్పింది.

ఈసారి ఆశ్చర్యపోవడం జగన్నాథ్ వంతు అయింది.

"అసలెందుకు ఇటువంటి కోరిక కోరాడు. వాడికిప్పుడిక్కడ ఏం సరిగ్గా జరగడం లేదని? అసలు అటువంటి ఆలోచన వాడికి రావడానికి కారణం ఏమిటి?" ప్రశ్నల వర్షం కురిపించాడు జగన్నాథ్.

"అదే నాకూ అర్థంకావడంలేదు. మీరడిగిన ప్రశ్నలన్నీ నేనూ అడిగాను. వాడు దేనికీ సమాధానం చెప్పడం లేదు. ఇక్కడి కన్నా నేను అక్కడ ప్రశాంతంగా చదువుకోగలను, కనుక హాస్టల్లో వుంటాను. కాలేజీ హాస్టలులో ఫ్రెండ్స్ వుంటారు నాతో. నాన్నగారితో చెప్పి ఏర్పాటుచెయ్యి" అన్నాడు అంతే.

"ఇక్కడ వాడికి లోటు ఏముందని? అడిగినవన్నీ సమకూరుస్తున్నాముగా. వాడికంటూ ఓ గది వుంది. ప్రశాంతతకు ఏ భంగమూ కలగదు. మరెందుకని..." ఏదో అడగబోతున్న జగన్నాథ్‌తో

"అదేదో వాడినే అడగండి" అంది జయంతి.

రాత్రి సుధీర్ ఇంటికి వచ్చింతర్వాత, భోజనాలు పూర్తయ్యాక, జగన్నాథ్ సుధీర్‌ను పిలిచి

"హాస్టల్లో చేరుదామనుకుంటున్నావా సుధీ" అడిగాడు.

"అవును" క్లుప్తంగా చెప్పాడు సుధీర్.

"ఎందుకురా! ఇక్కడ నీకేం తక్కువైందనీ" అన్నాడు జగన్నాథ్.

"నాన్నా మీరు చేసినదాని గురించో, చెయ్యని దాని గురించో నేను చెప్పడం లేదు. మరీ ఆరాలు తీయకుండా హాస్టల్లో నన్ను చేర్చండి. మీ మీద కోపమో, ద్వేషమో నాకు లేదు. అక్కడ నా ఈడు స్నేహితులతో కలిసి సంతోషంగా వుంటూ చదువుకుంటాను. మీరు కూడా అడపాదడపా వచ్చి నన్ను చూడవచ్చు" అన్నాడు సుధీర్.

"బాగుందిరా వరస. ఉన్న వూళ్ళోనే కొడుకు హాస్టల్లో వుండి చదువుకుంటున్నాడంటే అందరూ ఏమనుకుంటారు? మీ అక్క విదేశాల్లో వుంది. నువ్వు కూడా దూరమైతే మేమిద్దరం ఒకరి మొహాలొకరు చూసుకోవాలి. పై చదువులకో, ఉద్యోగం కోసమో బయట ఊరు వెళ్ళావంటే తప్పదు. ఉన్న వూళ్ళోనే హాస్టల్లో వుంటాననడం..." ఇంకా జగన్నాథ్ మాట్లాడేలోగా

"చూడు సుధీ! చిన్నప్పటి నుంచీ నిన్ను ఎంత ప్రేమగా పెంచావో నీకు తెలుసు. ఒక్కగానొక్క కొడుకని గారాబంగా పెంచాను. పది నిమిషాలు ఆలస్యంగా వస్తే, వచ్చేదాకా గేటు దగ్గరే నిలబడేదాన్ని. ఏం కావాలన్నా కొనిస్తూ ప్రాణానికి ప్రాణంగా పెంచాను. నువ్వేనా నాకు దూరంగా వున్న వూళ్ళోనే హాస్టల్లో వుంటానంటున్నావు" అడిగింది జయంతి.

"అవునమ్మా! నేనే. ఎందుకో తెలుసా? ఒక తల్లిగా నీకు నీ కొడుకు నీతోనే వుండాలని వుంది కదా?" అడిగాడు సుధీర్.

"అవును" అంది జయంతి.

"అలాగే... నాయనమ్మ కూడా తన ఒక్కగానొక్క కొడుకుతో, ముఖ్యంగా ముసలితనంలో వుండాలని కోరుకోవడం న్యాయం కాదా? మరి పాపం... నాయనమ్మను వున్న వూళ్ళోనే వృద్ధుల సంక్షేమకేంద్రంలో చేర్పించారు. మరి ఆ తల్లి మనసు నీలాగానే బాధపడుతుందని మీకు అనిపించలేదా? మనిషి మనిషికీ నీతి మారదమ్మా. ఏ తల్లికైనా కొడుకుతో వుండాలనే వుంటుంది. నీలాగనే నన్ను నాయనమ్మ కూడా గారాబంగా పెంచింది. మరి... ఆమెకు నేనేం చెయ్యగలిగాను. నేను చిన్నవాడిని. మిమ్మల్ని శాసించలేను. కనుక నేను కూడా మీకు దూరంగా, హాస్టల్లో నాయనమ్మలా వుంటే, మీకు నేను లేని బాధ అర్థమవుతుందనీ, అలాగే నాయనమ్మ బాధ కూడా తెలుస్తుందనీ అనుకుని హాస్టల్లో చేరుతానన్నాను. అంతే. నాయనమ్మను మళ్ళీ ఇంటికి పిలుచుకువస్తే నేనూ ఇంట్లోనే వుంటాను. లేదా... తన తల్లికి మా నాన్న చూపిన దారే... మరో విధంగా... అంటే నేనే దూరంగా వెళ్ళిపోతూ నీకు చూపిస్తాను. ఇది మమకారాల మధ్య జరిగే సంఘర్షణ. ఎవరి మీదా ద్వేషం లేదు నాకు... రాజీ ప్రసక్తి లేదు" అన్నాడు సుధీర్.

జయంతి, జగన్నాథ్‌ల మొహాలలో నెత్తుటి చుక్కలేదు.

నిశ్చేష్టులై నిలబడిపోయారు.

సరిగ్గా ఇరవై నాలుగ్గంటలలోగా నాయనమ్మ సుధీర్‌ను తన దగ్గర తీసుకుంది ఇంట్లో.



*

ఆధునిక జీవితం అవసరానికిచ్చినంత ప్రాముఖ్యం అనుబంధాల కివ్వడం లేదు. నేర్చుకున్న పాఠాన్ని మరచినవాళ్ళకు అప్పుడు పాఠం చదువుకుంటున్న వాళ్లు జ్ఞాపకం చెయ్యకపోతే మరెవరు చేస్తారు?

*

**MATRIMONIALS...JULY 1994**

**F94056303:** Seeking Andhra Brahmin groom for Andhra Brahmin girl 26, M.A., M. Phil. 5ft 2", beautiful, excellent gourment cook, working as a teacher in Hyderabad. Pl. contact (908) 287-3163.

**F94056403:** Looking for a suitable match for a 26 yr. 5'3½", good looking girl M.Sc.,M.Phil in comp. sci. and working as lecturer in Bombay. Pl. cl (908) 287-3163.

**F94056503:** Parents invite correspondence from Telugu Brahmin professionals for their 28 yr. MD daughter. Please reply to 4 Bailey Ave. Sayreville, NJ 08872.

**F94066602:** Correspondence invited from Telugu Brahmin professionals for a 25 yr old pretty girl, fair complexioned, slim, 5'3" tall, Sandilyasa Gotra, M.Com ISC(Computers currently in India. Details and photo to: P.O.Box 10903, New Brunswick, NJ 08906.

**M94054303:** Andhra kapu parents invite correspondence for 25 yr. Medical graduate in India. Pl. reply to following address.

**M94064402:**Hyderabad based Arya Vysya Medico MBBS,DCH, Passed USMLE Step1 & 2, 28 yrs. 5'7", Vegetarian seeks suitable fair Arya Vysya or Brahmin, Vegetarian bride of US Citizen/Green Card. Pl.w.r.t. P. Sathyanarayana, 28 Vikaspuri, Hyderabad - 500 038. Phone: (040) 263808.

**M94074501:**Uncle invites correspondence with photo from Andhra Brahmin Girls for his nephew, 32 yrs., 5'3", MS, employed,comp. consultant.Early marriage anticipated. Pl.w.r.t address below.

**M94074601:** Family invites correspondence w/photo from US/UK raised females for 29/6'1", attractive male working in computer industry. Caste no bar.Pl.w.r.t.ad. below.

**M94074701:**Alliance invited from Telugu speaking Arya Vysya Girls for 31, Ph.D. Engr. employed in California.Pl.Cl. (908) 248-8636/408) 261-9657.

********************************

Address for Correspondence:
1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

********************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

********************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

********************************

## మురళీలోల

ప॥ మురళీలోల గోపాల
నీ నగుమోము కననేల
ఎందుకుస్వామి అలకలు నీకు
కరుణించవా కరుణాలోల....॥మురళీ॥

చ॥ నీ మురళి పాటలతో
నన్ను మురిపించావు
నా మనసే దోచినావు
నన్ను మాయచేసినావు....॥నీ॥ ॥ము॥

చ॥ చిన్నబోయె బృందావని
అలసిపోయె వెన్నెలమ్మ
నీ పిలుపు రాదాయె
నా చెంతకు చేరవాయె....॥చి॥ ॥ము॥

చ॥ ఏ వాడన ఉన్నావని
వెదుకను స్వామి
రావేలా గోపాలా
పాడరా పిల్లనగ్రోవి....॥ఏ॥ ॥ము॥

— నాగలక్ష్మి కొంకపాక
*Schiller Park, IL*








## సిపాయి చిన్నారావు

ఎక్కడెక్కడ తిరిగేవు నాయినా, బిడ్డా సిపాయి సిన్న
ఎండనపడి వొచ్చేవు నాయినా, నా కన్న.
కోనాడ అడివులంట ఏటకెళ్ళేను మాయమ్మ
ప్రానాలు పోతన్నాయి వెద్దమంచం ఎయ్యవే మాయమ్మ.

ఈవలొట్టి పోతన్నావు నాయినా, బిడ్డా సిపాయి సిన్న
బువ్వన్న తిన్నావ సల్లంది తాగేవటే, నా కన్న?
యానాది గంగమ్మ బువ్వొండి పెట్టింది లేయే, మాయమ్మ
ప్రానాలు పోతన్నాయి వెదమంచం బేగయ్యిమీ మాయమ్మ.

బెష్టకారి గంగమ్మ ఏటొండి పెట్టింది కొడుకా, సిపాయి సిన్న
కిష్టిపిల్లి కాసెందుకెల్లేవురా నాయినా, నా కన్న!
బొమ్మిడాయిల పులుసు కార్జం కూరొండిందిలేయే మాయమ్మ
కల్లు తిరుగుతన్నాయి పల్లకుండ పక్కెయ్యిమీ మాయమ్మ.

యేటకుక్కల కేటి పెట్టిందిరా నెరజాణ గంగమ్మ, నా సిన్న
నోట్లొంట నురగబోసుకుంతనావేటి దేవుడో, నా కన్న?
బేపిలకేటొండి వెడతాదిలేయే, ఎర్రిముండా మాయమ్మ
ఎంగిలాకులు నాకేయి, తొంగుంతాను రాయే మా యమ్మ.

ఏవి నాయినా యేటకుక్కలేవిరా, బిడ్డా సిపాయి సిన్న
కేవు తప్పిపోతన్నావు నీలంగైపోనావు బాబో నా కన్న!
గసపోసుకున్నాయి నడలేక సచ్చేయిలేయే మా యమ్మ
సలొట్టి పోతన్నాను నాపన్న పరిసిత్తు రమ్మీ మాయమ్మ.

మందుపెట్టేసింది నాకేటి దారి తల్లో, బిడ్డా సిపాయి సిన్న
ఇషం పెట్టేసింది నాయినా సిత్రాంగి, నాకన్న!
ఘంచం ఏసీసేను పక్కపరిసీసేను రాజా సిపాయి సిన్న
మాటైన మాటాడు పలుకైన పలుకుమీ దేవుడో, నాకన్న.

మూలం: *Lord Randal (Anon)*

— కనక ప్రసాద్

*Gainesville, FL*

## LORD RANDAL

'O where hae ye been, Lord Randal, my son ?
O where hae ye been, my handsome young man ?'
'I hae been to the wild wood ; mother, make my bed soon,
For I'm weary wi' hunting, and fain wad lie down.'

'Where gat ye your dinner, Lord Randal, my son ?
Where gat ye your dinner, my handsome young man ?'
'I dined wi' my true-love ; mother, make my bed soon,
For I'm weary wi' hunting and fain wad lie down.'

'What gat ye to your dinner, Lord Randal, my son ?
What gat ye to your dinner, my handsome young man ?'
'I gat eels boiled in broth ; mother, make my bed soon,
For I'm weary wi' hunting, and fain wad lie down.'

'And wha gat your leavings, Lord Randal, my son ?
And wha gat your leavings, my handsome young man ?'
'My hawks and my hounds ; mother, make my bed soon,
For I'm weary wi' hunting, and fain wad lie down.'

'What became of your bloodhounds, Lord Randal, my son ?
What became of your bloodhounds, my handsome young man ?'
'O they swelled and they died ; mother, make my bed soon,
For I'm weary wi' hunting, and fain wad lie down.'

'O I fear ye are poisoned, Lord Randal, my son !
O I fear ye are poisoned, my handsome young man !'
'O yes ! I am poisoned ; mother, make my bed soon,
For I'm sick at the heart and I fain wad lie down.'

ANON.

## సాధన

ప్రణవాకారంలో పరమావధి
పవిత్ర హృదయమే గూఢనిధి
కోరికలను అణచి ధ్యేయము యెంచి
అహంకారము తొలగించి
అంతరాత్మను గెలిచి
ప్రేమమయమైన ఈ అనంత విశ్వముగని
మానవసేవయే మాధవస్వరూపములని
దేహాభిమానము త్యజించి
సుఖదు:ఖముల బారి తొలగించి
మాయామోహముల నశించ
పరమాత్ముని పరిశోధన యత్నించ
ధీరత దృఢనిశ్చయము విశ్వాసం కాగ
నిర్భయముగా సాగు నీ తీర్థయాత్ర
మధురానందమైన ఆ జ్యోతి
అమృతపానము అర్థించు ఆత్మజ్యోతి
నీ నిజజీవితంలో సాధించ ఆ దివ్యజ్యోతి

— టి.యస్. లక్ష్మీ మోహన్

*Stillwater, OK*



*MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY*

Make your search for life partner easy by registering with us.

For better and wider choice register with us.

You will pay only $25 for six months list.

Information will be in our Newsletter.

If you wish to get your name registered FREE please call

***Shashi at (908) 755-5123***

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

## Excel Photography

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

!. Tornado is a vilent rotating column of air in contact with the ground and pendent from a thundercloud, usually recognised as a funnel shaped vertex accompanied by a loud roar. They usually form along with a cold front that separates cool dry air from warm humid air.
2. Their forward averaage speed is about 30 mph (10-45 mph)
3. The rotating winds of a tornado are estimated at about 300 mph and it is the most destructive storm known to mankind. They can rip trees out, by the roots, derail trains, sweep people, animals and even small buildings into the air. In 1880, an entire house in Missouri, was carried 12 mi away! Their power is due to the high negative (low) pressure in the 'funnel'. Tornado paths have varied in length from a few feet to 300 mi (avg-5 mi), while the width varies from few feet to a mile (avg-220 yds).
5. Tornado Alley is the name given to a stretch of land running from northern Texas across Okalhoma, Kansas, Nebraska, which get the max no. of tornadoes.
6. Tornadoes usually spin anticlockwise in the Northern Hemisphere, and clockwise in Southern Hemisphere.
7. In one word, DESTRUCTION ! They can and will destroy everything in their way. An average of 708 tornadoes strike USA every year. In April 1974, 148 of them struck 13 states in just 24 hrs, leaving 315 people dead.
8. They will be thrown far away, sometimes harmed and very rarely unharmed. On 5/29/86, 12 school children in West China were sucked up by a tornado and put down on some sand dunes, some 12 mi away - completely unharmed ! This phenomenon also explains finding fishes, frogs during thundershowers.
9. Using advanced technology, we can always predict (but can not prevent) the speed and direction of the tornado; and people can 'hide' from tornado. The best is to go to the lowest part of the house (basement) and pray god !
10 One tornado in April 1974 destroyed not only killed 24 people in its path, from Texas to Oklahama, it killed lot of farm animals as well as destroyed lots of crops (by damaging dams) totalling a billion dollars in one shot.
11. An avalanch is a mass of snow, ice, rock debris, or soil that suddenly starts to slide or fall down a mountain slope.
12. Spring rains, dry warm winds, and vibrations caused by loud noises or/and earthquakes can trigger an avalanch. A single crystal slipping out of place can set an 'airborne' snow avalanche in motion, building up into a massive swirling snowball that can weigh millions of tons and reach speeds upto 250 mph. However there are no confirmed reports that an avalanche was ever sept up by shouting.
13. As above.
14. 'Slab' avalanches begin differently. They are the result of an entire layer of snow slipping, and the more snow there is on top, the greater the 'kill'.
15. Avaalanches have astonishing power: they have stripped forests, thrown trains from their tracks, separated houses from their foundations. Such a great power is due to, the huge air mass that is pushed in front of the mass of the avalanche, and the momentum of the mass of avalanche.
16. Yes, you can. Mountainers and other geologists and people with experience can predict which snow mountain is going to produce an avalanche and tend to avert the same, by producing smaller avalanches.
17. Avalances kill about 150 people a year, most often the victims themselves 'start' the avalanch. Once an avalanch is predictred, every effort is done, like using explosives to create smaller ones and avoid big dangerous ones.
18. A glacier is a snow mountain, and hard like a rock. It does not have any loose snow to start the 'snow-ball' effect and start an avalanch.
19. Of course, the worst is the earthquake, next worst is tornado.
20. Largest avalanch in North America was in cascade mountains of Canada in 1965, called "Hope Slide". It poured 140,000tons of rock and mud 3900 ft onto British Columbian Highway (2 mi wide and 300' deep). The one in Peru in 1970 came off from north peak of Mt Huscaran, fell 3250', racing down at 300 mph and ended in Santa valley.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

**Mon. – Fri.** : 10 am - 6 pm
**Saturday** : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents